సంపుటి : 78 సంచిక : 21 పుటలు : 52

జాగృతి

కలి 5127 - శ్రీ విశ్వావసు ఫాల్గుణ బహుళ షష్ఠి
09-15 మార్చి 2026
వెల : ₹20/-

భారత్ కీర్తికిరీటం ఏఐ సదస్సు

ఇరాన్

ఒక మరణం.. వంద ప్రశ్నల జననం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

పల్లకిలో శ్రీకృష్ణుడు

ఒడిశా, భువనేశ్వర్ సమీపంలో డోల జాత్ర వర్ణశోభితంగా జరిగింది. ఒడిశాలో హోళీ పండుగను డోల పూర్ణిమ లేదా డోల జాత్రగా జరుపుకుంటారు. ఇది రాధాకృష్ణుల దివ్య ప్రేమను, వసంత రుతువు రాకను సూచిస్తుంది. ఈ ఉత్సవం సాధారణంగా ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి పూర్ణిమ వరకు జరుగుతుంది. భువనేశ్వర్ చుట్టుపక్కల గ్రామాల్లో ఈ పండుగ చాలా ఉత్సాహంగా జరిగింది. గ్రామ దేవతలు, ముఖ్యంగా శ్రీకృష్ణుడి (డోలగోవింద రూపంలో) విగ్రహాలను అందంగా అలంకరించిన పల్లకీల(డోల బిమానాలు)లో ఉంచి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో గ్రామస్తులు, సంకీర్తన మండళ్లు, డ్రమ్మర్లు, పైపర్లు పాల్గొన్నారు. ప్రతి ఇంటి ముందు ఆగి దేవుడికి భోగం సమర్పించారు. ఊరేగింపులో పాల్గొనేవారంతా అబీరా (పొడి రంగులు)ను పరస్పరం చల్లుకున్నారు. ఈ ఉత్సవం హోళీ లాగే రంగులతో ఆనందంగా ఉంటుంది కానీ ఇక్కడ దేవతల డోలారాధన ప్రధానం. చివరి రోజు డోల పూర్ణిమ నాడు దేవతలను ఊయలలో ఊపారు. భక్తులు రంగులతో ఆడుకుగన్నారు. భువనేశ్వర్ సమీప గ్రామాల్లో ఈ డోల జాత్ర గ్రామీణ సంప్రదాయాలతో, సంగీతంతో, భక్తితో నిండి ఉంటుంది. పురి జగన్నాథ ఆలయంలో కూడా ఇది పెద్ద ఎత్తున జరిగింది. అక్కడ డోలగోవిందుడు, శ్రీదేవి, భూదేవిలకు ప్రత్యేక పూజలు జరిగాయి.

భువనేశ్వర్‌లో పురాతన దేవీమందిరం

మందిర వారసత్వానికి ప్రసిద్ధి చెందిన భువనేశ్వర్‌లోని పేరొందిన లింగరాజ్ మందిర్ పక్కనే ఉన్న సుకాసరి మందిరం కింద మధ్యయుగం నాటి దేవీ మందిరం శిథిలాలను పురావస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అక్టోబర్, 2021 తర్వాత తిరిగి ప్రారంభించిన తవ్వకంలో ఎనిమిది చేతుల దుర్గామాత విగ్రహం, మహావిష్ణువు, గజలక్ష్మి, నరసింహస్వామి విగ్రహాలు, కుండలు, రాతి శాసనాలు బయటపడ్డాయి. నిపుణులు ఈ మందిరాన్ని భౌమకర రాజవంశం పాలనలో 7వ–8వ శతాబ్దానికి చెందినదిగా గుర్తించారు. అయితే దానిపైన ఉన్న సుకాసరి మందిరం గంగా రాజవంశం పాలనలో 13వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్నారు. ఈ ప్రదేశం చారిత్రక ప్రాముఖ్యతను హైలైట్ చేశారు: "ఈ మధ్యయుగ మందిరం ఏకాంర క్షేత్ర వారసత్వంలో కీలకమైన భాగం. ప్రధానంగా శైవ ప్రాంతంలో శక్తిపీఠం బయటపడటం చాలా అరుదైన సంఘటన" అని భారత పురావస్తు పరిశోధన శాఖ(ఏఎస్ఐ) సూపరింటెండెంట్ నంద కిషోర్ స్వైన్ తెలిపారు. సాధారణ చతురస్రాకార లేదా వృత్తాకార రేఖ డిజైన్లకు భిన్నంగా దీర్ఘచతురస్రాకార నిర్మాణానికి ప్రసిద్ధి చెందిన ఖఖారా శైలి సాంప్రదాయకంగా ఈ మందిరం దేవతలకు అంకితమైంది. ఒడిశాలో ఇదే తరహా మందిరాలుగా బంకిలోని బైదేశ్వర్ వద్ద దుర్గా మందిరం, గోప్ సమీపంలోని బయాలిష్ బాటి వద్ద గంగేశ్వరి మందిరం. పూరి జిల్లాలోని చౌరాసి వద్ద బరాహి మందిరం ఉన్నాయి. లింగరాజ్ మందిర్ ఉత్తర ద్వారం, పవిత్ర బిందుసాగర్ చెరువు సమీపంలో అధునాతన స్కానింగ్ ఉపయోగించి ఈ దేవి మందిరాన్ని మొదట గుర్తించారు. ఏఎస్ఐ మొదటగా భూగర్భంలోని సుకాసరి మందిరాన్ని, ఆ తరువాత మందిరం అట్టడుగున దేవీమందిరం శిథిలాలను వెలికితీసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతం చుట్టూ ఉన్న అనధికార నిర్మాణాలను తొలగించి, సజావుగా కార్యకలాపాల కోసం ప్రాంగణాన్ని ఏఎస్ఐకి అప్పగించింది.

చారిత్రాత్మకంగా, "మందిరాల నగరం"గా పేరున్న భువనేశ్వంలో 1,000 కంటే ఎక్కువ మందిరాలు ఉండేవి. నేడు, వాటిలో 200 మాత్రమే మిగిలి ఉన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ దేవీ మందిరం వంటి అరుదైన ఖఖారా–శైలి మందిరాలు ఒడిశాలో చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. వాటిలో 23 మందిరాలను ఏఎస్ఐ, మరో 15 మందిరాలను రాష్ట్ర పురావస్తు శాఖ పరిరక్షిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలు ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల ధార్మిక చరిత్రపై కొత్త వెలుగును ప్రసరింపజేస్తాయని, శైవ, శాక్తేయ సంప్రదాయాల ప్రత్యేకమైన మిశ్రమాన్ని వెల్లడిస్తాయని చరిత్రకారులు ఆశిస్తున్నారు.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అనర్హులైన ఓటర్లను తొలగించే ప్రక్రియ ఎస్ఐఆర్‌ను ఆరునూరైనా అడ్డుకోవలసిందేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శ్రమిస్తూనే ఉన్నారు. ఈ విషయంలో మొదట కేంద్రంతో ఆమె యుద్ధం ప్రారంభించారు. తరువాత ఎన్నికల కమిషన్ వరకు యుద్ధాన్ని విస్తరించారు. ఆఖరికి నల్లకోటు ధరించి అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా బరిలోకి దిగక తప్పని పరిస్థితి కల్పించారు. నిజానికి ఇప్పుడు మమత యుద్ధం కేంద్రంతోను, ఎన్నికల కమిషన్‌తోను కానేకాదు. సుప్రీంకోర్టు పూర్తి స్థాయిలో ఈ బరిలోకి దిగాక కేంద్రం చాలా తెలివిగా, సరైన సమయంలో పక్కకు తప్పుకున్నది. బంతి సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నది కాబట్టి ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. కాబట్టి మమత ఏది తేల్చుకోవాలన్నా ఇప్పుడు అది అత్యున్నత న్యాయస్థానంతోనే. కానీ ఇక వీధి పోరాటాలు, శాపనార్థాలు సాధ్యం కాదు. సుప్రీంకోర్టు చెబుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం, లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం వాటిని బొదలదాలుస్తుంది. కాబట్టి తను ఆరంభించిన అధర్మ యుద్ధాన్ని ఓటమి దిశగా నడిపించినవారే బెంగాల్ ముఖ్యమంత్రి మమత.

ఫిబ్రవరి 28వ తేదీన ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. తుది జాబితా అంటే ఇక్కడ-పోలింగ్ బూత్‌కి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోగలిగిన వారి పేర్లు మాత్రమే. అనూహ్యంగా మరొక 60 లక్షల ఓట్లకు సంబంధించి 'తీర్పు చెప్పవలసి ఉన్నవి'గా పేర్కొన్నది. ఫిబ్రవరి 28న విడుదల చేసిన జాబితా ప్రకారం 61.78 లక్షల ఓట్లను తొలగించారు. మరొక 60.06 లక్షల ఓట్లను విచారించి తుది నిర్ణయం తీసుకోవలసినవిగా సందిగ్ధంలో ఉంచారు. అంటే ఆ ఓటర్ల పేర్లను పరిగణనలోనికి తీసుకునేదీ లేనిదీ తేల్చవలసి ఉంది. అంటే 1.2 కోట్ల ఓట్లు అక్కడ దొంగ ఓట్లు తదితర అవాంఛనీయ ఓట్ల జాబితాలో ఉన్నాయి. రాష్ట్రంలో అవాంఛనీయ ఓటర్లు కోటీ ఇరవై లక్షలంటూ ముందు నుంచి బీజేపీ నేతలు చెబుతున్నారనీ, కాబట్టి ఇన్ని ఓట్లు తీసేయాలని మొదటే అనుకుని ఈ ప్రక్రియను ప్రారంభించారనీ తృణమూల్ నేతలు కొత్త వాదన తెచ్చారు. రాష్ట్రంలో 50 లక్షల వరకు చొరబాటు దారులు ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ కోల్‌కతాలోనే ఆరోపించారు.

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు ఫాల్గుణ బహుళ షష్ఠి

లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం

భారత్ కీర్తి కిరీటం ఏఐ సదస్సు

ధారావాహిక నవల

26 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

20లో

వివక్ష

భూగోళం మీద హక్కులు లేని వర్గం

12లో

జాగృతి
సంపాదకీయం

దొంగ ఓట్ల రక్షణకేనా?

ఇదంతా కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహించవలసి ఉన్న బాధ్యతే అయినా, వివాదం తిరిగి తిరిగి సుప్రీంకోర్టు పరిధిలోకి వచ్చి, న్యాయమూర్తుల సమక్షంలో తుది జాబితాలు తయారు కావలసి వచ్చింది. సకాలంలో జాబితాల పని పూర్తి కావడానికి వీలుగా పక్క రాష్ట్రాల నుంచి న్యాయాధికారులను తెచ్చుకోవచ్చునని కూడా అత్యున్నత న్యాయస్థానం వెసులుబాటు ఇచ్చింది. అంటే ఈ ఓట్ల తొలగింపు లేదా తుది నిర్ణయం తీసుకోవలసి ఉన్న ఓట్లు వంటి అన్ని అంశాలు న్యాయమూర్తుల సాక్షిగానే జరిగాయి కదా! అయినా ఎస్ఐఆర్ తదనంతర

ఓటర్ల తుది జాబితాకు నిరసనగా మార్చి 6 నుంచి కోల్‌కతా నగరం నడిబొడ్డున ఉన్న ఎస్ప్లనేడ్ మెట్రో చానల్ దగ్గర బైఠాయింపు కార్యక్రమం మొదలుపెడతారట దీదీ. తరువాత భవిష్యత్ కార్యాచరణ గురించి జాతికి తెలియచేస్తారట. అంటే తన మూర్ఖత్వాన్ని ఇంకా ప్రదర్శించబోతున్నారన్నమాట. ఇప్పుడు జరిగినదంతా ఏకపక్ష నిర్ణయమేనని మమత ఆరోపిస్తున్నారు. అంటే న్యాయవ్యవస్థ ఏకపక్షంగా ఓటర్ల జాబితాను రూపొందించిందని అంటున్నారు. ఇది 'అదృశ్య రిగ్గింగ్' అని తేల్చారు. ఇన్నాళ్లు గోడ మీద పిల్లిలా కూర్చున్న కాంగ్రెస్‌కు హఠాత్తుగా గొంతు పెగిలింది. 60 లక్షల ఓట్లకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోవలసి ఉందని చెప్పడం దారుణమైన రాజకీయ కుట్ర అంటున్నది. బహుశా ఈ 60 లక్షల ఓట్లలో ఎక్కువ భాగం ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో ఉన్నవి కావడం వల్లనే పిల్ల కాంగ్రెస్‌కీ, తల్లి కాంగ్రెస్‌కీ ఇంతటి క్షోభ కలిగి ఉండాలి. వీటిలో 11 లక్షలు ముర్షిదాబాద్ ప్రాంతంలోను, 8 లక్షలు మాల్డా ప్రాంతంలోను ఉన్నాయి. ఈ రెండు జిల్లాలు బాంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉంటాయి.

ఫిబ్రవరి 28, 2026 నాటికి రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 6,44,52,609. అక్టోబర్ 27,2025 నాటి ఓటర్ల సంఖ్య 7,66,37,529. ఇది ఎస్ఐఆర్ నిర్వహించక ముందు సంఖ్య. కేంద్రం, కేంద్ర ఎన్నికల సంఘం పక్కకు జరిగి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఓటర్ల జాబితా సవరణ జరగడానికి వీలు కల్పించాయి. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అనంతరం జరిగిన పరిణామమిది. ఇందులో కూడా అత్యున్నత న్యాయస్థానం మమతా బెనర్జీ వాదనకే అగ్రపీఠం వేసింది. తుది జాబితా ఊడిపడింది. ఇంత జరిగాక మళ్లీ ఇప్పుడు బైఠాయింపు ఏమిటి? ఇది ఎవరిని బెదిరించడానికి? బహుశా ఇటు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని, అటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కావచ్చు. వారే కదా పోలింగ్ నిర్వహించవలసింది! మొదట తమిళనాడు, కేరళ కూడా ఇదే తీరున స్పెర విహారం చేసినా తరువాత తగ్గాయి. కానీ మమత మొండితనానికి హద్దులు కానరావడం లేదు.

మమత, పశ్చిమ బెంగాల్ పోలింగ్ శైలి గురించి ఏ అధికారి అయినా చెప్పగలరు. ఇక మిగిలినది ఒకటే. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, అక్కడ రాష్ట్రపతి పాలన పెట్టి ఎన్నికలు జరిపించాలి. నిజానికి గడచిన శాసనసభ ఎన్నికల సమయంలోను బీజేపీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇదే కోరిన విషయం గుర్తుంచుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు తృణమూల్ కాంగ్రెస్ రక్తపాతాన్ని నమ్ముకుంటుంది. ఇది ఆరోపణ కాదు, చరిత్ర. సుప్రీంకోర్టు కలుగచేసుకుని ఓటర్ల జాబితాలు తయారు చేయించినా నమ్మని మమతా బెనర్జీ రేపు ఫలితాలు తనకు వ్యతిరేకంగా వస్తే ఎలా మాట్లాడతారో ఊహించడం కష్టం కాదు. కేంద్ర పాలనకు ఎలాగూ మమత అంగీకరించరు కాబట్టి, ఎన్నికలు కూడా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిపించే వీలున్నదేమో చూడాలి. ★

40లో

కథ

స్త్రీతత్వం

- మాడుగుల అభ్యుదయ్



జెన్ జెడ్ భజన్ (మార్పు)	-	15
ప్రజాసమస్యల పరిష్కార వేదిక 'వారధి' (ఆంధ్రప్రదేశ్)	-	18
స్వేచ్ఛా వాణిజ్యానికి ఇండో-ఇజ్రాయెల్.. (అంతర్జాతీయం)	-	24
దేశ విభజన సీఆర్ ప్రణాళిక (ప్రత్యేక వ్యాసం)	-	26
హృదయ బందీ... ఆనందీ (మహిళ)	-	28
చరిత్ర మరువని వీలునామా (గళమెత్తిన గతం)	-	30
ఆలయ వ్యవస్థ రక్షకుడికి అక్షరాంజలి (నివాళి)	-	33
"సంఘ కార్యం నా హృద్గత కార్యమే"	-	34
జమ్మూ-కశ్మీర్ సరికొత్త చరిత్ర! (క్రీడ)	-	43
అర్థం పర్థం లేని విష్ణు 'విన్యాసం!' (సినిమా)	-	50

కృత్రిమ మేధ(ఏఐ) విషయంలో అంతర్జాతీయ దిగ్గజ దేశాలకు భారత్ ఏ మాత్రం తీసిపోదనే సంగతిని ఇటీవల జరిగిన ఏఐ సదస్సు తేటతెల్లం చేసింది. ఏఐను ఒక ఉపకరణంగా చేసుకొని భారత్ చేసిన అధునాతనమైన ఆవిష్కరణలు ప్రపంచదేశాలను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ వారికి దగ్గరుండి మరీ చూపించారు.మొదటి ఆవిష్కరణ అమూల్ బూత్‌లో ప్రదర్శించినది. ఇది ఏఐ సాయంతో జంతువులకు చికిత్స జరుగుతున్న విధానం, రైతులు తమ పశువులు, పాడి వ్యవహారాలను ఏఐ సహాయంతో అనునిత్యం పర్యవేక్షిస్తున్న వైనాన్ని చూపించింది. ఇది పాడి రైతులకు, పశువుల సంరక్షణకు ఎంతగానే ఉపయోగపడే ఆవిష్కరణగా దేశాధినేతల మన్ననలను అందుకుంది.

రెండవ ఆవిష్కరణ భారత సంస్కృతి, వారసత్వ సంపదకు సంబంధించినది. ఏఐ సాయంతో పురాతన గ్రంథాలు, రాతప్రతులు, సాంప్రదాయ జ్ఞానాన్ని ఇది సంరక్షిస్తుంది. వాటిలో చిత్రాల నాణ్యతను మెరుగుపరచి, మెషిన్ రీడబుల్ టెక్స్ట్‌గా మార్చి, ఏఐ అవతార్ ద్వారా సులువుగా చదివేలా చేశారు. ఉదాహరణగా 'సుశ్రుత సంహిత'ను ప్రదర్శించారు. పురాతన జ్ఞానాన్ని ఆధునిక తరానికి అనుగుణంగా అనుసంధానం చేస్తుందన్న ఈ ఆవిష్కరణ ఏఐ సదస్సుకు వచ్చినవారిని అబ్బురపరిచింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి భారతీయ సనాతన సంప్రదాయాన్ని జోడిస్తూ దేశరాజధానిలో ఘనంగా జరిగిన ఏఐ సదస్సు భారత్‌కు సరికొత్త కీర్తి కిరీటమై శోభిల్లింది.

భారత్ కీర్తికిరీ

"ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026" పేరుతో ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు అంతర్జాతీయ కృత్రిమమేధ సదస్సు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో విజయవంతంగా జరిగింది. సురక్షితమైన సమ్మిళిత, బాధ్యతాయుతమైన కృత్రిమమేధ (ఏఐ) లక్ష్యంగా ఈ సదస్సును భారత్ నిర్వహించింది. ఈ ఏడాది మనదేశంలో మరో రెండు ఈవెంట్లు, మొదటిది జనవరి 22న దేశ రాజధాని దిల్లీలో "ఎలెట్స్ ఏఐ సమ్మిట్" పేరుతో ఒక సదస్సు జరగ్గా, వచ్చే అక్టోబర్ 7-9 తేదీల మధ్య బెంగళూరులో "సైఫర్ ఏఐ&ఎంఎల్" పేరుతో మరో సదస్సు జరుగనుంది. కాగా ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు జరిగిన ఢిల్లీ సదస్సు ఏఐ విధానం, పరిశోధన, పారిశ్రామిక అనువర్తనాలు వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. మొత్తం 30 దేశాలనుంచి 300 ఎగ్జిబిటర్లు పాల్గొనడం విశేషం. అంతేకాదు 118 దేశాలనుంచి 100+గ్లోబల్ సీఈఓలు ఈ సదస్సులో పాల్గొని "ఏఐ ప్రభావంపై న్యూఢిల్లీ ప్రకటన"పై చర్చించారు. ఈ డిక్లరేషన్‌ను అమెరికా, చైనా, యు.కె.లతో సహా 89-91 దేశాలు ఆమోదించాయి. అంతేకాదు ఈ సదస్సు ద్వారా కృత్రిమ మేధలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఆవిష్కృతం కావడం విశేషం.

డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు

- అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందుబాటు ధరలో, ప్రాథమిక ఏఐ వనరులను ఉపయోగించుకునే వీలు కల్పించేందుకు ఒక చార్టర్ రూపకల్పన.
- ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ఏఐను మరింత విస్తరించేందుకు వీలుగా ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయడం.
- ఏఐ ఉపకరణాల నిల్వకు అనువైన ప్రదేశాల (డేటా రిపోజిటరీ) ఏర్పాటు, ప్రామాణికతల పాటింపుతో పాటు స్థానిక సంస్కృతులకు తేలిగ్గా అనువర్తనం కాగల ఉత్తమ ఏఐ వ్యవస్థల వినియోగ విధానాలను అనుసరించడం.

250 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

ఈ సదస్సు సందర్భంగా మనదేశంలో ఏఐ మౌలిక సదుపాయాల కోసం 250 బిలియన్ డాలర్లు, డీప్-టెక్ వెంచర్ ఫండింగ్‌లో 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు హామీ లభించడం గొప్ప మైలురాయిగా చెప్పవచ్చు. రిలయన్స్ ఇండస్ట్రీస్, జియోలు రాబోయే ఏడేళ్ల కాలంలో రూ.10లక్షల కోట్లు (120 బిలియన్ డాలర్లు)పెట్టుబడితో "మల్టీ గిగావాట్ ఏఐ-రెడీ సెంటర్ల" ఏర్పాటుతో పాటు "ఎడ్జ్ ఏఐ" మౌలిక సదుపాయాలను దేశవ్యాప్తంగా కల్పించేందుకు హామీ ఇచ్చాయి. అదాని గ్రూప్ దేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పునరుత్పాదక ఇంధనంతో నడిచే ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటును 2035 నాటికి ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఇక గ్లోబల్ దిగ్గజం గూగుల్ దేశంలో డేటా సెంటర్లు, సముద్రం అడుగున కేబుల్స్ నిర్మాణానికి 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. మైక్రోసాఫ్ట్ సంస్థ గ్లోబల్ సౌత్ దేశాల్లో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్లను మరింత విస్తృతం చేయనున్నది. దేశంలో 20వేల గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ)ల ఏర్పాటు చేసేందుకు ప్రణాళికా రచన పూర్తయినట్టు మనదేశం ప్రకటించింది. అంతేకాదు ఏఐ రంగంలో దేశీయ పరిశోధనలకు మరింత ఊపు కల్పించేందుకు వీలుగా దేశంలో 2026 చివరి నాటికి లక్ష జీపీయూలను నెలకొల్పాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఇప్పటివరకు ఏఐ వినియోగదారు స్థానం నుంచి ఏఐ సృష్టించే దశకు మారేందుకు వీలుగా "భారత్

తయారీ” నమూనాలను ప్రభుత్వం ప్రకటించింది.

సర్వమ్ ఏఐ: దేశంలోని వివిధ ప్రాంతీయ భాషలను దృష్టిలో ఉంచుకొని 30 బిలియన్ల నుంచి 105 బిలియన్ పరామితుల్లో ప్రాథమిక నమూనాలను ఆవిష్కరించింది.

భారత్ జెన్ (పరమ్-2): ఇది 17 బిలియన్ల పరామితి కలిగి దేశంలో ని 22 ప్రాంతీయ భాషలకు మద్దతునిస్తుంది. ముఖ్యంగా ప్రజాసేవలకు దీన్ని ఉద్దేశించారు.

జ్ఞాని ఏఐ: ఇందులో భాగంగా ‘‘వచన ఎస్‌టీటీ’’ని ప్రభుత్వం ప్రారంభించింది. ఎంటర్ ప్రెన్యూర్ గ్రేడ్‌కు చెందిన ఇది, ఇండో-ఆర్యన్ భాషలను గుర్తించేందుకు ఉపయోగించే నమూనా. మొత్తం ఒక మిలియన్ అవర్స్ వీడియో డేటాపై దీనికి శిక్షణ ఇచ్చారు.

కేవలం 24 గంటల వ్యవధిలో 2.5లక్షల “ఏఐ రెస్పాన్సిబిలిటీ” ప్రతిజ్ఞలు చేయించడం ద్వారా భారత్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. “ఏఐ బై హర్” (మహిళల నేతృత్వంలో స్టార్టప్‌లు), “యువ ఏఐ” (18-31 మధ్య వయస్కులైన యువ ఇన్నోవేటర్లు) లతో పాటు “ఏఐ ఫర్ ఆల్” వంటి కార్యక్రమాల ద్వారా అట్టడుగు స్థాయిలోని ఇన్నోవేటర్లకు తగిన ప్రోత్సాహం కల్పించాలన్న అంశాన్ని సదస్సు గుర్తించింది. ఈ సదస్సు సందర్భంగా టాటా గ్రూప్, ఓపెన్ ఏఐలు బహుకోణాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మౌలిక సదుపాయాలు, సంస్థల అనువర్తనం, సామాజిక ప్రభావ రంగాలపై ఈ సహకారం ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ సదస్సు సందర్భంగా ఒక గిగావాట్-స్కేల్ సామర్థ్యంతో ఏఐ మౌలిక సదుపాయాల కల్పనకు టీసీఎస్ ముందుకు రావడం గొప్ప విశేషం. ఇది దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద డీల్‌గా చెప్పవచ్చు. ఇందులో భాగంగా దాదాపు పూర్తి ఏఐ డేటా సామర్థ్యం కలిగిన “హైపర్ వాలెట్”ను టీసీఎస్ నెలకొల్పుతుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్) ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థల కార్యకలాపాల్లో ఆధునిక ఏఐ నమూనాలను ప్రవేశపెట్టనుంది. బ్యాంకింగ్, ఆరోగ్యం, రిటైల్, తయారీ రంగాల్లో, ఉమ్మడి వెంచర్స్ ప్రారంభించి పారిశ్రామిక పరిష్కార విధానాలను అభివృద్ధి చేయనున్నారు. కృత్రిమమేధను కేవలం టెక్ట్స్ క్రియేషన్‌కు మాత్రమే పరిమితం కాకుండా, సంక్లిష్ట సమస్యలకు పరిష్కారాన్ని చూపే విధంగా స్వయంచాలిత వ్యవస్థలను రూపొందిస్తారు. వీటిని “ఏజెంటిక్-ఏఐ” అని వ్యవహరిస్తారు.

ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటైన భాగస్వామ్యాల వల్ల దేశంలో ఏఐ సామాజికంగా అందరికీ అందుబాటులోకి రాగలదు. ఇందులో భాగంగా 2వేల మంది ఇంజినీరింగేతర విద్యార్థులు ఏఐ టూల్స్‌ను ఉపయోగించి దేశీయ భాషల్లో యాప్ ప్రొటోటైప్‌లను రూపొందించడం విశేషం. ఓపెన్ ఏఐ, టీసీఎస్ సంస్థలు పదిలక్షల మంది యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకోసం వీరికి ఏఐ, వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకునే అంశాలపై తగిన శిక్షణ ఇస్తారు. అంతే కాదు స్వచ్ఛంద సంస్థలకు అనుగుణంగా ఏఐ టూల్‌కిట్స్ అభివృద్ధిపై కూడా దృష్టి కేంద్రీకరిస్తారు.

భారత్-యుఎస్ ద్వైపాక్షిక ఒప్పందం

ప్రపంచవ్యాప్తంగా సెమికండక్టర్లు, ఆధునిక కంప్యూటింగ్ హార్డ్‌వేర్, క్రిటికల్ మినరల్స్ సరఫరా గొలుసులకు సంబంధించి అమెరికా నాయకత్వంలోని ఫ్రేమ్‌వర్క్‌లో భారత్ చేరడం కీలకం. ఉమ్మడిగా పరిశోధన, అభివృద్ధి, తర్వాతి తరం డేటాసెంటర్ల ఏర్పాటు, నియంత్రణల విషయంలో పరస్పర సహకారం వంటి అంశాలపై భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. సెమికండక్టర్ల తయారీని ‘‘హై రిస్క్’’దేశాలనుంచి అత్యంత విశ్వసనీయ భాగస్వామి భారత్‌కు బదలాయించడం ఈ ఒప్పందంలోని ప్రధానాంశం. ఏఐ చిప్‌లకు అవసరమైన గాలియం, జర్మేనియం, లీథియం వంటి క్రిటికల్ ఖనిజాల సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా ఈ ఒప్పందం వీలు కల్పిస్తుంది. అంతేకాదు “సెమికాన్ ఇండియా” పథకం కింద మనదేశంలో అమెరికా ఫ్యాబ్రికేషన్ యూనిట్లను నెలకొల్పుతుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ రంగాల్లో పరిశోధనలకు రెండు దేశాలు పెట్టుబడులు పెడతాయి. బాధ్యతాయుతమైన ఏఐ ఉమ్మడి ప్రమాణాలపై పనిచేసేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. జీపీయూ వంటి సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానాల దిగుమతులపై అమెరికా, భారత్‌లు ఎటువంటి టారిఫ్‌లు విధించవు (“జెడ్-జెడ్ ఒప్పందం). ఇదే సమయంలో రెండు దేశాల్లో పనిచేస్తున్న ఏఐ స్టార్టప్‌లు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేసుకునే వీలు కల్పించడానికి అంగీకరించాయి. సివిల్, మిలిటరీ ఎగుమతులపై ఎగుమతి నియంత్రణలను తొలగించేందుకు యు.ఎస్. అంగీకరించింది. “ఇనిషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ” (ఐసెట్) ఛత్రం కింద భారత్‌కు వీటిని యుఎస్ ఎగుమతి చేస్తుంది.

జీపీఏఐ కొత్త అధ్యక్షురాలు సెర్బియా

ఇప్పటివరకు గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జీపీఏఐ)కి అధ్యక్ష బాధ్యతలు వహించిన మనదేశం, కొత్త అధ్యక్షురాలిగా ఎన్నికైన

టం ఏఐ సదస్సు

సెర్బియాకు ఏఐకి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను అందజేసింది. యూరోపియన్ యూనియన్‌తో పాటు మరో 29 దేశాలు జీపీఏఐలో సభ్యులుగా ఉన్నాయి. ఇదే సమయంలో న్యూఢిల్లీ డిక్లరేషన్-2026కు మద్దతిచ్చే విధంగా అమెరికా నుంచి స్పష్టమైన హామీని పొందడం విశేషం. ముఖ్యంగా అంతర్జాతీయ ఏఐ అజెండాలో గ్లోబల్ సౌత్‌కు శాశ్వత ప్రాధాన్యత కల్పించేందుకు మనదేశం అమెరికాను ఒప్పించింది. అంటే ఈ అజెండాలో గ్లోబల్ సౌత్ భాషలకు తగిన ప్రాధాన్యత కొనసాగుతుంది. మొత్తంమీద చెప్పాలంటే ఈ సదస్సు వల్ల భారత్‌లోని స్టార్టప్‌ల ఎకోసిస్టమ్ పూర్తిగా మార నున్నది. ఇదే సమయంలో మనదేశం ఏఐ వినియోగదారుడి స్థానం నుంచి ఏఐ ఎగుమతి స్థాయికి ఎదగడానికి ఈ సదస్సు దోహదం చేసింది. అంతే కాదు దేశంలో ఏఐ మౌలిక సదుపాయాలపై 250 బిలియన్ డాలర్ల పెట్టుబడుల హామీలు రావడంతో, 2027 నాటికి 12.5లక్షల మంది నిపుణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

యూత్ కాంగ్రెస్ నిరసన

ఏఐ సదస్సు ప్రాంగణంలో 10-15 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు అర్ధనగ్న ప్రదర్శన చేయడం తీవ్ర వివాదాన్ని సృష్టించింది. వీరంతా రిజిస్టర్డ్ క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి ప్రాంగణంలోకి ప్రవేశించారు. వీరు భారత్-అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ప్రధాని మోదీ అమెరికాకు లొంగిపోయారంటూ నినాదాలు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి 11 మందిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 24న యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లకు చెందిన ఆఫీస్ బేరర్లు ఉన్నారు. వీరిపై పోలీసులు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 191, 196, 197 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఢిల్లీలోని హిమాచల్ సదన్‌లో ఆశ్రయం పొందిన నిరసనకారులను అదుపులోకి తీసుకోవడానికి వెళ్లిన ఢిల్లీ పోలీసు అధికారులను హిమాచల్ ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారన్న వార్తలు దుమారం రేపాయి. ఇదిలావుండగా ఈ నిరసనలపై పరస్పర విరుద్ధ వాదనలు వినిపించాయి. భారత్-యుఎస్ ఒప్పందం, అమెరికాకు అనుకూలంగా ఉన్నదన్న కారణంగా ఈ నిరసనలు చేపట్టామని కాంగ్రెస్ వాదించగా, రాహుల్ గాంధీ వీరిని ఏకంగా "బబ్బర్ షేర్" (సింహాలు) అని సంబోధించడమే కాదు, ఈ అరెస్ట్‌లు అప్రజాస్వామిక మంటూ ఖండించారు.ఈ ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, నిరుద్యోగ సమస్యలనుంచి ప్రజల దృష్టి మరల్చడానికే ప్రభుత్వం ఈ అరెస్ట్‌లకు పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను చూపి ట్రంప్ చేసిన బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని పేర్కొంది. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కాంగ్రెస్ ఇటువంటి "నగ్న రాజకీయాలు" నెరపుతోందని బీజేపీ ఎదురు దాడికి దిగింది. సుందర్ పిచాయ్, శ్యాం ఆల్ట్‌మాన్ వంటి దిగ్గజాలు పాల్గొన్న సదస్సును అభాసుపాలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని దుయ్యబట్టింది. ముందస్తు ప్రణాళిక ప్రకారమే కాంగ్రెస్ ఈ కుట్రకు పాల్పడిందని పోలీసులు, బీజేపీ నేతలు ఆరోపించారు. ఇతరదేశాల్లో నిరసనల పేరుతో చోటు చేసుకున్న హింసాత్మక సంఘటనల స్ఫూర్తితోనే యూత్ కాంగ్రెస్ సభ్యులు ఈవిధంగా ప్రవర్తించారని విమర్శించారు. దేశం సాధిస్తున్న సాంకేతిక ప్రగతిపై, కాంగ్రెస్‌కు నిర్మాణాత్మక దృక్కోణం లేకపోవడాన్ని ఈ సంఘటన వెల్లడి స్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యూత్ కాంగ్రెస్ సభ్యులు షర్ట్‌లు విప్పి నిరసన ప్రదర్శన ద్వారా అందరికీ ఆకర్షించడానికి యత్నించారన్నది మరో ప్రధాన ఆరోపణ. ఇదిలావుండగా సంయుక్త్ కిసాన్ మోర్చాతో కలిసి కాంగ్రెస్ భారత్ బంద్‌కు పిలుపునివ్వడం మరో విపరిణామం. ప్రభుత్వంపై వ్యతిరేకతను మరింత పెంచేందుకే కాంగ్రెస్ నాయకత్వం ఈ వ్యూహం పన్నిందనేది సుస్పష్టం. యూత్ కాంగ్రెస్ నేతలు చేసిన పని పూర్తిగా తప్పన్న సంగతి సువ్యవస్థితమైంది. కాకపోతే అంపశయ్యపై ఉన్న యూత్‌కాంగ్రెస్‌కు ఇది కొత్త ఊపిరినిచ్చిందని వాదించేవారు లేకపోలేదు. ఈ నిరసనల పై ఇండియా కూటమిలోనే విభేదాలు వెల్లడయ్యాయి. అఖిలేష్ యాదవ్, మాయావతిలు ఈ వివాదానికి దూరంగా ఉండటం గమనార్హం. ఈ నిరసనలు అవమానకరమైనవి మాత్రమే కాదు, ఎంచుకున్న సమయం కూడా ముచితమైంది కాదని వీరు అభిప్రాయపడ్డారు. వైస్ ఛాన్స్‌లర్లు, ఐఐటీ ప్రొఫెసర్లతో పాటు 270 మంది ప్రముఖ వ్యక్తులు ఈ నిరసనలు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని పేర్కొంటూ ఒక లేఖపై సంతకాలు చేశారు. ఈ సంఘటన కాంగ్రెస్ "భారత్ వ్యతిరేక వైఖరి"ని స్పష్టం చేస్తున్నదంటూ బీజేపీ విమర్శించింది. కాంగ్రెస్ చేసిన పనిని సొంత కూటమిలోని పార్టీలే వ్యతిరేకించడం గమనార్హం. ఒక రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతల వ్యూహం బూమరాంగ్ అయి పార్టీ ప్రతిష్ట మరింత దెబ్బతిన్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఒక మరణం.. వంద ప్రశ్నల జననం

ప్రపంచం మీద మరొకసారి మూడో ప్రపంచ యుద్ధ భయం అలుముకున్నది. చమురు మీద ఆధిపత్యం కోసం పోటీ భూగోళాన్ని మందుపాతరలా మారుస్తున్నది. ప్రజలు ఎంత వ్యతిరేకిస్తున్నా ఆధునికయుగంలోను మతం ఆధారంగా, మత సూత్రాల ప్రాతిపదికగా దేశాన్ని పాలిద్దామన్న ఆలోచన అటు అగ్రరాజ్యాల దూకుడుకు ఆస్కారం కల్పిస్తున్నది. దేశంలో మసకబారుతున్న ప్రతిష్టకు ఊపిరి పోయడానికి అగ్రరాజ్యం యుద్ధాలను ఆశ్రయిస్తున్నది. అలాగే దశాబ్దాల నాటి పాత పగలు కూడా ఈ దాడులకు దోహదం చేస్తున్నాయి. కారణాలు ఎన్నయినా చెప్పుకోవచ్చు. ప్రతి విశ్లేషణ కొన మూడో ప్రపంచ యుద్ధ భయం వద్దనే ఆగుతున్నది. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ మధ్య రావణకాష్టంలా మండుతున్న ఘర్షణ మరొక భీకర యుద్ధాన్ని ప్రపంచం మీద రుద్దబోతున్నదన్న అనుమానాలను రేకెత్తిస్తున్నది. ఈసారి ఆ రెండు దేశాలు ఇరాన్ మీద చేసిన భీకర దాడిలో 'సర్వోన్నత నేత' (సుప్రీం లీడర్) అయితుల్లా అలీ ఖమేనీ చనిపోయారు. ఆయనతో పాటే ఆ దేశ రక్షణ రంగ, పాలనా యంత్రాంగాలలోని 48 మంది పెద్ద తలలు కూడా రాలిపోయాయి. దీనితో ఒక కొత్త సంక్షోభం పురుడు పోసుకుంది. ఫిబ్రవరి 28, 2026 వేకువన ఇజ్రాయెల్, అమెరికాలు చేసిన సంయుక్త క్షిపణి దాడిలో 86 ఏళ్ల ఖమేనీ తన కార్యాలయంలోనే మరణించారని వార్తలు వచ్చాయి. వీటిని ఇరాన్ ధ్రువీకరించింది. దీనితో 36 ఏళ్ల పాటు సాగిన ఖమేనీ ఏకాధిపత్యం అంతమైంది. ఇస్లామిక్ విప్లవ నాయకుడు గ్రాండ్ అయితుల్లా ఇమామ్ సయ్యిద్ అలీ ఖమేనీ అమెరికా, జియోనిస్ట్ పాలకులు (ఇజ్రాయెల్) కలిపి చేసిన దాడిలో మరణించారని ఆ దేశ వార్తా సంస్థ ఇర్నా, మరొక చిన్న వార్తా సంస్థ టానిమ్ వెల్లడించాయి. ఖమేనీ మృతికి 40 రోజులు సంతాపదినాలుగా పాటిస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. కాగా, ఇరాన్ ప్రతిదాడులకు దిగడం, అమెరికాతో చర్చలకు మొదట సుముఖంగా ఉన్నా, తరువాత మొండికేయడం, రష్యా, ఉత్తర కొరియా అమెరికాకు ప్రతికూలంగా స్పందించడం, ప్రతీకార చర్యల పేరుతో ఆసియాలోని అమెరికా దౌత్యకేంద్రాల మీద ఇరాన్ దాడులకు దిగడం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్ వంటి దేశాల మీద క్షిపణులు కురిపించడం, చర్చల ప్రక్రియ ముగిసే వరకు దాడులు జరుగుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించడం యుద్ధం విస్తరించక తప్పదన్న సంకేతాలను, భయాలను భూతలం మీద పరుస్తున్నాయి. ఎప్పుడు గల్ఫ్‌లో యుద్ధ మేఘాలు ఆవరించినా భారత్ నిండా గుబులు అలుముకుంటుంది. మనవారు అక్కడ అంత పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇప్పుడు కూడా ఒక చమురు ఓడలో భారతీయులు ఇరాన్ దాడి కారణంగా గాయపడ్డారన్న వార్తలు వచ్చాయి.



రాజధాని టెహ్రాన్‌లోనే తన కార్యాలయంలో పని చేసుకుంటూ ఉండగా దాడులకు గురై ఖమేనీ మరణించారని ఇజ్రాయెల్ అధికారులు ప్రకటించారు. అంతకు ముందే ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఆ దేశ అధికార టెలివిజన్‌లో ఇదే విషయం వెల్లడించారు. ఖమేనీ మృతదేహం ఆచూకీ కూడా తెలిసిందని కొన్ని వార్తా సంస్థలు తెలియచేశాయి. ఈ దాడులలో ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనుమరాలు కూడా మరణించారు. రోరింగ్ లయన్ పేరుతో ఇజ్రాయెల్; ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో అమెరికా వేకువనే సైనిక చర్యలు ఆరంభించాయి. కొద్దిరోజుల క్రితం జరిగిన 12 రోజుల యుద్ధానికి కొనసాగింపుగానే ఇది జరిగింది. ఒకవైపు చర్చలు, కాల్పుల విరమణలు అంటూనే ఈ వైరిరాజ్యాలు యుద్ధ వ్యూహాలను కొనసాగించాయి. రాజధాని టెహ్రాన్, ఇస్ఫహాన్,

కోమ్, కరాజ్, కర్మన్‌షా లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. వీటి గురించి ఒక నెల నుంచి ఆ రెండు దేశాలు యోజన చేస్తున్నాయి. దాదాపు నెల రోజుల నుంచి ఖమేనీ, ఆయన అనుచరుల కదలికలను గమనిస్తున్న అమెరికా గూఢచారి సంస్థ అదను చూసి సంకేతం ఇచ్చింది. ఆ ముందురోజు జరగవలసిన దాడులు, మరునాటికి వాయిదా వేశారు. ఆ రోజు వేకువనే ఖమేనీ, అధికారుల భారీ సమావేశం జరుగుతున్నదని వైరిపక్షం ఉప్పు అందించడంతో ఇదంతా సాధ్యమైంది. ఇరాన్, అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే ఈ దాడులు జరగడం విశేషం. ఇరాన్ షియా ముస్లిం దేశం. దీనితో అమెరికా, ఇజ్రాయెల్ దాడులలో ఖమేనీ మరణించడం పట్ల ప్రపంచంలోని చాలా దేశాలలో షియాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారతదేశంలో లక్నో, హైదరాబాద్, జమ్ముకశ్మీర్‌లలో నిరసనలు జరిగాయి. ఒకటి వాస్తవం. మొత్తం ముస్లిం దేశాలన్నీ ఇరాన్ వెనుక లేవు. ప్రతీకార చర్యలో భాగంగా ఇరాన్ ప్రతిదాడులు చేసిన దేశాలలో దుబాయ్ వంటి ముస్లిం దేశాలు ఉన్నాయి. ఇరాన్ మీద దాడి పథకం వెనుక ఒక్క ఇజ్రాయెల్ మాత్రమే కాదు, సౌదీ అరేబియా కూడా ఉందని వాషింగ్టన్ పోస్ట్ నివేదించింది.

ఖమేనీ మరణానికి ప్రతీకారంగా ఇరాన్ దాడులకు దిగింది. తమ దాడులు వారం పాటు కొనసాగుతా యని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతంలోని అమెరికా కేంద్రాలపై ఇరాన్ దాడులు చేసింది. ఈ దాడులు పూర్తయ్యే లోపున తమకు ఇష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవల సిందని ట్రంప్ ఇరాన్ ప్రజలకు సూచించారు. ఖమేనీని అత్యంత దుర్మార్గుడైన పాలకుడని ముద్ర వేశారు. అణ్వాయు ధాలు ఉన్న దేశం అలాంటి దుర్మార్గుడి చేతిలో ఉండడం ప్రపంచానికి ముప్పు అని తేల్చారు. ఈ క్షణం మీకు స్వేచ్ఛ దక్కిందని అన్నారు. ఒక సైనిక స్థావరానికి సమీపంగా ఉన్న ప్రాథమిక పాఠశాల మీద క్షిపణులు పడడం వల్ల వందమంది బాలికలు మరణించారని ఇరాన్ అధికారులు ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులలో 200 మంది వరకు మరణించారని, 700 మంది గాయపడ్డారని ఇరాన్‌లోని రెడ్ క్రాస్ శాఖ వెల్లడించింది.

అమెరికా తన ఆధిపత్యానికి అడ్డులేని ప్రపంచం కోసం పాటు పడుతూ ఉంటుంది. అగ్రరాజ్యానికి ఎదురుతిరిగిన వారు లేకపోలేదు. కానీ వారంతా (ఫైడల్ కాస్ట్రో వంటి మినహాయింపులు తప్ప) కూడా స్వదేశంలో గొప్ప మద్దతు ఉన్నవారు కాదు. అమెరికాతో పోటీ పడగల సత్తా కూడా వాటికి లేదు. ఈ రెండు అంశాలే అమెరికాకు సాధారణంగా సానుకూలాంశాలుగా ఉంటాయి. కల్నల్ ఖడాఫీ, సద్దాం హుసేన్ అమెరికా మీద ధ్వజమెత్తారు. కానీ వీరు స్వదేశం మీద ఉక్కుపాదం మోపి తీవ్ర వ్యతిరేక తను మూటగట్టుకున్నవారే. అయితుల్లా ఖమేనీ అనుభవము ఇదే. ఆయనకు దేశంలో గొప్ప మద్దతు లేదు. హిజాబ్ ధారణ మీద, మహిళ హక్కుల మీద ఆయన వైఖరి శత్రువుల సంఖ్యను పెంచింది. ఖమేనీ మరణవార్తతో కొందరు ఆక్రోశించారు. అటు కొందరు హర్షాతిరేకాలు ప్రదర్శించారు. ఒకటి వాస్తవం. ఖమేనీ కాలచక్రాన్ని వెనక్కి తిప్పాలని శతథా ప్రయత్నించి చతికిల పడిన ముస్లిం నియంత లకు కొనసాగింపు. ఖమేనీ ఇరాన్‌ను పశ్చిమా సియాలో బలమైన అమెరికా వ్యతిరేక శిబిరంగా రూపొందించాలని కలగన్నారు. ఇందులో తప్పు పట్టవలసిందేమీ ఉండదు. కానీ తనకు ఎదురు లేకుండా చేసుకోవడానికి ఇరాన్‌ను ఇనుప పిడికిలిలో బిగించారు. ఈ మొత్తం రాజకీయంలో, ప్రయత్నంలో తాను మరణించినా ఆశ్చర్యపోనక్కరలేదని ఆయన ముందే ఒక నిర్ణయానికి వచ్చినట్టు భావించాలి. ఎందుకంటే, ఈ ఉద్రిక్తతల నడుమ తన తదనంతరం ఇరాన్ స్వరూప స్వభావాలు, పాలన ఎలా ఉండాలో ఆయనకు ఒక కల్పన ఉంది. తన అధికారాలను బదలీ చేసే ఉద్దేశంలోనే ఆయన ఉన్నారని వార్తలు వచ్చాయి. నిజానికి ఆయన వయసు కూడా 86 సంవత్సరాలు.

ఇరాన్‌కు ఈశాన్య భాగంలో ఉన్న 'పవిత్ర నగరం' మషహద్‌లో ఆయన పుట్టారు. నేపథ్యం, స్వస్థలం ఆయన వ్యక్తిత్వాన్ని మలిచాయి. వారిది మత గురువుల కుటుంబం. ఇరాన్ షా మీద జరిగిన తిరుగుబాటులో కీలకంగా ఉన్న ప్రదేశమది. తన కంటే ముందు దేశాన్ని పాలించిన ఖొమేనీ నిర్వ హించిన మత విద్యా సంస్థలోనే ఖమేనీ చదువుకు న్నారు. షా మీద తిరుగుబాటులో పాల్గొన్నారు. జైలుకు వెళ్లడం, అజ్ఞాతంలో గడపడం రెండూ జరిగాయి. 1979లో ఖొమేనీ దేశానికి తిరిగి వచ్చిన తరువాత ఖమేనీని 1981లో విప్లవ సమితి కార్య దర్శిగా నియమించారు. ఒక ఎన్నికల సభలో మాట్లాడుతుండగా ప్రత్యర్థులు పెట్టిన బాంబు పేలి, ఒక చేయి కోల్పోయారు. 1980లలో ఇరాక్‌తో జరిగిన యుద్ధం తరువాత ఇరాన్‌లో కాస్త స్థిరత్వం తీసుకువచ్చిన ఘనత మాత్రం ఆయనకు ఉంది. అదే ఆయనను మూడున్నర దశాబ్దాలకు పైగా పాలకునిగా నిలిపి ఉండవచ్చు.

1997 నుంచి దేశంలో ఖమేనీ ఎదురుగాలి వీచడం మొదలుపెట్టింది. పార్లమెంట్‌లో సంస్కరణా భిలాషులైన రాజకీయ నేతలు ఆధిపత్యం సంపాదిం చారు. మత గురువు మహమ్మద్ ఖటామీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. విప్లవం పేరుతో (1979) దేశం మీద విధించిన ఆంక్షలను తొలగించాలని సంస్కరణా భిలాషులు కోరడం ప్రారంభించారు. సంస్కరణలు కోరుతున్న వారిని ఏకాకులను చేయాలని, ఏరివేయా లని ఖమేనీ భావించారు. మత గురువుల ప్రభావం నుంచి రాజ్యాన్ని తప్పించడం ఆయన ఉద్దేశమే కాదు.

షా, ఖొమేనీ, ఖమేనీ

ఇరాన్ షా మహమ్మద్ రెజా ఫలావీ అంతమే లక్ష్యంగా 1979లో విప్లవం ప్రారంభమైంది. దాని నాయకుడు అయితుల్లా ఖొమేనీ. షాను తొలగించి ఖొమేనీ సర్వోన్నత నేతగా అధికారం చేపట్టారు. దీనితో మధ్య ప్రాచ్య రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. అలాగే అమెరికా–ఇరాన్ సంబం ధాలు దెబ్బతినడానికి లేదా రెండు దేశాల మధ్య తీవ్ర వైరానికి బీజం వేసిన పరిణామం–52 మంది అమెరికా దేశీయులను ఇరాన్ విద్యార్థులు బందీలుగా పట్టుకోవడమే. వారిని 444 రోజులు బందీలుగా ఉంచారు. ఇక ఇజ్రాయెల్ మీద హమాస్ దాడి సమయంలో ఇరాన్ హమాస్‌ను వెనకేసుకొచ్చింది. అంతకు ముందే ఇరాన్ పాలస్తీనా మద్దతుదారు.

ఇది ఇజ్రాయెల్‌కు ఆగ్రహం కలిగిస్తున్న పరిణామం. 2025–2026 కాలంలో మరొకసారి అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో ఘర్షణ తలెత్తింది. ఆపరేషన్ రోరింగ్ లయన్, ఎపిక్ ఫ్యూరీ పేరుతో జరిగిన దాడులలోనే చివరకు ఖమేనీ మరణించారు. దీనితో షా పదవీచ్యుతితో ఇరాన్‌లో మొదలైన శకం ఖమేనీ మృతితో ముగిసింది.

మహమ్మద్ రెజా ఫలావీకి అమెరికా అండ దండలు ఉండేవి. కొన్ని పాశ్చాత్య దేశాలు కూడా షాకు అండగా ఉండేవి. ఆయన మీద 1970 నుంచి దేశంలో అసంతృప్తి మొదలయింది. షా మీద ప్రధాన ఆరోపణలు రెండు–ఆధిపత్య ధోరణి, షియా మత సంప్రదాయాలకు దూరంగా జరగడం. షా రహస్య పోలీసు వ్యవస్థ 'సవాక్' ప్రతిపక్షాల నాయకులను అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టేదన్న ఆరోపణ కూడా ఉంది. ఇస్లామిక్ విలువల పట్ల షా నిర్లిప్తంగా ఉంటున్నాడనే నాడు చాలామంది ఇరాన్ దేశీయులు భావించినట్టు కూడా వార్తలు ఉన్నాయి. చమురు నిల్వలు ఉన్నా, దేశంలో నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోయాయి. ఆ సమయంలో షియా మత గురువుగా పేరు ప్రతిష్టలు ఉన్న అయితుల్లా ఖొమేనీ ప్రభుత్వ వ్యతిరేక వర్గానికి నాయకునిగా అవతరించారు. 1977 నుంచి షా వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేశారాయన. ఖొమేనీ 1979 నాటి ఇరాన్ విప్లవంలో ఆఖరి షా మహమ్మద్ రెజా ఫలావీని పదవీచ్యుతుని చేశారు. ఈ విప్లవం కోసం ఖొమేనీ ఫిబ్రవరి 1,1979న ప్రవాసం నుంచి తిరిగి వచ్చారు. ఖొమేనీ వచ్చిన పది రోజులకే షా ప్రభుత్వం కుప్పకూలింది. ఆ ఏప్రిల్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో 90 శాతం మంది ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌గా ఉండాలని కోరారు. దీనితో ఖొమేనీ ఇరాన్‌ను మొదటి ఇస్లామిక్ రిపబ్లిక్‌గా మార్చి సుప్రీం నేతగా ఎదిగారు. విలాయత్ ఇ ఫకీ నిబంధన ప్రకారం ఆయనకు ఈ సర్వోన్నత అధికారం దఖలు పడింది. ఇరాన్ షియా మత రాజ్యమైంది. షరియా చట్టం అమలులోకి వచ్చింది.పాశ్చాత్య వ్యతిరేకత, మరీ ముఖ్యంగా అమెరికా వ్యతిరేకత అక్కడ రాజ్యమేలడం మొదలయింది.

నిజానికి ఖొమేనీకి, షాకు మధ్య విభేదాలు చాలా పాతవి. షా ప్రకటించిన శ్వేతవిప్లవ సంస్కరణలను వ్యతిరేకించినందుకు ఖొమేనీని 1963లో షా ప్రభుత్వం అరెస్టు చేసింది. అప్పుడే ఆయన టర్కీ పారిపోయాడు. అక్కడ నుంచి ఇరాక్, ఆపై ఫ్రాన్స్‌లలో తలదాచుకున్నాడు. 1978 నాటికి ఇరాన్ ఆందోళనలు తీవ్రమయ్యాయి. తిరిగి దేశానికి వచ్చారాయన.

జనవరి 16,1979న షా దేశం విడిచి పారిపోయారు. ఈజిప్ట్, మొరాకో, బహమాస్, మెక్సికోలలో చిరకాలం తలదాచుకున్నారాయన. ఆఖరికి క్యాన్సర్ బారిన పడి అమెరికాలోను పనామాలోను వైద్యం కోసం వెళ్లారు. ఇతడు 1979లో అమెరికా చేరినప్పుడు మరొకసారి ఇరాన్‌లో భయాందోళనలు మొదలయినాయి. షాను మళ్లీ అమెరికా ఇరాన్ పాలకుడిని చేస్తుందని వారు ఆందోళన చెందారు. ఈ భయాందోళనలే 52 మంది అమెరికన్లను బందీలుగా పట్టుకోవడానికి దారి తీసింది. కానీ వారి భయాలు నిజం కాలేదు. షా మళ్లీ ఈజిప్ట్ చేరుకుని అక్కడే జూలై 27,1980న మరణించారు.

నవంబర్ 4,1979న ఇరాన్ విద్యార్థులు కొందరు రాజధాని టెహ్రాన్‌లో ఉన్న అమెరికా దౌత్య కార్యాలయంలోకి చొరబడ్డారు. దౌత్యోద్యోగులు, పౌరులు అంతా కలిపి 52 మందిని బందీలుగా పట్టుకున్నారు. మళ్లీ 444 రోజుల తరువాత జనవరి 20,1981 విడిచిపెట్టారు. ముందే చెప్పుకున్నట్టు షా వైద్యం కోసం అమెరికా వెళితే, అతడిని అమెరికా పిలిచిందని, మళ్లీ ఇరాన్ పాలన అప్పగిస్తుందని ఇరాన్‌లో పలువురు భావించడమే ఈ చర్యకు కారణం. అంటే షా మరణవార్త విన్న తరువాత మాత్రమే అమెరికా దేశీయులను విడుదల చేశారు.

జూన్, 1989లో ఖొమేనీ మరణంతో ఖమేనీ ఇరాన్ సర్వోన్నత అధికారి అయ్యారు. ఖొమేనీని మించి దేశం మీద మత నిబంధనల పట్టు పెంచారు.

షా కాలంలో ఇజ్రాయెల్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా భావించేవారు. ఆఖరికి 1979 విప్లవం తరువాత కూడా కొంత వరకు పరిమితులలో ఆ సంబంధాలు కొనసాగాయి. నిజానికి ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ ఆయుధాలు సరఫరా చేసింది కూడా. కానీ 1991 గల్ఫ్ యుద్ధం తరువాత ఇజ్రాయెల్ పట్ల ఇరాన్ వైఖరిని మార్చింది. ఇజ్రాయెల్‌ను 'చిన్న సైతాన్'గా చూసింది. అమెరికాను 'పెద్ద సైతాన్'గా భావించింది. పాలస్తీనా, లెబనాన్ ఉగ్రవాద ముఠాలకు సానుకూల వైఖరి అప్పుడు తీసుకున్నదే. ఈ క్రమంలోనే జూన్ 13, 2025న ఇజ్రాయెల్ ఆపరేషన్ రోరింగ్ లయన్ పేరుతో సైనిక చర్యను ఆరంభించింది. నటాంజ్, ఇస్ఫహాన్, ఫర్దోలలో ఉన్న అణు స్థావరాలు సహా వంద లక్ష్యాలను ఎంచుకుని క్షిపణి దాడులు చేసింది. అప్పుడు దాదాపు 224 మంది ఇరానియన్లు చనిపోయారు. దీనితో ఖమేనీ ఇజ్రాయెల్ మీద పగ పట్టారు. అమెరికా కూడా ఇరాన్ అణు స్థావరాల మీద దాడులకు దిగింది. మధ్యలో ఒకసారి కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. తిరిగి హఠాత్తుగా జరిపిన దాడులలో ఖమేనీ కూలిపోయారు. తరువాత ఏమిటి? ఇప్పుడు ఇరాన్ ముందున్న ప్రశ్న. మొదటి రోజు యుద్ధంలో సర్వోన్నత నేత కూలిపోయారు. యుద్ధం అక్కడితో ఆగుతుందా? విస్తరిస్తుందా? ఇది ప్రపంచం దేశాలను వేధిస్తున్న ప్రశ్న.

ఖమేనీ పూర్వికులు భారతీయులే

అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణిదాడులతో మరణించిన అయితుల్లా అలీఖమేని పూర్వికులు ఉత్తర ప్రదేశ్‌లోని బారాబంకీ జిల్లా, కింటూర్‌కు చెందిన వారు. సయ్యద్ అహ్మద్ మూసావి వంశీకులే అయితుల్లా రుహొల్లా ఖొమేనీ, అయితుల్లా అలీ ఖమేనీ. మూసావి 19 శతాబ్దంలో పర్షియాకు వలస పోయారు. బారాబంకీ షియా ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతం. ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు మొహిసినా కిద్వాయ్ కూడా ఇక్కడి వారే. కాబట్టి ఆధునిక ఇరాన్ దేశ వ్యవహారాలను తీర్చిదిద్దినవారు ఖొమేనీ, ఖమేనీలే. ఖొమేనీ 1979 విప్లవంలో కీలకంగా ఉన్నారు. ఆయన వారసత్వాన్ని ఖమేనీ కొనసాగించారు. ఇరాన్‌లో నెలకొని ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు అంతా ఆ దేశ అత్యున్నత నాయకునికి, భారతదేశానికి ఉన్న బంధం గురించి నెమరు వేసుకుంటున్నారు. కింటూర్ లక్నోకు సమీపంలోనే ఉంది. ఒకప్పుడు భారతీయ వారసత్వాన్ని చూపించి ఖొమేనీ ఆధిపత్యం మీద దెబ్బ కొడదామని ప్రత్యర్థులు ప్రయత్నించారు. ఆ క్రమంలో భారత ఏజెంట్ అన్న ముద్ర కూడా వేశారు. ప్రస్తుతం ఖమేనీ మృతికి లక్నో కూడా నిరసనలతో వేడిక్కినా, కింటూర్ మాత్రం ప్రశాంతంగానే ఉంది.

– జాగృతి డెస్క్

భూగోళం మీద హక్కులు లేని వర్గం

'హిం' అంటే అజ్ఞానం 'దు' అంటే ఖండించడం. వేదం బోధించినట్టు జ్ఞానం ఏ వైపు నుండి వచ్చినా స్వీకరించి అజ్ఞానాన్ని పోగొట్టుకొనే వాడే హిందువు.

ప్రపంచంలో అత్యంత పురాతన ధర్మాన్ని పాటిస్తున్న హిందువులున్న ఈ దేశంలో ఎందుకు ప్రతి విషయంలోనూ వారు అవహేళనలను ఎదుర్కోవాల్సి వస్తోంది? ఈ దేశంలో ఉన్నవి రెండే జాతులు. తమ జాతి హిందూజాతితో కలిసి ఉండే ప్రసక్తే లేదని వాళ్లు. వేరే దేశం సాధించుకున్న తరువాత మిగిలినది హిందూదేశంగా ఉండాల్సినప్పటికీ అలా ఎందుకు లేదో మరి!

'జై శ్రీరామ్' అంటే తప్పు. 'హరహర మహాదేవ' అంటే అపరాధం, దసరా, దీపావళి వంటి పండుగలు చేసుకున్నా ఆక్షేపణలు.

144 ఏళ్లకు ఓ సారి వచ్చే మహా పుష్కరాల్లో నదీస్నానం చేస్తే పాపం పోతుందా, జీదరికం పోతుందా అంటూ కొందరు, అది కుంభమేళా కాదు మృత్యుమేళా అని మరొకరు, మురికిపట్టిన నదీజలాలు శవాలతో నిండి ఉన్నాయని వేరొకరు! ఇలా ఎందుకు అనవసరంగా మాట్లాడుతుంటారో?

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 55 కోట్లకు పైగా జనులు 45 రోజుల్లో తమ నమ్మకంతో ఓ చోట చేరినందుకా? లేక వేల సంవత్సరాల క్రితమే గ్రహగతులను కచ్చితంగా లెక్కలు గట్టిన రుషుల, ఖగోళ శాస్త్రవేత్తల మేధస్సుకా? దేనిమీద చూపుతున్నారు వాళ్ల అక్కసు?

దళితులని ముద్ర వేసిన వారికి 1935 ప్రాంతంలో కేరళ దేవాలయాలలో దర్శనాలు ఏర్పాటు చేస్తే ఈ చర్య దరిమిలా హిందూస్థాన్ తమ మతవ్యాప్తికి తదుపరి అనుసరించాల్సిన వ్యూహాలను గురించి చర్చ చేయడానికే వాటికన్‌లో పోప్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటయింది.

ఇప్పుడు కూడా అదే తరహాలో కుప్పలుతెప్పలుగా బయట నుండి వస్తున్న డబ్బుతో ఈ దేశంలో మత మార్పిళ్లకు తెగబడుతున్న లెక్కలేనన్ని మూకలకు తమ పని కష్టతరం అవుతుందనా?

1606లో క్రైస్తవ మత ప్రచారానికి గోవా మీదుగా మదురై చేరిన రాబర్ట్ డి.నోబ్లి (ఇటలీ) గుండు చేసుకొని, కాషాయం కట్టి, జంధ్యం ధరించి తత్వబోధ స్వామిగా మారి తెలుగు తమిళభాషల్లో పురాణాలు చెబుతున్నట్టు నమ్మిస్తూ మధ్యలో క్రీస్తు గురించి ప్రచారం చేసినట్టుగా (విశ్వనాథ వారి "ఏకవీర"లో కూడా ఉన్న విషయం) ఇప్పుడు తాజాగా చర్చిల్లో తళతళలాడే ధ్వజస్తంభాలు కూడా ఏర్పాటు చేయడం చూస్తున్నాం.

హిందువుల్లో రాబర్ట్ నోబ్లి లాంటి వారు ఎందరో పుట్టుకొచ్చారు.

'రఘుపతి రాఘవ రాజారాం' పాటను తెలివిగా కలుషితం చేసిన ఒక పెద్ద మనిషి 'అహింసా పరమోధర్మః' అని బోధించాడు కానీ, మహాభారతంలోని ఆ శ్లోకంలోని రెండో భాగం 'ధర్మహింసా తదైవచ' (ధర్మ రక్షణకై చేసే హింస అహింస కన్నా ఎంతో శ్రేష్ఠం) గురించి చెప్పలేదు.

ఆ ప్రకారమే పాండవుల చేత యుద్ధం చేయించి అధర్మానికి పాల్పడిన వారిని అంతం చేయించిన కృష్ణుని పాత్ర గురించి ఈ కోణంలోఎందుకు చెప్పరు?

ఇదే తరహాలో పవిత్ర గాయత్రీ మంత్రాన్ని కూడా ఎడారి మతాలవారు తమకు అన్వయించుకొని మార్పులు చేస్తుంటారు. మన శ్లోకాలు వగైరాలకు కూడా వక్రభాష్యం చెబుతుంటారు ఈ అబ్రహామిక్ మతాల వాళ్లు. వేదాల్లో కూడా వారి మతాల గురించి చెప్పినట్టు వికృత భాష్యాలు వెలయిస్తారు.

హిందూవులమనుకునే స్వయం ప్రకటిత మేధావులు, మేధావులమని భుజకీర్తులు తగిలించుకున్న వారు చేస్తున్న విష ప్రచారాలు హిందువులను నిత్యం కలత పెడుతున్నాయి. హంపిలో గుళ్లు ధ్వంసం చేసుకొన్నది హిందువులేనని ఒక మేధావి ఉవాచ. భగవద్గీతలోని ఒక్క శ్లోకాన్ని మాత్రమే తీసుకొని ఎవరేమి చేసినా హిందువులు సంయమనం పాటించాలని వాగ్బాణాలు సంధించే ప్రొఫెసర్ మహాత్ముడు ఇంకొకరు.

భారతమాతను, సరస్వతీదేవిని నగ్నంగా చిత్రీకరించిన వారికి పద్మ పురస్కారాలు, రాజ్యసభ సభ్యత్వం కట్టబెట్టుతారు. చివరకు న్యాయవ్యవస్థ కూడా హిందువులకు బాధ కలిగే తీర్పులు ఇస్తూ ఉండడం శోచనీయం.

దీపావళి ముందు రోజున వందలాది పూజారులను చంపినవాడు, లెక్కలేనన్ని గుళ్లని ధ్వంసం చేసిన, చేయించినవారు, హిందూ రాజులను కుట్రలతో బంధించి చిత్రహింసలు పెట్టి చంపిన వారు మహా గొప్ప వ్యక్తులుగా డాక్టరేటు మహాత్ములు కీర్తిస్తుంటారు. దేవుడు, మతం వంటివి నమ్మని కమ్యూనిస్టు పక్షాలు హిందువుల సంస్కృతి సాంప్రదాయాల విషయంలో వివరీతంగా జోక్యం చేసుకుంటాయి.

ఒక్క శబరిమల గుడిలోకి ఆడవాళ్లకు ప్రవేశం లేకపోవడంతో స్త్రీలోకం ఎంతో కొల్పోతున్నట్టు వీరంగం చేశారు. కానీ ఆడవారిని ఇప్పటికీ అనుమతించని గ్రీసులోని మౌంట్ అతోస్ గురించి, ఇరాన్‌లో క్రీడామైదానాల గురించి నోరెత్తరు.

మూఢనమ్మకాల్ని ఖండించే జన విజ్ఞాన సంస్థ

లకు, నాస్తిక సంఘాలకు హిందువులే లక్ష్యం. ఇలాంటి వర్గాలు ఏ మాత్రం బలహీనపడకుండా నిరంతరం వెనుక ఉండి అన్ని విధాలుగా ప్రోత్సాహాలు అందిస్తున్న శక్తులెవరు?

ప్రపంచంలోనే అతి పురాతన వేదాలు పుట్టిన గడ్డ ఇది. సున్నతో సహా అంకెలను కనుగొన్న ప్రాంతం. విజ్ఞానశాస్త్రంలోని అన్నీ శాఖలకు జన్మ నిచ్చిన భూమి. రేఖాశాస్త్రంతో, గణిత సూత్రాలతో, గ్రహగతుల కచ్చితత్వంతో ఘనమైన గుళ్లు అబ్బుర పరచే శిల్పశాస్త్రంతో నిర్మించిన మేధావులు నడయాడిన చోటిది.

దాదాపు పదివేల సంవత్సరాల నాడే లోహ విజ్ఞానంతో ఇప్పటి దక్షిణభారతాన ఇనుమును కొన్ని చెట్లను కాల్చగా వచ్చిన బొగ్గును (కర్బనం) నానో టెక్నాలజీ ద్వారా సమ్మేళనం చేసి అత్యంత దృఢమైన wootz steel తయారు చేసిన విజ్ఞాన నేల ఇది.

పై తరహా ఉక్కు తయారీ విధానమే కాకుండా వేల టన్నుల బరువున్న శిలలను గోపురాలకు చేర్చి గుళ్లను నిర్మించిన కౌశలం, గాలిలోనే మూల విగ్రహాలను నిలిపి ఉంచడం, నాణ్యమైన అతి పలుచని వస్త్రాలను చేతులతో నేసిన ప్రావీణ్యత వంటివి ఎన్నెన్నో ఈ నాటి వైజ్ఞానిక జగత్తుకు కనీసం అంతు చిక్కడం లేదు.

అత్యంత పటిష్టమైన గురుకుల విద్యతో, నాగరికతతో బాటుగా ఎంతో సంపదలతో తులతూగిన హిందూ దేశంపై అనేకానేక జాతులు, దేశాలు నిరంతరం దాడి చేసి లెక్కకట్టలేనంత సంపదను దోచుకోవడమే కాకుండా వీలైనన్ని గుళ్లను నేలమట్టం చేశారు. అమూల్యమైన గ్రంథాలను నెలల తరబడి కాల్చి, ఎంతో విజ్ఞానాన్ని అగ్గిపాలు చేశారు.

ఎందరు ఎన్నిసార్లు దాడులకు పాల్పడి దాష్టి కాలకు తెగబడినా ఈ జాతి 'సర్వేజనాః సుఖినో భవంతు' అంటూ తాను నమ్మే వసుదైక కుటుంబ భావనతో అందర్నీ క్షమించి తన నేలపైనే చోటిచ్చి గౌరవించింది. ప్రపంచంలో ఏ దేశమూ ఆదరించని సమయంలో యూదులను అక్కున చేర్చుకొని గౌరవించింది. మన నుండి ఎంతో సాయం పొందిన బాంగ్లాదేశ్ వలె కాక ఏడు దశాబ్దాలుగా వారి వ్యతిరేకులకు మనం కొమ్ము కాసినా కానీ తమ రాజ్యాంగం పీఠికలో మన గురించి యూదులు గొప్పగా రాసుకున్నారు.

మన చరిత్ర పాఠాలలో ఊసు లేకుండా చేసినా అరబ్బీ, పర్షియన్, టర్కీ, చైనీయుల గ్రంథాల్లో విస్తృతంగా ప్రస్తావించిన ప్రపంచ విజేతలైన విక్రమాదిత్య, లలితాదిత్యలు ఏలిన దేశానికి మధ్యప్రాచ్య మతాల వలననే విజ్ఞానము, సంస్కృతి, నాగరికత అబ్బినాయనడం ఈ భూమి వయసు ఆరు వేల సంవత్సరాలే అని రాసుకున్న వారు చేసే వాదన ఎలావుందంటే బలవంతంగా స్వాధీనం చేసుకున్న రాజమహల్‌ను ప్రేమకానుకగా నమ్మిస్తున్నంత నిజం.

ఎందరు ఎన్నిసార్లు దాడులకు పాల్పడి దాష్టి కాలకు తెగబడినా ఈ జాతి 'సర్వే జనాః సుఖినో భవంతు' అంటూ తాను నమ్మే వసుదైక కుటుంబ భావనతో అందర్నీ క్షమించి తన నేలపైనే చోటిచ్చి గౌరవించింది. ప్రపంచంలో ఏ దేశమూ ఆదరించని సమయంలో యూదులను అక్కున చేర్చుకొని గౌరవించింది. మన నుండి ఎంతో సాయం పొందిన బాంగ్లాదేశ్ వలె కాక ఏడు దశాబ్దాలుగా వారి వ్యతిరేకులకు మనం కొమ్ము కాసినా కానీ తమ రాజ్యాంగం పీఠికలో మన గురించి యూదులు గొప్పగా రాసుకున్నారు.

వేదాల్లో కానీ, ఇతిహాసాల్లో కానీ లేని సతీసహగమనం (అపరాధ భావనతో ప్రాణాలు తీసుకున్న మాద్రి తప్పించి) ముస్లిం రాజులు హిందూ స్త్రీలను మూకుమ్మడిగా చెరుస్తుంటే విధిలేక తమకు తామే అగ్నికి ఆహుతి అయ్యారు కానీ వారిని ఎవరూ బలవంతంగా భర్తల చితిమంటల్లోకి నెట్టలేదు.

1795లో హెన్రీ థామస్ కోల్ బ్రూక్ రుగ్వేదం తర్జుమా చేసే క్రమంలో ఒక పదానికి తప్పు అర్థం రాయడంతో వచ్చిన పదం ఈ సతి.

నిజానికి ప్రపంచంలో ఏ మతమూ ఇవ్వని ఎంతో ఉన్నత స్థానం స్త్రీకి ఇచ్చింది సనాతన ధర్మం. ఏ కార్యము తలపెట్టాలన్నా ముందు ఆలోచన చేసి ప్రణాళిక వేయడానికి జ్ఞానం కావాలి. ఆ జ్ఞానమే సరస్వతి.

వేసుకున్న ప్రణాళిక అమలుకు డబ్బులు కావాలి. ఆవిడే లక్ష్మి. సక్రమంగా విజయవంతంగా పని పూర్తి చేయాలంటే శక్తి కావాలి. ఇదే ఆదిశక్తికి ప్రతీక. జ్ఞానానికి, సంపదకు శక్తికి ఇలా అన్నింటికీ స్త్రీనే అధిదేవతగా నిలిపారు.

మాక్స్‌ముల్లర్ అరకొర సంస్కృతం నేర్చి మిడిమిడి జ్ఞానంతో వేదాలను తర్జుమా చేశాక తన భార్యకు వ్రాసిన ఉత్తరంలో విశాల హిందూదేశంలో సనాతన ధర్మం కుప్పకూలే స్థితిలో ఉందని, ఆ శూన్యాన్ని భర్తీ చేయకపోతే అది క్రైస్తవం తప్పు అవుతుందని తన అసలు ఉద్దేశం వెల్లడి చేశాడు.

హేతుబద్ధత లేని తల తిక్క ఆర్యద్రావిడ సిద్ధాంతాన్ని తెచ్చి హిందువుల మధ్య పొరపొచ్చాలు సృష్టించారు.

1849లో ఫ్రాన్సిస్ ఎల్లిస్, ఏ డి కేంప్ బెల్ వ్రాసిన తెలుగు వ్యాకరణం పుస్తకం, 1856లో రాబర్ట్ కాల్డ్ వెల్ పుస్తకంలో భాషకు, కులానికి సంబంధం అంటగట్టారు. బ్రాహ్మణులే కానీ మిగతావారు ముఖ్యంగా తమిళులు సంస్కృతం మాట్లాడరని సెలవిచ్చారు. వారు ప్రత్యేకం అని కూడా నుడివారు. ఈ విషపు ప్రచారమే జస్టిస్ పార్టీకి, తరువాత బ్రాహ్మణులను,సంస్కృతాన్ని, సనాతన ధర్మాన్ని ద్వేషించే పార్టీలు పుట్టుకొచ్చాయి. కానీ తమిళ సాహిత్యం చాలా వరకు బ్రాహ్మణులే రాశారన్న దానికి మౌనం వహించారు. మొత్తం ఐరోపాతో సహా ప్రపంచంలోని ఎన్నో దేశాలను ఈ అబ్రహానిక్ మతాలు ఏభై,వందేళ్లలో పూర్తిగా తమ గుప్పిట్లోకి తెచ్చుకున్నాయి. దాదాపు పన్నెండు వందల ఏళ్లుగా అనేక విధాలుగా ప్రయత్నాలు చేసినా ఈ దేశంలోని హిందూధర్మాన్ని అంతం చేయలేకపోయినందుకు నిత్యము అవాకులు చెవాకులు పేలుతుంటారు.

హిందువుల ఓట్లతో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా

ఉన్న ఒక రాజకీయుడు 'ఇదేమి హిందూమతం' అంటాడు. ఇంట్లో అందరూ సంస్కృత పేర్లే పెట్టుకుని అధికార మదంతో సనాతన ధర్మాన్ని నిర్మూలన చేస్తామంటారు మరో మత కార్యక్రమంలో మాట్లాడుతూ! సాధువులు,సన్యాసులు హిందువులు కారని మరొక నేత ఉవాచ.

అవకాశం వస్తే పది నిముషాల్లో హిందువులను చంపేస్తామని మరొకడు బహిరంగంగా సవాలు చేస్తాడు. వీటిని మాత్రం ఏమాత్రం పట్టించుకోని అత్యున్నత న్యాయస్థానం ఎక్కడో ఏ మూలో హిందువు ఏదో అనేశాడని స్వయం ప్రేరిత వాజ్యం నమోదు చేసి విచారణ చేస్తుంటుంది.

అనేక దాడుల తరువాత పునర్నిర్మించిన సోమనాథ దేవాలయ ప్రారంభోత్సవానికి పోకుండా అందర్నీ కట్టడి చేసినా కూడా రాష్ట్రపతి హోదాలో హాజరైన మన మొదటి రాష్ట్రపతి మరణించిన వేళ అంత్య క్రియలకు తానూ హాజరు కాకుండా అప్పటి రాష్ట్రపతిని కూడా పోకుండా చేసిన ప్రధాని ఏలిన దేశం ఇది.

ఎవరి భయంతో తాము హిందూదేశానికి స్వతంత్రం ఇచ్చామో స్వయంగా నాటి బ్రిటిష్ ప్రధాని చెప్పినా అతని ఊసు లేని చరిత్ర రాయించారు. అంతేకాక అతను ఏర్పాటు చేసిన విప్లవసైన్యాన్ని వెంటాడి రూపు మాపారు.

సెక్యులరిజం అంటే అల్పసంఖ్యాక మతాల వారు హిందువులను ఏమైనా చేయవచ్చు/అనవచ్చు కానీ హిందువు ఎవరేమన్నా ఏంచేసినా నోరెత్త కూడదనే భావనను పెంచి పోషించారు.

ముస్లిములు తరిమేసిన హిందువులు, మళ్లీ దయతలచి తరిమేసిన వాళ్లే ఆహ్వానించి, రాష్ట్రంలో ఉండమంటేనే రావాలన్న 1924లో చెప్పిన వ్యక్తి తాలూకు భావజాలానికి వారసులైన ఒక రాజకీయ పక్షం ఆస్తులను,ఆడవారిని దోచుకొని కట్టుబట్టలతో తరిమేస్తే స్వదేశంలోనే కాందిశీకులైన కశ్మీరీ పండితుల విషయంలో మౌనం వహిస్తారు.

అదే రాజకీయ పక్షం హిందువుల ఆలయాలను ఆలయ భూములను ఆక్రమించిన సంభాల్ ప్రాంతంలో ముస్లిములను పరామర్శించడానికి మందీ మార్బలంతో బయలుదేరుతారు.

1975లో మొత్తం మంత్రివర్గంలో ఏకైక 'మగవాడు'గా ముద్రపడిన మనిషి తన ప్రయోజనాల కోసం దేశాన్ని అత్యవసర పరిస్థితుల్లోకి నెట్టేసి గుట్టు చప్పుడు కాకుండా సెక్యులరిజం, సోషలిస్టు పదాలు రాజ్యాంగ పీఠికలోకి చొప్పించారు.

ఐరోపా దేశాల్లో 800 ఏళ్లనాడు చర్చికి, రాజుకు మధ్య అనేక విధాలుగా ఘర్షణలు చోటు చేసుకుంటే చాలా సంప్రదింపుల తరువాత ఏర్పడ్డ ఒడంబడిక పేరే 'సెక్యులరిజం'. అప్పుడే క్రైస్తవం కేథలిక్కులుగా, ప్రొటెస్టెంట్లుగా కూడా విడిపోయింది.

దీని ప్రకారం రాజు లేక దేశాధినేత తప్పకుండా క్రైస్తవుడు అయినప్పుడు, అతడు కేథలిక్ అయినా ప్రొటెస్టంటు అయినా అందర్నీ గౌరవిస్తూ రెండు శాఖలకు సమానదూరంలో ఉండాలని నిర్దేశించిందే ఇది. ఇది కేవలం క్రైస్తవ దేశాలకు, సంఘాలకు మాత్రమే సంబంధించిన వ్యవహారం.

ఇలాంటి పదాన్ని సమూలంగా అర్థం మార్చి మన దేశానికి దిగుమతి చేసి హిందువులపై రుద్దారు. చావు మంచంపై ఉన్న వ్యక్తినీ మతం మారమని ఒత్తిడి చేసే మూకలు విదేశాల్లో ఎవరూ బలవంతం చేయకున్నా లెక్కలేనంత మంది హిందూధర్మం వైపు అడుగులు వేస్తున్నారు.

మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఒరిస్సాలోని మంగ్లాదేవి ఆలయానికి వస్తుంటారు. మార్క్ జాకర్ బర్గ్ (మెటా సంస్థ) ఉత్తరాఖండ్‌లోని కరోలీబాబా భక్తుడు. హాలివుడ్ నటి ఎంజిలినా జోలి విష్ణుభక్తురాలు. క్రికెటర్ డేవిడ్ వార్నర్ రాముడే తన దేవుడని అంటారు. ఆపిల్ సంస్థ టిమ్ కుక్ కు గణపతి అంటే ఎంతో ఇష్టం. తన ఇంట్లో, కార్యాలయంలో ప్రతి చోటా గణపతి ప్రతిమలు ఉంచాడు.

ఇలా ప్రపంచంలో చాలా దేశాల్లో సామాన్యులు సైతం సనాతనధర్మం వైపు వస్తుంటే ఈ దేశంలోని వారు ఆ విషయాల గురించి మీడియాలో రాదు.

దేశంలోని అన్ని వ్యవస్థలు, రాజ్యాంగము లోని 25 నుండి 30వ అధికరణాలతో సహా హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా భావిస్తుండడం విచారకరం. పైగా 1991సం. ప్రార్థనా స్థలాల యథాస్థితి చట్టం తెచ్చి ఆక్రమణలోని మన గుడుల కోసం న్యాయస్థానం మెట్లు కూడా ఎక్కకూడ దంటారు.

అన్ని మత విషయాలకు సమాన దూరం పాటిస్తే హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం మాత్రమే ఎందుకు? ఇప్పుడు అందులో హిందూ పదం కూడా తొలగించారు. అసలు కేవలం హిందూ గుడుల ఆస్తులు, సంపదలు, కానుకలపైనే ప్రభుత్వాలు ఎందుకు అజమాయిషీ చేస్తుంటాయి. దర్శనానికి రకరకాల పేర్లతో డబ్బులు వసూలు చేయడం ఏమిటి? ఆలయాల ఆదాయం కేవలం హిందూ గుళ్లకి, సమాజానికి మాత్రమే ఖర్చు చేయటం లేదు ఎందుకు?

1935లో బ్రిటన్ పార్లమెంటు పంపిన భారత ప్రభుత్వ చట్టం అతి చెత్త అన్నవారే దాని నుండే సింహభాగం భారత రాజ్యాంగంలోకి తీసుకోవడం ఎందుకు జరిగింది?

26 మంది ఆర్చ్ బిషప్పులకు అక్కడ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో స్థానం కల్పించినప్పుడు ఇక్కడ ఎందుకు అత్యధిక హిందువుల సమాజానికి ఆ అవకాశం ఇవ్వలేదు?

హిందూ దళితులకు మాత్రమే కల్పించిన రిజర్వేషన్లు మతం మారిన ఎందరో దశాబ్దాలుగా అనుభవించడం ఏమిటి? హిందువుల్లోని కులవ్యవస్థ గురించి మాట్లాడుతారు గానీ ఇతర మతాల్లోని భేదాల గురించి మాట్లాడరు ఎందుకు?

అన్ని మతాలవారు వారి మతబోధనలతో పాఠశాలలు నిర్వహించుకోవచ్చు గానీ హిందువులకు ఆ అవకాశం లేదెందుకు?

మన దేశంకు స్వరాజ్యం వచ్చిందేమో కానీ దేశంలోని హిందువులకు స్వాతంత్ర్యం రాలేదు. ఇంకా ఎంతకాలం ఈ మానసిక బానిసత్వపు సంకెళ్లు?

గడ్డం దేవీప్రసాద్
8971830473

జెన్ జెడ్ భజన్

దేశరాజధానిలో ఒకానొక శనివారం సాయంత్రం. ఆ ప్రాంగణంలోని దీపాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. అదే సమయంలో అక్కడి వాయిద్యాల హోరు వాతావరణానికి తగ్గట్టుగా ఉంది. గుమిగూడిన వందలాది యువగళాలు ముక్తకంఠంతో ఆలపిస్తున్నాయి. వారి కరకమలాలు గీతానికి తగ్గట్టుగా ఏకమవుతూ అక్కడి కార్యక్రమానికి మరింత శోభను తీసుకొనివస్తున్నాయి. అలాగని అదేదో పబ్ లేదా క్లబ్ అనుకుంటే పొరపడినట్టే. ఎందుకంటే బార్ కౌంటర్ మచ్చుకైనా కనిపించడంలేదు. బల్ల మీద వరుసకట్టే షాట్‌లు(ఉగ్గు గిన్నెడుకు కొంచెం ఎక్కువ పరిమాణంలో కిక్కు ఎక్కించే ఖరీదైన మద్యాన్ని నింపుకొని ఉన్న చిన్న చిన్న గాజు గ్లాసులను షాట్‌లు అని అంటారు)లేనే లేవు. ఉరకలు వేసే యువరక్తంలో మరింత జోష్‌ను నింపే డిస్కోజాకీ-డీజే లేడు. చెవులకు చిల్లులు పడేలా డీజే పెట్టే డ్యాన్స్ పాటల చప్పుడు అసలే లేదు. బదులుగా సంగీత కచేరి స్థాయిలో ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ బీట్‌లు, దేదీప్యమానమైన వెలుగులు, మ్యూజిక్ ఫెస్టివల్స్‌కు పరిమితమయ్యే సమష్టి ఉత్సాహంతో కూడుకున్న ఆధ్యాత్మిక భజనలతో ఆ ప్రాంగణం పవిత్రతను సంతరించుకుంది. అక్కడున్న వారి చేతుల్లోని మొబైల్ ఫోన్లు వాటిల్లోని టార్చ్ వెలుగులతో ఇలవేలుపునకు సామూహిక హారతి ఇస్తున్నట్టుగా దర్శనమిచ్చాయి. అదే సమయంలో ఆధ్యాత్మిక రసానుభూతిలో తేలియాడుతున్నట్టుగా యువతీయువకుల కన్నులు అరమోడ్పులయ్యాయి. నమస్కార భంగిమలో జోడించిన హస్తాలు నిలువు నమస్కారం పెడుతున్నట్టుగా గాల్లోకి లేచాయి. చూడ్డానికి అచ్చం ఒక రేవ్ పార్టీలాగా ఉన్నప్పటికీ సత్సంగం భావనను అది కలిగిస్తోంది.

దీనికే భజన్ క్లబ్బింగ్ అని నామకరణం చేశారు. భారతదేశమంతటా అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సరికొత్త సాంస్కృతిక ధోరణికి ఇది అద్దం పడుతోంది. దేవాలయాలకు మాత్రమే పరిమితమైన భజన్ సంస్కృతి క్లబ్ తరహా సెట్టింగుల్లోకి రంగ ప్రవేశం చేసింది. తద్వారా విశ్వాసాన్ని మోడర్న్ నైట్ లైఫ్ ఎనర్జీ తోటి, జిలుగువెలుగు సౌందర్యాల తోటి మేళవించింది. ఇది ఇటీవల కాలం వరకు ఇన్‌స్టాగ్రామ్ చోదక జెన్ జెడ్ ఉద్యమంగా ఉండేది. ఎప్పుడైతే ప్రధాన నరేంద్ర మోదీ తన మాసాంతపు రేడియో కార్యక్రమం మన్‌కీ బాత్‌లో ఈ సామూహిక కార్యక్రమాలను "అంతర్జాతీయ సంగీత కచేరీలకు ఏ మాత్రం తీసిపోవు" అని అన్నారో ఒక్కసారిగా ఇవి యావత్ దేశం దృష్టిలో పడ్డాయి. ప్రధాని ప్రస్తావనతో వీటికి ఎక్కడలేని గుర్తింపు వచ్చింది. అదే సమయంలో అనాదికాలపు భజన సంస్కృతికి అనూహ్యమైన కుదుపు వచ్చింది. నిన్నామొన్నటి దాకా సంప్రదాయబద్ధంగా, దేవాలయ ప్రాంగణాలకు, మహా అయితే భక్తులతో కూడిన కొన్ని సమూహాలకు మాత్రమే పరిమితమై, ఎలాంటి హంగూ, ఆర్భాటమూ లేకుండా జరిగే భజన కార్యక్రమం నేడు కొత్త పోకడలు పోతోంది. సాంస్కృతిక వ్యాఖ్యాతలు, బ్రాండ్‌లను సంతరించుకొని సామాన్యుల నుంచి ప్రభుత్వ విధానరూపకర్తల వరకు అందరూ అబ్బుర పడి చూసేలా తయారైంది. అయితే ఈ భజన్ క్లబ్బింగ్ అనతికాలంలోనే కాలప్రవాహంలో కను మరుగైపోయేదేనా? అనే ప్రశ్నకు తావులేదనే చెప్పాలి. ఎందుకంటే అది ఆధ్యాత్మికత, సామూహికత వేదుకలకు యువ భారతీయులు చెబుతున్న సరికొత్త భాష్యానికి తనంతట తానుగా ఓ నిదర్శనమైంది.

మద్యం, హ్యాంగోవర్లు లేని క్లబ్

భజన్ క్లబ్బింగ్ భారతీయ పట్టణాలు, నగరాలకు చెందిన నైట్ లైఫ్ వాతావరణంలో అరుదైన ఎలాంటి మత్తులేని ఆధ్యాత్మిక గాఢతను అందిస్తోంది. శారీరక, మానసిక ఆరోగ్యం, సంయమనం, నిగ్రహం పట్ల నానాటికి అవగాహన పెంచుకుంటూ పోతున్న నేటి నవతరానికి మద్యం ఆధారిత సామూహిక కార్యక్రమాలకు పూర్తిగా విరుద్ధమైన, ఒక మంచి ప్రత్యామ్నాయంగా భజన్ క్లబ్బింగ్ ఆదరణ పొందుతున్నది. ఇదే విషయంపై ఈస్‌మైట్రిప్ సీఈఓ, కో-ఫౌండర్ రికాంత్ పిట్టీ మాట్లాడుతూ మద్యంతో కూడిన నైట్ లైఫ్ వల్ల కలిగే అనర్థాలు మన జెన్ జెడ్‌కు బాగా తెలుసు. అందుకునే ఎలాంటి అనర్థాలు లేకుండా అంతులేని ఉత్సాహాన్ని కలిగించే సామాజిక, సామూహిక అనుభవాలు పొందడానికి మొగ్గు చూపుతున్నారు అని తెలిపారు. ప్రధాన జనజీవన స్రవంతి నైట్ లైఫ్ సృష్టించే హెచ్చుస్థాయిలో సంగీతం, ఆకర్షణీయమైన వెలుతురు, కిటకిటలాడిపోయే

వేదికలు లాంటి వాతావరణాన్ని భజన్ క్లబ్బింగ్, ఆధ్యాత్మిక సంగీత కచేరీల్లోనూ చూడవచ్చు. కాకపోతే భజన్ క్లబ్బింగ్, ఆధ్యాత్మిక సంగీత కచేరీల్లో పాల్గొనేవారు పూర్తి స్పృహలో ఉంటారు. ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తుంటారు అని చెప్పారు.

వీటిలో పాల్గొంటున్న వారిలో అత్యధికులు ఈ కార్యక్రమాలు తమను పలాయనవాదంలోకి నెట్టివేయడానికి బదులుగా భావోద్వేగపరంగా తమను ఉన్నతస్థాయికి చేరుస్తున్నాయని చెబుతున్నారు. సంగీతం ప్రధాన ఉత్ప్రేరకంగా పనిచేసే చోటులో భాగం కావడం అనవసర విషయాలకు తావు లేకుండా చేస్తుంది. ఇక్కడ మద్యం తీసుకోవాలనే సామాజిక ఒత్తిడి మచ్చుకైనా కనిపించదు. సమ్మిళితత్వం అనే భావనకు పెద్ద పీట వేస్తుంది అని పిట్టీ తెలిపారు. అలా ఎలాంటి ఒత్తిడి లేకుండా పాల్గొనేవారిలో అనేక మందికి ప్రశాంతత మేళవించిన వేడుక ఆకట్టుకుంటుంది. పదార్థాల (మద్యం, మాదక ద్రవ్యాలు వంటివి)ను తోసిరాజన్నట్టుగా సమష్టి భాగస్వామ్యంతోనూ, సంగీతం నుంచి పుట్టుకొచ్చే లయతోనూ ఎక్కడ లేని శక్తి వారిని ఆవహిస్తుంది. నైట్ అవుట్ థ్రిల్‌ను త్యాగం చేసే పని లేదు, వ్యక్తి బాగోగులకు విలువ ఉంటుంది, సదుద్దేశంతో కూడుకున్న సామాజిక సమూహాలతో చేరడం ద్వారా పొందుతున్న ఈ తరహా అనుభవాల కోసం జెన్ జెడ్ అత్యధికంగా ప్రాధాన్యం ఇస్తున్నారు. అదే ప్రస్తుతం చోటు చేసుకున్న ఈ పరివర్తన ప్రతిబింబిస్తోంది అని చెప్పారు.

కొత్త విశ్వాసం కాదు

ఈ ఫార్మాట్ సమకాలీనంగా అనిపించినప్పటికీ, దీనిని పూర్తిగా కొత్తదిగా భావించవద్దని సాంస్కృతిక నిపుణులు సూచించారు. "సత్సంగం, కీర్తనల సమకాలీన పునఃవ్యక్తీకరణగా దీనిని బాగా అర్థం చేసుకోవచ్చు" అని బ్రైట్ యాంగిల్స్ కన్సల్టింగ్ ఎల్ఎల్‌పీ బ్రాండ్ కన్సల్టెంట్, మేనేజింగ్ పార్టనర్ నిషా సంపత్ తెలిపారు. "చారిత్రాత్మకంగా, ఈ



ఫార్మాట్‌లు ఎల్లప్పుడూ భాగస్వామ్య ఆధ్యాత్మిక శక్తి ద్వారా సమూహాలను సృష్టించాయి. యువతకు చోటు కల్పించాయి" అని ఆమె చెప్పారు. మారిందల్లా ఆధునిక సౌండ్ సిస్టమ్స్, లైటింగ్ డిజైన్, జోరు, భారీ పరిమాణంతో కూడుకున్న వేదిక. "విశ్వాసం నుండి వైదొలగకుండా, ఆధునిక సంగీతం, సామూహిక తీవ్రతతో సంప్రదాయాన్ని రీమిక్స్ చేయడాన్ని మనం చూస్తున్నాము" అని తెలిపారు. భజన్ క్లబ్బింగ్ అనేది నేడు యువ భారతీయులు ఆధ్యాత్మికతతో మమేకమైన తీరును వ్యక్తీకరిస్తుందని చెప్పారు.

మహాశివరాత్రి వేడుకలు, ఇస్కాన్ సమూహాలు, పుణ్యక్షేత్రాలకు కూడా అంతే భారీ సంఖ్యలో యువతీయువకులు వస్తున్నారని తెలిపారు. "యువతీ యువకులు అనిశ్చిత సమయాల్లో ఒత్తిడికి గురవుతూ స్వీయ అస్తిత్వం కోసం అలమటించిపోతుంటారు. సరిగ్గా అలాంటప్పుడే ఆధ్యాత్మికత అనేది వారికి సర్వరోగ నివారిణిగా పనిచేస్తుంది" అని నిషా సంపత్ చెప్పారు.

ఆ కోణంలో, భజన్ క్లబ్బింగ్ అంటే కొత్త నమ్మక వ్యవస్థలను కనిపెట్టడం గురించి కాదు. పాత వాటికి సమకాలీన భాషలను కనుగొనడం గురించి.

ఆలయ ప్రాంగణాల నుండి
మెట్రో నగరాల వరకు

భౌగోళికంగా, ఈ భజన్ క్లబ్బింగ్ ఉద్యమం మెట్రో నగరాలకూ, ఆధ్యాత్మిక కేంద్రాలకూ ఒకే విధంగా విస్తరిస్తోంది. దీనికి బెంగళూరు, ముంబై, ఢిల్లీ, పూణే వంటి నగరాలు హాట్‌స్పాట్‌లుగా మారాయి. పాప్-అప్ హాళ్లు, ఆడిటోరియంలు, కేఫ్‌లు, సాంస్కృతిక కేంద్రాలు ఉత్సాహభరితమైన ఆధ్యాత్మిక సమావేశాలను నిర్వహిస్తున్నాయి. ముంబై, ఢిల్లీలోని ఇస్కాన్ మందిరాలు కూడా సాయంత్రం భజనలకు మొగ్గు చూపుతున్నాయి. ఇవి గంభీరంగా కాకుండా ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా ఉంటున్నాయి.

అప్పుడప్పుడు, పుణ్యక్షేత్రాలు, వారసత్వ ప్రదేశాలు పండుగ తరహా భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తుంటాయి. సుదూర ప్రాంతాల నుంచి ఇలాంటి వాటికి హాజరయ్యేవారు తీర్థయాత్ర చేసిన అద్భుతమైన అనుభవాన్ని మూటగట్టుకొని స్వస్థలాలకు తిరిగి వెళుతుంటారని నిర్వాహకులు తెలిపారు. ఇలా వచ్చేవారిలో యువతీయువకులు అత్యధికంగా ఉండటం గమనార్హం. వారణాసి, హరిద్వార్ , అమృత్‌సర్ వంటి ప్రముఖ దేవాలయ నగరాలను యువత పెద్ద ఎత్తున సందర్శిస్తోంది. వారు చేపట్టే ఈ తీర్థయాత్రలు వారికి ఆధ్యాత్మిక శక్తితో కూడిన అనుభవాలను అందిస్తాయి అని చెప్పారు.

చాప కింద నీరులాగా చడీచప్పుడూ లేకుండా వస్తున్న ఈ మార్పు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని

పునర్నిర్మిస్తోంది. ముఖ్యంగా సాంప్రదాయ తీర్థయాత్ర సీజన్లకు మించి, హోమ్‌స్టేలు, స్థానిక రవాణా, గైడ్‌లు, ఆతిథ్య సేవలకు డిమాండ్ పెరుగుతోంది. ఒకప్పుడు సంప్రదాయం, భక్తి, దైవ దర్శనం గురించి మాత్రమే యువభారతీయులకు పట్టింపు ఉండేది. ఇప్పుడు వాటికి తోడు ఆధ్యాత్మిక సంగీతం, సామూహిక చేతనత్వం ద్వారా పొందిన అనుభవాలను శాశ్వతంగా పదిలపరుచుకునే ధోరణి పెరిగిపోయిందని సాంస్కృతిక నిపుణులు తెలిపారు.

సనాతన భక్తితో సాంస్కృతిక అనుభూతి

సనాతన జర్నీ వ్యవస్థాపకుడు నికుంజ్ గుప్తా వంటి భజన్ క్లబ్బింగ్ నిర్వాహకులకు వారు చేస్తున్న పని పట్ల స్పష్టత ఉంది. అదేమిటంటే ఎంతో ఆసక్తితో వస్తున్న జెన్‌జెడ్‌లో ఆధ్యాత్మికతను పాదుగొల్పాలే తప్ప దానిని నీరుగార్చకూడదు అని. ''ప్రజలను ఆధ్యాత్మికత వైపు మళ్లించడం లక్ష్యంగా మేము సనాతన జర్నీని ప్రారంభించాము. భారతదేశంలోనే అతిపెద్ద భజన్ క్లబ్బింగ్ ఈవెంట్‌ను ఢిల్లీలో నిర్వహించడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము" అని చెప్పారు. ఇది సామూహికంగా పంచుకునే అనుభవాలతో సనాతన భక్తిని సాంస్కృతిక అనుభూతిగా మిగుల్చుకోవడం తప్ప మరొకటి కాదు అని తెలిపారు. భజన్ క్లబ్బింగ్ యువతకు మాత్రమే పరిమితమై ఉంటుందని తాము అనుకోవడం లేదని ఆయన చెప్పారు."ఈ ధోరణి పట్ల యువత మాత్రమే కాకుండా, కుటుంబాలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజల స్పందన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని ఆయన చెప్పారు. "వారు ఇక్కడ నిజమైన భాగస్వామ్యాలలో యోగ్యతను చూస్తారు. విలువలతో నడిచే తరంతో నిజమైన విధేయతను, సంబంధాలను ఏర్పరచుకోవడానికి సహాయపడతారు" అని భజన్ క్లబ్బింగ్‌లో వయోవృద్ధుల భాగస్వామ్యాన్ని గురించి గుప్తా అభిప్రాయపడ్డారు.

అయినప్పటికీ, ఇతర కార్యక్రమాల తరహాలో

భజన్ క్లబ్బింగ్‌కు యువతను ఆకర్షించడంలో ప్రచారంలో ఆర్భాటాలు, పైపై మెరుగులు, ఆడంబరాలు పనిచేయవని నిర్వాహకులకు బాగా తెలుసు. కార్యక్రమాన్ని నిర్వహించే వేదిక, అందుకు అనువైన వాతావరణం మాత్రమే నవతరాన్ని రప్పిస్తుందని సంగతి వారికి అవగతమే. ఎందుకంటే సంగీతానికి ఎల్లలు లేవు అన్న మాట నిజమే కానీ భక్తి, ఆధ్యాత్మికత, సనాతనధర్మం అనేవి ప్రతీ భారతీయుడిలోనూ తరతరాలుగా పాదుకుపోయిన వెలకట్టలేని నిధులు. ఆ భావన నిగూఢమైనది. అంతర్గతంగా గూడుకట్టుకున్నది. అచంచలమైనది. సొంతంగా అనుభవిస్తే తప్ప అర్థం కానిది. పరాయి వారికి అంతుపట్టనిది. పాశ్చాత్య సంగీత కచేరిల తరహాలో ఇష్టానుసారం భజన్ క్లబ్బింగ్ నిర్వహించాలనుకుంటే ఆ ప్రయత్నం వికటిస్తుంది. మొదటికే మోసం వస్తుంది. అందుకనే భజన్ క్లబ్బింగ్ నిర్వాహకులు అత్యంత అప్రమత్తంగా ఉంటారని నికుంజ్ గుప్తా తెలిపారు.

బెల్లం చుట్టూ ఈగల్లా బ్రాండ్లు

భజన్ క్లబ్బులు పెరుగుతున్న కొద్దీ బ్రాండ్లు, ముఖ్యంగా జీవనశైలి, ఆరోగ్యం, ఆధ్యాత్మికత రంగాలకు చెందిన బ్రాండ్ల దృష్టిని ఆకర్షించడం ప్రారంభించాయి. కానీ ఇది అనుకున్నదే తడవుగా, ఆరుగాలం శ్రమిస్తే లాభాల పంట పండించే సగటు వ్యాపార ఫలసాయం కాదు. "భారతదేశం అత్యంత ధర్మబద్ధమైనది. అయినప్పటికీ ధార్మికత, ఆధ్యాత్మికతతో ముడిపడి ఉన్న మార్కెటింగ్ కత్తి మీద సాము చేయడంతో సమానంగా ఉంటుంది" అని బ్రైట్ యాంగిల్స్ కన్సల్టింగ్ ఎల్ఎల్పీ బ్రాండ్ కన్సల్టెంట్, మేనేజింగ్ పార్టనర్ నిషా సంపత్ అభిప్రాయపడ్డారు.

"ఆధ్యాత్మిక వ్యక్తీకరణను నేరుగా డబ్బు ఆర్జించడానికి లేదా తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించే బ్రాండ్లు అవకాశవాదంగా కనిపించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా యువత ఈ వైఖరిని సమీపకాలంలోనే నిలదీసే ప్రమాదం ఉంది" అని ఆమె హెచ్చరించారు.

నమ్మకాలు, విశ్వాసాలకు ఎలాంటి విఘాతం కలిగించనంత కాలం భజన్ క్లబ్బింగ్‌లో అవకాశాలకు కొదవలేదని అన్నారు. "మెరుగైన ప్రదేశాలు, సురక్షితమైన అర్ధరాత్రి రవాణా, దుస్తులు, ఆహారం, మద్యం లేని పానీయాలు ఇలా ఇన్ని విధాలుగా ఉపాధి, వ్యాపార అవకాశాలను అందుకోవచ్చు" అని అభిప్రాయపడ్డారు.

దీనిని ఒక సాంస్కృతిక పునఃస్థాపనగా మైసూర్ డీప్ పెర్ఫ్యూమరీ హౌస్ అండ్ జెడ్ బ్లాక్ డైరెక్టర్ అంకిత్ అగర్వాల్ వర్ణించారు. "యువ భారతీయులు మితిమీరిన వాటి కంటే బుద్ధిపూర్వకమైన, విలువ-ఆధారిత అనుభవాలను కోరుకుంటున్న వైనాన్ని ఈ మార్పు ప్రతిబింబిస్తుంది" అని ఆయన చెప్పారు. "ఆధ్యాత్మికత ఇకపై ఏకాంతమైనది లేదా గంభీరమైనది కాదు. అది సామాజికమైనది. భక్తిభావనను వ్యక్తీకరించాలనే ఆకాంక్షతో కూడుకున్నది" అని అన్నారు. భజన్ క్లబ్బింగ్ అనేది ఆధ్యాత్మికతతో కూడిన జీవనశైలి పెరుగుదలను సూచిస్తుందని అగర్వాల్ అభిప్రాయపడ్డారు.

ప్రజా సంబంధాల్లో దశబ్దాల అనుభవం ఉన్న సంస్థలు సైతం భజన్ క్లబ్బింగ్ రంగంలోకి ఎంతో సంయమనం పాటిస్తూ ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇదే విషయమై అవియన్ వీ సంస్థకు చెందిన పీఆర్(నార్త్) అకౌంట్ డైరెక్టర్ తనూ గుప్తా మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయల ఖర్చు పెట్టగలిగే శక్తి ఉన్న జెన్ జెడ్‌ను సొమ్ము చేసుకోవడానికి అనేక సంస్థలు పోటీ పడుతున్నాయి. కొత్తగా వచ్చిన భజన్ క్లబ్బింగ్ బంగారు గుడ్లు పెట్టే బాతు అని జీవనశైలి, వెల్ నెస్ రంగాల్లోని అనుభవజ్ఞులైన వారికి తెలుసు. అందుకే ఆరాటపడిపోయి బంగారు బాతును కోసేసి తర్వాత బాధపడకుండా అది పెట్టే గుడ్ల కోసం ఎంతో ఓపిగ్గా వేచి ఉన్నారు అని తెలిపారు.

క్షేత్ర స్థాయి కార్యకలాపాలతోనూ, ఒకరు కంటే ఎక్కువ మంది సృజనాత్మక వ్యక్తులు రచించిన, స్వరపరిచిన భజనలతోనూ రానున్న భజన్ క్లబ్బింగ్ ఈవెంట్‌లలో భాగస్వామి కావడానికి అవియన్ వీ సంస్థ సర్వం సిద్ధం చేసుకుంటోంది.

"ఇక్కడ పాల్గొనేవారి భావోద్వేగం పట్ల విధేయతను (నిర్వాహకులు) కలిగి ఉండాలి. వారిలో వెల్లువెత్తుతున్న ఉత్సాహానికి విలువ ఇవ్వాలి. ముఖ్యంగా ఆధ్యాత్మికతలో పవిత్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలి. అంతే తప్ప భజన్ క్లబ్బింగ్‌ను నిర్వహించడమనేది పుణ్య క్షేత్రాల ఫొటోల మీద కంపెనీ బ్రాండ్ లోగోలను ముద్రించడం అంత సులభం కాదనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనంలోకి తీసుకుంటూ ఉండాలి" అని గుప్తా స్పష్టం చేశారు.

ప్రస్తుతానికి, చాలావరకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు భజన్ క్లబ్బింగ్ ను అంచనా వేసే పనిలో ఉన్నాయి. ఈ అంచనాల్లో అనేక ప్రశ్నలకు సమాధానాలు వెదుక్కుంటున్నాయి. వీటిలో లాభాలు ఏ మాత్రం వస్తాయి అనే ప్రశ్నల కంటే సంస్కృతి, భావోద్వేగాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడమే కీలకంగా మారింది. భజన్ క్లబ్బింగ్‌లో ఎవరు పాల్గొంటున్నారు? ఏ రకమైన భావోద్వేగాలను కోరుకుంటున్నారు? ఈ ఈవెంట్లకు యువత పదేపదే హాజరుకావడంలో ఏది ప్రేరేపిస్తుంది? అనే ప్రశ్నలు ప్రస్తుతానికి ప్రధానంగా ఉన్నాయి.

మోదీ మాటే ఇంధనం

భజన్ క్లబ్బింగ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదించడం ఈ ధోరణి పట్ల ప్రజల్లో అవగాహనను నిస్సందేహంగా పెంచింది. అదే సమయంలో భజన్ క్లబ్బింగ్ వృద్ధి చెందుతున్న కొద్దీ దాని మూలసూత్రాన్ని నిలుపుకోగలదా? దాని పట్ల నానాటికి పెరుగుతున్న ప్రజాదరణ ఆధ్యాత్మికతను పలచన చేస్తుందా? ఆధ్యాత్మిక వ్యక్తీకరణకు సంబంధించిన ప్రత్యామ్నాయ రూపాలను సాధారణీకరించడంలో సహాయపడుతుందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అయితే జెన్ జెడ్‌కు సంబంధించినంత వరకు ఈ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు రాజకీయాలు లేదా బ్రాండింగ్‌లో కన్నా కూడా భజన్ క్లబ్బింగ్ నిర్వహించే చోటు, అక్కడ వారు పొందుతున్న అనుభూతిలోనే దొరుకుతున్నాయి.

ఆందోళన, పరిష్కారాల కోసం ఒత్తిడి, పనితీరుపై రేటింగ్ ద్వారా నడుస్తున్న ప్రపంచంలో, ఎలాంటి కల్లాకపటం లేని, మతిని చిత్తుచేసే మత్తు లేని మనస్ఫూర్తితో కూడుకున్న ఆధ్యాత్మిక వేదుకగా నవతరానికి భజన్ క్లబ్బింగ్ చేరువ అవుతోంది. ఇక్కడ హంగూ ఆర్భాటం అనేది మచ్చుకైనా కనిపించదు. కనిపించేదల్లా అచంచలమైన భారతీయ విశ్వాసం పట్ల నిజాయతీతో కూడుకున్న నివేదన.

భజనలో చివరి పాదం ముగిసిపోయి, లైట్లు మెల్లగా ఆరిపోతున్నప్పుడు, అప్పటిదాకా అక్కడ అలౌకికమైన ఆనందంలో మునిగితేలుతున్న వారు సామూహిక ప్రశాంతతను మూటగట్టుకొని ఇంటి ముఖం పడతారు. ఆ క్షణంలో, భజన క్లబ్బులు ఒక ట్రెండ్‌గా నిలిచి, భారతీయుల్లో నిగూఢమైన ఆధ్యాత్మిక చింతనను వెలికి తీయడం ప్రారంభిస్తాయి. నవతరం సంప్రదాయం, పరివర్తన మధ్య తన సొంత లయను కనుగొంటుంది.

బహుశా అదే నిజమైన ముగింపు కావచ్చు. భక్తి ఒక్కసారిగా పెరిగిపోయిందని చెప్పడం కాదు కానీ ఆధునిక భారతీయ ఆధ్యాత్మికత చివరకు జెన్ జెడ్ జతులకు కాలు ఎలా కదపాలో నేర్చుకుంటోంది.

– జాగృతి డెస్క్

ప్రజాసమస్యల పరి

భారతీయ జనతా పార్టీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఎన్నికల సమయంలోనే కాకుండా, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వారికి అందించే లక్ష్యంతో పార్టీ అధిష్టానం నాలుగు కీలక కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. 'జనతా వారధి', 'చేరువ', 'మనవూరు – మనజెండా', 'మనసులోమాట' (మన్ కీ బాత్) పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రారంభించింది. వీటిలో కీలకమైనది 'జనతా వారధి' కార్యక్రమం. ఈ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా 2026 జనవరి నుంచి నిర్వహిస్తోంది.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలవాలన్నదే 'జనతా వారధి' కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. జిల్లా, అసెంబ్లీ, మండల స్థాయుల్లో ఏర్పాటయ్యే భారతీయ జనతా పార్టీ కమిటీలకు ప్రజలు తాము ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, స్థానిక ఇబ్బందులను ఫిర్యాదుచేస్తే వారు వాటిని స్థానిక అధికార యంత్రాంగానికి నివేదిస్తారు. తద్వారా సమస్యలు పరిష్కారమవుతాయి. ఈ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ప్రతినిధులు పాల్గొని బాధితుల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత యంత్రాంగానికి పంపగా ఎక్కువ శాతం పరిష్కార మయ్యాయి. ఇప్పుడు ఇదే కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహిస్తోంది. ఫిబ్రవరిలో జరిగిన జనతా వారధి కార్యక్రమంలో గత వైసీపీ ప్రభుత్వపు అవినీతి పాలన మీదే ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా...నకిలీ ఇళ్ల పట్టాలు, నకిలీ మద్యం తయారీ- అమ్మకాలు, హిందూ విశ్వాసాల మీద పార్టీ కుట్ర వంటి అంశాలు ఉన్నాయి. వీటిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటిని అన్ని జిల్లాల్లోని కలెక్టర్లకు అందచేశారు. అ విజ్ఞాపనులు ఇవే.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

భూమి లేకుండానే పట్టాలిచ్చారు

గత వైసీపీ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. 2019-2024 మధ్య జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాల పేరిట భూమి లేని పట్టాలు పంపిణీ చేసింది. కనీనం ఆయా లబ్ధిదారులకు ఎక్కడ తమ భూములు ఉన్నాయో కూడా చూపించలేదు. గత ప్రభుత్వ నిర్వాకంపై బీజేపీ నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొంటున్న బాధితులు కన్నీటి పర్యంతమవు తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన రాజకీయ క్రీడ. అనేక చోట్ల తమకు పట్టాలు ఇచ్చారే తప్ప భూములు చూపించలేదని, అవి ఎక్కడున్నాయో కూడా తెలియడం లేదంటున్నారు. ఎంతో ఆశతో పూజా మందిరంలో దాచుకున్న పట్టాలు ఎందుకూ కొరగావని తెలిసి హృదయం ద్రవిస్తోందని బాధితులు బీజేపీ నేతలకు వివరించారు. 2024 ఎన్నికల్లో లబ్ధి కోసమే 30 లక్షలకు పైగా కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం పట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించి అంతకంటే ఎక్కువే అందజేశారు. ఇవన్నీ చిత్తు కాగితాలుగా పేదల ఇళ్లకే పరిమితమైనాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రానికి లక్షల సంఖ్యలో వాటిని కేటాయించడంతో పాటు రూ.వేల కోట్ల నిధులు ఇచ్చారు. మోదీ లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ పేదల ఆశలతో చెలగాట మాడటాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నది. గతంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం, పంపిణీలో అలసత్వంపై కూడా బీజేపీ అనేక పోరాటం చేసింది. 20 లక్షల ఇళ్ల నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్లించారని ఆరోపించింది. టిడ్కో ఇళ్ల కోసం ఒక ఇంటికి రూ. 1.80 లక్షల చొప్పున రూ. 9 వేల కోట్లు కేంద్రం ఇస్తే వైసీపీ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. పైగా భూముల కొనుగోళ్లల్లో గోల్ మాల్ చేశారని, రూ. ఆరు లక్షలు విలువచేసే ఎకరం భూమిని రూ.18 లక్షలకు, రూ. పది లక్షలు విలువ గల స్థలాలు రూ. 30 లక్షలకు కొన్నారని ఆరోపించింది. ఎనభై, తొంభై శాతం పూర్తి అయిన టిడ్కో ఇళ్లు కూడా ఇవ్వలేకపోయారని, వాటిని వెంటనే పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఛార్జిషీట్ కూడా ప్రకటించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ అవినీతిపై అధికారులు ఉదాసీనంగా ఉండటాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సింది నిజమైన గృహాలు తప్ప పట్టాలు కాదంటూ నకిలీ పట్టాలు తయారు చేసిన అధికారు లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని భాజపా డిమాండ్ చేసింది.

హిందూ ధర్మాన్ని అణగదొక్కే కుట్ర

వైసీపీ ప్రభుత్వం హిందూ విశ్వాసాలను దెబ్బ తీసేందుకు కుట్ర చేసిందని బీజేపీ, జనతా వారధి కార్యక్రమంలో ఆరోపించింది. 2019-24 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో హిందూ మూలాలను, విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర జరిగింది. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల దర్శనానికి వెళ్లినప్పుడు అన్యమతస్థులకు వర్తించే డిక్లరేషన్‌పై సంతకం చేయకపోవడం భక్తుల్లో ఆందోళన కలిగించింది. తిరుమల తిరుపతి దేవస్థానం నిబంధనల ప్రకారం అన్యమతస్థులు శ్రీ వేంకటేశ్వర స్వామిపై విశ్వాసం ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇవ్వడం ఆనవాయితీ. అలాగే తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరగాలి. శాసనమండలిలో శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని

ష్కార వేదిక 'వారధి'

అవమానించారు. ఇది హిందూ సమాజాన్ని అవమానించిన ఘటన. 2019-24 మధ్య రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాలపై దాడులు జరిగాయి. 2020లో అంతర్వేది రథం దగ్ధం, నెల్లూరులో రథం ధ్వంసం, పిఠాపురంలో విగ్రహాల ధ్వంసం, చిత్తూరులో నంది విగ్రహం ధ్వంసం, రాజమండ్రిలో సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం ధ్వంసం, విజయనగరం జిల్లా రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహ శిరస్సు ధ్వంసం వంటి ఘటనలు హిందూ సమాజాన్ని ఆందోళన పరిచాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ఘటనలు జరిగాయి. ఈ సంఘటనలపై నామమాత్రపు విచారణలతో సరిపెట్టారు. వాస్తవాలను వెలికితీసేలా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి. హిందూ సంస్కృతి, ఆలయాలపై జరిగిన దాడులపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

శ్రీవారి లడ్డూ, అన్నప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగినట్లు నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్(ఎన్డీడీబీ) నివేదికతో పాటు పలు పరీక్షల్లో నిర్ధారణ అయిందని, తేడా తెలియనంతగా కల్తీకి పాల్పడ్డారని కూటమి అధికారంలోకి వచ్చాక టీటీడీ ఈవో ఆరోపించారు. లడ్డూల్లో విని యోగించే నెయ్యి నాణ్యతపై ఫిర్యాదులు వస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని శాఖల్లోను కమిషన్ల రూపంలో కాసులు పిండేశారని ఆరోపణ వచ్చాయి. కమీషన్ల యావతోనే తిరుమలలో స్వామివారి లడ్డూ, ఇతర ప్రసాదాల తయారీలో వాడే నెయ్యిని చౌకధరకు కొనుగోలు చేసినట్లు అన్ని పక్షాలు, ప్రజాసంఘాలు, హిందూభక్తులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ సిట్ దీనిపై విచారణ చేసింది. ప్రస్తుతం కేసు నడుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో క్రైస్తవ మతస్థులైన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, తనయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవర్తన కపటంగానే ఉండేదని భక్తులు విమర్శిస్తున్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో కూడా అన్యమత ప్రచారం, తిరుమలను క్రైస్తవ నిలయంగా మార్చడానికి ప్రయత్నాలు, తిరుమల ఏడుకొండలు కాదు రెండు కొండలే అని పేర్కొంటూ భక్తుల మనోభావాలను చిన్నబుచ్చడాన్ని హిందూ సంఘాలు ఖండించాయి. వైసీపీ తిరుమలను మొదటి నుంచి పవిత్ర ప్రదేశంగా కాక వ్యాపార వ్యవస్థగా భావించినట్లు విమర్శలున్నాయి. టీటీడీ పాలక మండలి చైర్మన్‌లుగా అన్యమతస్థుల నియామక వివాదాలు ఎదుర్కొంటున్నా, నాటి ముఖ్యమంత్రి బంధువులు సుబ్బారెడ్డి, కరుణాకర రెడ్డిలను నియమించిన విషయం తెలిసిందే.

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన నాసిరకం మద్యం తయారీ, అమ్మకాలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని బీజేపీ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం నాసిరకం మద్యం ఉత్పత్తి చేసి, వాటిని రెండింతల ధరలకు అమ్మిందని జనతా వారధి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. అయిదేళ్లపాటు తమ ఆదాయాన్ని దోచేసిన వైసీపీ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయాలని వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ కార్యాలయాల్లో అందచేసి నేపథ్యంలో బీజేపీ ఈ డిమాండ్ చేసింది. అధికారం లోకి వస్తే మద్య నిషేధం అమలుచేస్తామన్న హామీని వైసీపీ విస్మరించి మద్యాన్ని తమ పార్టీ నేతలే తయారు చేసేలా పావులు కదిపిందని ఆరోపణలు వచ్చాయి. తర్వాత వాటిని ప్రభుత్వమే అమ్మేలా పాలసీని మార్చింది. నాసిరకం మద్యం తయారుచేయడమే కాదు వాటిని రెట్టింపు ధరలకు అమ్మారు. ఈ రకమైన అవినీతిలో సుమారు 5 వేల కోట్ల వరకు అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాసిరకం మద్యం తాగిన వారు అతి కొద్ది రోజుల్లోనే అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నాయకుల ధనదాహంవల్ల తమ కుటుంబాలు బజారున పడుతున్నట్లు నాసిరకం మద్యం తాగి మరణించిన వారి కుటుంబ సభ్యులు శాపనార్థాలు పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. వీటిపై బీజేపీ ఇప్పటికే ఆందోళనలు, పోరాటాలు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దీనిపై వేసిన సిట్ దర్యాప్తు నత్తనడకన సాగుతోంది. పెద్దచేపలు తప్పించుకు పోయే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రజల విజ్ఞప్తి, ఆందోళన వేరకు దీనిపై సత్వరం విచారణ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ★



కోమలి లాంటి భార్యలంతా కరువు కాలానికి చేతులెత్తి దండాలు పెట్టుకుని కాస్త ఉడకేసుకుని పళ్లేరాలు పట్టుకుని ఒక్కచోట కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ తినేవారు.

ఆరో ఏడు అరుగుమీద గడ్డి పరిస్తే అందులోనే కాలకృత్యాలు అన్ని.. కాలితో కాస్త పక్కకు తోసి గడ్డి మార్చేది కోమలి. 'అయ్యో తప్పు కదా' అనేవాడు లేడు. ఎవడి కడుపు దుఃఖం వాడిదే కదా!

కోష్టాగారంలో వడ్లున్న దుర్గయ్య అనే ఓ మారాజు బాగా తిని కోమలికి ఓ ఉచిత సలహా ఇచ్చాడు.

"అలా గడ్డిమీద శవంలా పడుకోబెట్టి బతికించి వుంచే కంటే ఒక్కసారి చంపేస్తే నీ పీడా వదిలి పోతుంది కదా.."

"అమ్మమ్మా.. ఆయన మా ఆయన. నాకు తాళికట్టి పాతివ్రత్యాన్ని ప్రసాదించినవాడు. ఆయన వయసు, మగతనం.. అన్నీ తెలిసే నన్ను పెళ్లి చేసుకున్నాడు. బోలెడు సోమ్మెట్టి కొనుక్కున్నాడు. అట్టాంటాడికి నా బాధ ఎందో తెలవోద్దా దురగయ్య మావా..??" అంది మంగళ సూత్రం కళ్లకద్దు కుంటూ.

ఈ మాట ఆ నోటా ఈ నోటా.. ఊరు ఊరంతా పాకిపోయింది. అట్లాగే చుట్టు ప్రక్కల ఊర్లకూ పాకిపోయింది. బాల్య వివాహాలు చేసుకున్న ముసలి యదవల బతుకులన్నీ అన్ని ఊర్లల్లో ఇలాగే ఉన్నాయని తెలియవచ్చింది. కాబట్టి కరువుకాలం బాల్య వివాహాలు చేసుకున్న మహిళలకు స్వర్ణ యుగమే. ఇలాంటి ముసలాళ్ల చావులు రాజ్య మంతటా కొన్ని వేలు, లక్షలు ఉంటాయని మహా ప్రధానుల వారికి అందిన సమాచారం.

* * *

ఉరుగొండ గ్రామం, కొణిదెన రాజ్యం..

చంద్రమ్మ బక్క పలచగా సుమారు ఎత్తులో సామాన్యంగా నెత్తిన పెద్దకుండ.. దానిపై చిన్నకుండ పెట్టుకుని కుడిచేతి భుజానికి చుట్టి పెట్టుకున్న చేంతాడు చుట్టతో సాధారణంగా మనప్రక్కగా సాగిపోయే గ్రామీణ ముది వయస్సురాలు. ఆమెది బాల్య వివాహం. నలభై ఏళ్లకే అమ్మమ్మ, నాన్నమ్మ అయ్యింది. ముగ్గురు కూతుళ్లకు, ఇద్దరు కొడుకులకు కూడా బాల్యవివాహాలే. ఇప్పుడు మనుమరాళ్ల పెళ్లిళ్ల కోసం తన పిల్లలు పడుతున్న తిప్పలు చూస్తుంటే ఆమె అల్లాడిపోతోంది. మాకాలంలో అమ్మాయిలకు, అబ్బాయిలు, అబ్బాయిలకు అమ్మాయిలు కోకొల్లలుగా దొరికేవారు అని ఆమె చెబుతుంది. తనలో తానూ చెప్పుకుంటుంది. కానీ ఆమె తల్లిదండ్రులు ఆ కాలంలో కూడా ఇలాగే పెళ్లిళ్లు అయ్యేవరకు సతమతమయ్యేవారని ఆమెకు ఎరుక లేదు. ఆమె చాలా సౌమ్యురాలు. పదిమంది పిల్లల్లో వొకరుగా వుట్టి పెరిగింది. ఏ వేళప్పుడు నేలపై పడిందో గాని అప్పటి నుండి ఏదో వొక పని.. ఇంటిపని.. చావిడి పని.. చెల్లెళ్ల పని.. తమ్ముళ్ల పని.. తమ్ముడు కడుపులో ఉన్నప్పుడు అమ్మపని.. అన్ని పనులు తన భుజాన వేసుకుని అలా చేస్తూనే ఉండేది.



అలా చేస్తూ చేస్తూనే నలభై వర్షాలు చూసింది.

నాలుగేళ్లుగా వర్షం కనపడటంలేదు. పైన మేఘాలు కదలడం లేదు. కనిపించడం లేదు. కేవలం తెల్లని ఆకాశం.. ఆమెకు అత్యంత ఆనందాన్ని ఇచ్చేవి రెండు. ఒకటి వర్షం.. రెండోది తన దొడ్లోని పశువులతో సంభాషణ.. ఆమె ఇంట్లో సొంత మనుషుల కన్నా.. చావిట్లో సొంత పశువులతోనే ఎక్కువగా మాట్లాడుతుంది. దాదాపు పాతిక పశువులు.. పది పాలిచ్చే గేదెలు, రెండు ఆవులు, నాలుగు.. అంటే రెండు జతల ఎడ్లు, రెండో మూడో దున్నపోతులు, మిగిలినవి దూడలు.. ఆమె వీటన్నిటికి పేర్లు పెట్టుకుంది. అన్నింటిని పేర్లతో పిలుస్తూ ముచ్చట్లు చెబుతూ కోసుకొచ్చిన పచ్చగడ్డి వేస్తూ.. అది తిన్నాక మళ్లీ ఎండుగడ్డి వేస్తూ.. కుడితి పెడుతూ.. చెరువుకు తోలుకెళ్లి వొళ్లు కడుగుతూ.. కాసేపు నీళ్లల్లో పడుకోమని చెబుతూ.. నీళ్లల్లో పడుకుంటే వొంటికి మనసుకు ఎంత హాయిగా ఉంటుందో చిలవలు పలవలుగా వర్ణిస్తూ.. ఏదేదో మాట్లాడుతుంది. ఆమె ఇంట్లో మనుషులకన్నా పశువులతోనే ఎక్కువగా మాట్లాడుతుందని భర్త సోములు, కొడుకులు, కూతుళ్లు, కోడళ్లు అంటుంటే వినడం ఆమెను చాలా ఇష్టం. మళ్లీ వాళ్ల అభిప్రాయాలన్నీ ఆ పశువులతో పంచుకుంటుంది.

ఇంట్లో వాళ్లకు ఆమె పశువులతో ఆత్మీయంగా ఉండటం నచ్చుతుంది. కారణం అవి ఆమెకు మాత్రమే హెచ్చు పాలు ఇస్తాయి. మరెవ్వరు పితికినా అవి సరిగా పాలు ఇవ్వవు.

అవి కూడా ఆమెతో కబుర్లు చెబుతాయి. మెడ, కళ్లు, చెవులు ఊపుతూ.. నోటితో ఏవో చిన్న చిన్న అరుపులు, శబ్దాలు చేస్తాయి కాని.. వాటి శారీరక భాష.. మెడ కదలికల్లో, తోక ఊపుల్లో, కాళ్ల కదలికల్లో, దగ్గుల్లో, కన్నీటిలో.. కనిపిస్తాయి. అవి ఆమెకు పెద్దపెద్ద కథలు చెబుతాయి. శారీరక బాధ మొర పెట్టుకుంటాయి. లబ్జుగా గారాలు పోతాయి. ఆమెను తలతో మెల్లగా తాకుతూ అవి తమ ఆప్యాయతను వ్యక్తపరుస్తాయి. ఆమె పొంగిపోతుంది. ఒక్కొక్కసారి వాటి ఆప్యాయతకు ఆమె కళ్ల వెంట నీళ్లు తిరుగుతాయి. గేదెలు, ఆవులు గర్భం దాలిస్తే కన్నకూతురే గర్భం దాల్చినట్లు పొంగిపోతుంది. ఆ గుర్తింపు కలిగిన వేళ ఆమె ముఖమంతా ఆనందం పరుచుకుని పరవశిస్తుంటుంది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు అడుగుతారు..

గణపతి దేవుడు

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

"ఏందే సెంద్రి.. ఏందీ ముకం కళకళ లాడతాంది.. ఏదైనా గేదె సూడి కట్టిందా..?!" అని.

అప్పుడు మాత్రం కాస్త తలెత్తి చెబుతుంది.

"అవునక్కా.. పారువతికి కడుపు.." అని. ఆ మాటలో ఎంత ఆనందం.. పరవశం.. పారువతి అనేది పార్వతి.

పేరున్న గేదె. ఇక అది ఈనే రోజున చూడాలి.. చంద్రమ్మ హడావిడి.. కూతురు ప్రసవించే రోజు కూడా ఆమె అంతలా హడావిడి పడలేదు.

చంద్రమ్మ లేచి లేవంగానే దేవుడిని తలుచుకోదు. ముందు దొడ్డి వైపు చూసి పశువులన్నీ కనిపిస్తే ఆమెకు దేవుడి దర్శనం అయినట్లే. అవి కూడా అంతే. ఆమె జ్వరంతోనో.. పరాయిఊరు వెళితేనో అవి అల్లాడి పోతాయి. విలవిలలాడిపోతాయి. దూడలు, ఆవుపెయ్యలు అయితే ఇంట్లోకి వెళ్లి ఆమె మంచం చుట్టూ తిరుగుతూ అక్కడే ఉంటాయి. లోపలికి రాలేని పెద్ద పశువులు బయటనుండి తెల్లవార్లూ అరుస్తూనే ఉంటాయి. కట్టుకొయ్యల వద్ద కదను తొక్కుతూనే ఉంటాయి.. పడుకోవు.. గడ్డి తినవు.

ఇక వాటికి జబ్బుచేస్తే ఆమె స్వయంగా వాటికి వైద్యం చేస్తుంది. ఆ అనుభవం ఆమెకు పుట్టింటి నుండే వచ్చింది. పుట్టింట్లో ఉండగానే ఏదైనా పశువుకు జబ్బు చేస్తే ఆమె అల్లాడిపోయేది కానీ తండ్రి, అన్నదమ్ములు ఏ మాత్రం పట్టించుకునే వారు కాదు. ఊళ్లో పశువైద్యుడు ఉన్నా వాళ్లు ఉదాశీనంగా ఉండేవారు. 'అదే తగ్గుతుందిలే..' అనేవారు. ఆమె పరుగుపరుగునా పశువైద్యుని వద్దకు వెళ్లి కాళ్లావేళ్లా పడి ఆయనను ఇంటికి పిలుచుకొచ్చేది. వైద్యం చేయించేది. అయితే అది తగ్గేది కాదు. చనిపోయిన పశువులను తీసుకుపోయే మాదిగ కవులప్ప.. ఇంటి ముందుగా పోతూ గేదె బాధను చూస్తూ ఆమె పడుతున్న నరకయాతన గమనించి ఒకసారి వచ్చి పశువును చూసి నడుముకున్న సంచిలోంచి ఏదో పసరు తీసి దాని నోట్లో పోశాడు. అంతే!! అది లేచి కూర్చుంది.

అప్పటినుండి మాదిగ కవులప్పే ఆమెకు పశు వైద్యుడు. అతడు కూడా ఎప్పుడూ ఖాళీగా దొరకడు. కాని అతడు చంద్రమ్మకు పశు ప్రాథమిక వైద్యం నేర్పాడు. ఆమె ప్రాణాలన్నిపెట్టి క్షుణ్ణంగా నేర్చుకుంది. అప్పటినుండి ఆమె మళ్లీ కవులప్పను పిలవలేదు కానీ అప్పుడప్పుడు ఇద్దరూ కూచుని కొత్త కొత్త పశు జబ్బుల గురించి చర్చించుకుంటారు.

అత్తారింటికి వచ్చాక ఆమె గొప్ప పశువైద్యు రాలిగా రాటుతేలింది. కాని అందరూ గుర్తించేలా ఆమె ప్రవర్తించదు.

ఏదో తన మానాన తన పశువుల ఆరోగ్యం చూసుకుంటుంది. మెట్టిన ఊరులో మాదిగ భజరప్ప చంద్రమ్మతో ఒక్కసారి మాట్లాడగానే ఆమెకు శిష్యుడై పోయాడు. పశువైద్యంపై ఆమెకున్న విజ్ఞానం అతన్ని పరవశింప జేసింది. చంద్రమ్మను చూస్తే చాలు భజరప్ప రాముని చూసిన హనుమంతుడిలా ముకుళిత హస్తాలతో పాదాభివందనం చేస్తాడు.

ఇప్పటి ఈ కరువుకాలం ఆమె తన నలభై ఏళ్ల జీవితంలో ఎప్పుడూ చూడలేదు.

రోజు రోజుకూ ఇంట్లో ఊళ్లో పరిస్థితులు చేయి జారిపోతున్నాయి. పెద్దలు ఏవేవో చేస్తున్నారు. భర్త, కొడుకులు ఇంట్లో తిండితిప్పల కోసం నానా హైరానా పడుతున్నారు. కాని చంద్రమ్మ ధ్యాసంతా తన పశువుల మీదనే.

మొదటి ఏడాది భర్త అన్నాడు, "గడ్డి చూసివాడు. ఈ ఏడు పంట తక్కువ వచ్చేలా ఉంది. గడ్డివామి కూడా తక్కువే. ఎట్టాగో ఏవో.."

రెండో ఏడు ఆయన చెప్పకుండానే చంద్రమ్మే గుర్తించింది. మూడో ఏడు ఊరు ఊరంతా గుర్తించడమే కాదు గగ్గోలు మొదలయ్యింది. పొలాల్లో పచ్చగడ్డి కూడా మొలవడం లేదు. పాడికూడా తగ్గిపోతోంది..

రానురానూ ఇంట్లో వడ్లు, బియ్యం కూడా అడుగంటాయి. చిన్నపిల్లలకు తల్లుల పాలు సరిపోవడం లేదు.

గేదెల, ఆవుల పాలు వాటి దూడలకు ఇవ్వడం ఆపేసి ఇంట్లో పిల్లలకు తీసుకుంటున్నారు కోడళ్లు. దూడలను చూస్తూంటే చంద్రమ్మకు పేగులు తరుక్కుపోతున్నాయి. అవి బక్క చిక్కి ఎప్పుడు చస్తాయో అన్నట్లున్నాయి. కొన్ని రోజులకు పెద్దపశువుల పరిస్థితి కూడా అదే.

రోజూ భజరప్ప బృందం చచ్చినవో బతికినవో పశువులను తోలుకు పోతున్నాడు. పోతూపోతూ చంద్రమ్మ చావిడిలోకి తొంగి చూడటం ఆమెకు కోపం తెప్పించింది. "ఇయ్యాల కాపోతే రేపు.. రేపు కాకుంటే ఎల్లుండి. ఆటిని భజరప్పకు అప్పగిం చాల్సిందే.. సచ్చిన తర్వాతో.. సావబోయే ముందో.." అన్నాడు కొడుకు.. తల్లికి వినిపించేలా.

ఆమె నివ్వెరబోయింది. రెండేళ్లుగా ఆమె సరిగా తినడం లేదు. ఆమె తిండి తగ్గించడం.. కోడళ్లు మొగుడు గుర్తించినా మౌనంగానే ఉండిపోయారు. గుప్పెడు.. కాదు కాదు నాలుగు మెతుకులు మిగిలినా మిగిలినట్లే అనే దారుణకాలం వచ్చేసింది.

నాలుగో ఏడాది మొదట్లోనే దూడలు చనిపోవడం మొదలయ్యింది. తొలుత గుండెలవిసేలా ఏడ్చింది చంద్రమ్మ.

అప్పుడు కుటుంబసభ్యులు నిజంగానే ఆమె బాధను గుర్తించారు. భజరప్ప కూడా ఆమెను ఓదార్చాడు. "ఏదీ మన సేతుల్లో లేదు అమ్మగారో. మడుసులే సచ్చే రోజులు వోచేత్తన్నాయ్. ముసలి ముతకల్ని సంపుకుంటన్నారు. ఇక పశువుల కోసం ఎవుడూ ఏడ్డం లేదు. ఊళ్లో మీరొక్కరే ఆటి కోసం ఏడ్సేది." అన్నాడు పై గుడ్డతో కళ్లు వొత్తుకుంటూ.

ఆ రోజూ వొచ్చేసింది. దూడలన్ని చచ్చి పోయాయి. ఇక పెద్ద పశువుల వంతు దగ్గరపడింది. ఊళ్లో చాలామంది పశువుల్ని అమ్ముకుంటున్నారు.

"మరీ ఇంత తక్కువ ఇచ్చావు భజరప్పా.." కొడుకు అంటుండగానే అడ్డు పడ్డాడు భజరప్ప.

"ఇది నాణేలు తీసుకుంటున్నారు కాబట్టి. అదే

మత్తి భానుమూర్తి

వడ్లు కావాలని అడిగితే పశువుల్ని ఎవ్వడూ కొనడంలేదు అబ్బాయిగారో..” అన్నాడు.

అవును. నాణేలు కుప్పలు తెప్పలుగా దొరుకుతున్నాయ్. వడ్లగింజ దొరకడం లేదు. బేరం లాగితే అసలు పశువుల్ని వదిలేసి పోతాడన్న భయంతో అన్నాడు భర్త. “సరే సరే.. అదేదో ఇచ్చి తోలుకుపో..”

అప్పటికే భజరప్ప మనుష్యులు పశువుల తాళ్లు పట్టుకుని బయటకు తీసుకుపోయారు.

కొడుకులు, కోడళ్లు బయటకు వచ్చి చూస్తున్నారు. చంద్రమ్మ బయటకు రాలేదు.

మరి కాసేపటికి ఇంటి పశువుల దొడ్డి ఖాళీగా బావురుమంటోంది.

మరో అరగంట ఎవ్వరూ మాట్లాడలేదు. కేవలం మౌనం.. ఇల్లంతా మౌనం.. విషాదం..

నాలుగు మెతుకులు వేసి కంచంతో అత్త వద్దకు వచ్చిన కోడలు ప్రశాంతంగా నిద్రపోతున్న అత్తను అనుమానంగా చూసి గుర్తించింది. అది దీర్ఘనిద్ర. మరి లేవని నిద్ర.

కరవుకాలంలో కూడా ఆనందంగా ఉన్నాడు. కారణం అతనికి తెలియడంలేదు కాని కొబ్బరినూనెకు పెరిగిన గిరాకి ఇంతా అంతా కాదు. ఇరవైనాలుగు గంటలూ గానుగ మీద కూర్చున్నా కొబ్బరినూనె ఒక్కబొట్టు కూడా మిగలకుండా అమ్ముడయిపోతోంది. స్థలలోని పది గ్రామాల వారే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలవారంతా కొబ్బరినూనె కావాలంటే అందరూ సంభాలపల్లి గొంటులప్ప గానుగకే వస్తారు. రాశివర్తకులంతా సంతల్లో కూడా “ఇది గొంటులప్ప గానుగనూనె.. కొనండమ్మా కొనండి.. కొనండి అయ్యా.. కొనండి..” అంటూ ఆయన పేరు చెప్పే నూనె అమ్ముకుని నాలుగు రాళ్లు మిగుల్చుకుంటారు.

కరవు కాలంలో దీపాలు ఆర్పేసి పడుకుంటున్నారు కాబట్టి ఆముదపు నూనె కొనడం లేదు అంటే ఆశ్చర్యం ఏమీ లేదు గొంటులప్పకు.

కానీ కొబ్బరినూనె కోసం జనం నూనెకుండలతో ఎందుకు వస్తున్నారో అర్థం కాలేదు. కొందరు కుండలు కుండలు ఎందుకు కొంటున్నారో అస్సలు

పశువులతోనే ఆమె పంచప్రాణాలు ఇల్లువదలి వెళ్లిపోయాయి. పశువులకు మేత తగ్గిన నాటినుంచి చంద్రమ్మ కూడా తినడం తగ్గించింది. చూస్తున్న భర్త, కొడుకులు, కోడళ్లు మౌనంగా ఉండిపోయారు. పశువులతోనే ఆమె ప్రాణాలని వాళ్లందరికి తెలుసు. ఇప్పుడు చనిపోతే గ్రామంలో ఎవ్వరూ ఏడవడం లేదు. మైల పట్టడం లేదు. దశదిన ఖర్మలు అసలే లేవు. పీనుగను ఊరేగింపులు గట్రా లేకుండా నలుగురు మోసుకుపోయి దహనం చేసి రావడమే. దేవాలయాలు మూసేయడం, ఇంట్లో పూజలు ఆపేయడం లేదు. ఆడవాళ్లు బొట్టు తీసేయడం, పూలు పెట్టుకోకపోవడం, నేల పడక.. అన్నీ ఆగిపోయాయి.

పశువులతోనే ఆమె పంచప్రాణాలు ఇల్లువదలి వెళ్లిపోయాయి. పశువులకు మేత తగ్గిన నాటినుంచి చంద్రమ్మ కూడా తినడం తగ్గించింది. చూస్తున్న భర్త, కొడుకులు, కోడళ్లు మౌనంగా ఉండిపోయారు. పశువులతోనే ఆమె ప్రాణాలని వాళ్లందరికి తెలుసు. ఇప్పుడు చనిపోతే గ్రామంలో ఎవ్వరూ ఏడవడం లేదు. మైల పట్టడం లేదు. దశదిన ఖర్మలు అసలే లేవు. పీనుగను ఊరేగింపులు గట్రా లేకుండా నలుగురు మోసుకుపోయి దహనం చేసి రావడమే. దేవాలయాలు మూసేయడం, ఇంట్లో పూజలు ఆపేయడం లేదు. ఆడవాళ్లు బొట్టు తీసేయడం, పూలు పెట్టుకోకపోవడం, నేల పడక.. అన్నీ ఆగిపోయాయి.

బంధనాలు, బాధలు, దుఃఖాలు.. ఏమీ లేవు. కేవలం నాలుగు గింజలు మిగిలాయి అనే ఆలోచన తప్ప.

ఎందరు దేవుళ్లున్నా కరువు కాటకాల కంటే గొప్పోరు కాదు. ఇది నిర్వివాదాంశం!

* * *

సంభాలపల్లి గ్రామం, పానగల్లు రాజ్యం.

తెలగలవృత్తి శెట్టి గొంటులప్ప తీవ్రమైన ఈ అర్థం కావడం లేదు. బేరం బాగా సాగుతోంది కనుక కులాసాగా గానుగ మీద కూర్చుని కొనుగోలుదార్లు ఇచ్చిన నాణేలో.. వడ్లో.. పక్కనున్న బానల్లో నిండుతుంటే తత్వవేత్తలా

“వస్తావట్టిదే పోతా వట్టిదే..” అని కూనిరాగం తీస్తూ ఆనందంగా ఉన్నాడు.

గొంటులప్పకు ఐదుగురు కొడుకులు, ఆరుగురు కూతుళ్లు. అందరికి పెళ్లిళ్లు చేసి పంపేశాడు. అందరికి బాగా ముట్టజెప్పాడు కూడా. తెలకల వృత్తిదారులంటే బాగా కలిగిన, పెద్ద వ్యాపార కుటుంబాలు కదా. రెండేళ్లనాడు భార్య మరణించింది. కొడుకులు ‘ఇక్కడికి రాలేము అక్కడ మా నూనె వ్యాపారం బావుంది. నువ్వే మావద్దకు వచ్చేయమ’ని చెప్పారు. కానీ వ్యాపారపు మత్తు పూర్తిగా తెలిసిన గొంటులప్ప వెళ్లలేదు. బేరం లేని సమయంలో గానుగ దిగి నాలుగు గింజలు ఉడకేసుకుని తింటాడు. భార్య సంవత్సరీకాలకు వచ్చిన కొడుకులు, కూతుళ్లుతండ్రి వద్ద మిగిలిన ఆస్తులపై ఆరా తీశారు. ‘ఇప్పుడు ఈ ఊళ్లో నువ్వే బాగా కలిగిన ధనవంతుడివని చెప్పుకుంటున్నారు. అదేదో మాకు పంచు’అని అడిగారు. ‘నేను పోయాకే ఈ గానుగ, నా చిరుగుల పంచెలు, ముసిలి ఎద్దులు పంచుకోండి’ అని కసిరాడు.

ఇప్పుడు ఈ కరవు తనకు కలిసొచ్చినందుకు ఉబ్బితబ్బిబ్బౌతున్నాడు గొంటులప్ప.

ఉదయాన్నే వేగంగా పరుగున వచ్చాడు.. ప్రక్క గ్రామంలో గానుగ పెట్టుకున్న పెద్ద కొడుకు మొగులయ.

“అయ్యా.. మా మామ సంకులయ నీ వద్దకు వచ్చాడా.. ఎటు పారిపోయాడో తెలియడం లేదు..” అన్నాడు

అరుగుపై కూలబడుతూ.

గొంటులప్ప ఆశ్చర్యంతో చూసి, “పారిపోవడమా.. ఈ వయసులోనా.. బయటకు పోతే ఇంత ముద్ద దొరకడం లేదు కదా.. ఎక్కడికి పోతాడు మీ మామ.. నాకంటే పెద్దోడు కూడా..” అన్నాడు సాలోచనగా.

“పోవడం అంటే ఏదో పెళ్లికో సావుకో వెళ్లడం కాదు. ఇంట్లోంచి పారిపోయాడ్లె..”

అతని ముఖంలో ఆహ్లాదం తొణికిసలాడుతోంది. నోరు తెరచి కొడుకును చూస్తుండిపోయాడు గొంటులప్ప.

“ఎల్తా మరి. కనపడితే ఎవురితోనయినా కబురంపు. అందరూ.. ఆయన పిల్లలంతా ఓ మాట అనుకున్నారులే. అది తెలిసి పారిపోయాడు. అందరం తలో దిక్కూ వెతుకుతున్నాం. దొరక్క పోతాడా?!”

కొడుకు వెళ్లిపోయాడు. కానీ కొడుకు.. అతని మామ గురించి చెప్పిన మాటలు అర్థం అయ్యీ కాకుండా ఉన్నా యి. కొడుకు ముఖంలో ఆనందం ఏవిటో ఎందుకో.. అర్థం కాలేదు.

సాయంత్రానికి కొడుకు మళ్లీ వచ్చాడు. ఈసారి నూనె కుండతో.

“నాన్నా. నీ కాడ నూనె ఎంతుంది? ఈ కుండెడు పొయ్యి. రెండ్రోజుల్లో నీకు తిరిగి పోసేస్తాను. కొబ్బరినూనెకు ఇంత గిరాకి ఎప్పుడూ సూడ్లేదు..”

కొడుకు ముఖంలో ఆనందం ఇప్పుడు మరింత వికసించి కనిపిస్తోంది.

“అవునూ.. మీ మామ దొరికాడా?” అన్నాడు నూనె పోస్తూ.

“దొరికాడు. అందుకేగా నూనె!” కుండ నెత్తిన పెట్టుకుని హుషారుగా వెళ్లిపోయాడు కొడుకు.

వచ్చినప్పటినుండి ఇప్పుడు కొబ్బరినూనె కుండతో వెళ్లే వరకు కొడుకు చెప్పిన ప్రతి మాటా గొంటులప్పకు ఎందుకో కొంచం తేడా కొడుతోంది.

రాత్రి వరకు వచ్చిన వాళ్లకు ఉన్న కొబ్బరినూనె అంతా అమ్మేసి ఇచ్చిన నాణేలు తీసుకున్నాడు. నాలుగు గింజలు ఉడకేసుకుని.. ఉట్టి మీదున్న ఉప్పుచేపను నిప్పులో కాల్చుకుని.. అన్నంతో కలుపుకుని తినేశాడు.

ఊరు దాదాపు నిర్మానుష్యంగా ఉంది.

పెద్ద రైతులు.. ఇంకా కొట్టాలలో ధాన్యం ఉన్నవాళ్లు మాత్రమే నాలుగు మెతుకులు తిని బతికి కనిపిస్తున్నారు.

ఆలోచనలన్నీ కొడుకు, వియ్యంకుడి చుట్టూ తిరుగుతున్నాయి.

ముదుసలి మామ పారిపోవడం.. వీళ్లు ఆయన కోసం వెదకడం.. పిల్లలంతా ఒక్క మాట అనుకోవడం.. ప్చ్..

ఏదో తేడా కొడుతోంది.. మళ్లీ మళ్లీ అనుకున్నాడు.

అదేదో తెల్చుకోవాలనుకున్నాడు. లేచి కండువా భుజాన వేసుకుని గోచి బిగగట్టి వేగంగా పక్కూరు వెళ్లాడు. కొడుకు ఇంటివరకు వేగంగా వెళ్లినవాడు ఇప్పుడు మెల్లగా అడుగులో అడుగు వేస్తూ దగ్గరగా వెళ్లి ఆగిపోయాడు. వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. జనం కుక్కల్ని కూడా తినేశారు కాబట్టి వీధుల్లో అలికిడి కూడా లేదు. ఇల్లు దాటి ముందుకు వెళ్లి పక్కగా నాలుగడుగులు వేసి మెల్లగా చీకట్లో నక్కినక్కి వెళ్లి ఎడమవైపున్న కిటికీ నుండి తొంగి చూశాడు.

గుండె ఆగినంత పనయ్యింది.

మామను ఓ చెక్క బల్లపై కూర్చోబెట్టి ఇంటి నడిమి గుంజకు కట్టేశారు.

పెద్ద కూతురు.. అంటే తన కోడలు తండ్రి తలను కొబ్బరినూనెతో మర్దన చేస్తోంది.

చిన్న గుడ్డి దీపం వెలుగులో ఈ తతంగం జరుగుతోంది. చుట్టూ దగ్గరగా మిగిలిన కొడుకులు, కూతుళ్లు కూర్చుని ఉన్నారు. ఆయన తల వంచి ఉంది. కళ్లు మూసి ఉన్నాడు. స్పృహలో ఉన్నట్లు లేదు.

ఒళ్లు జల్లుమంది గొంటులప్పకు.

అసలు అక్కడ ఏమి జరుగుతోందో తెలియడం లేదు. ఆ నిశిరాత్రి వేళ ఆయనకు కడుపున పుట్టిన పిల్లలు నిశ్శబ్దంగా తల స్నానం.. స్నానమా.. కొబ్బరినూనెతో రాత్రి పూట స్నానం ఏవిటి..?

లోపల క్రిందికి తొంగి చూశాడు. ఎక్కడా నీళ్లకుండ కనిపించలేదు. కేవలం నాలుగైదు నూనె కుండలున్నాయి అక్కడ.

అప్పుడు వినిపించింది..

"ఎవరు?.. ఎవుర్రా అది.. కిటికీ కాడ.. ఏం సేత్తన్నావ్??"

ఎవరో వెనగ్గా అన్నారు. చివ్వున వెనుదిరిగాడు.

ఇరుగింటి పొరుగింటి వాడెవడో.. దూరంగా నిలబడి ఉన్నాడు. అక్కడి నుంచి అనడంతో లోపలకి వినిపించి ఉండదు. గబగబా దగ్గరకు వెళ్లాడు గొంటులప్ప.

"ఆ.. నేనే.. నేనే.. గొంటులయ్యని. నూనె గొంటులప్పని. మా అబ్బాయిని చూద్దామని వచ్చాలే.." అన్నాడు.

ఏదో తేడా కొడుతోంది.. మళ్లీ మళ్లీ అనుకున్నాడు. అదేదో తెల్చుకోవాలను కున్నాడు. లేచి కండువా భుజాన వేసుకుని గోచి బిగగట్టి వేగంగా పక్కూరు వెళ్లాడు. కొడుకు ఇంటివరకు వేగంగా వెళ్లినవాడు ఇప్పుడు మెల్లగా అడుగులో అడుగు వేస్తూ దగ్గరగా వెళ్లి ఆగిపోయాడు. వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. జనం కుక్కల్ని కూడా తినేశారు కాబట్టి వీధుల్లో అలికిడి కూడా లేదు. ఇల్లు దాటి ముందుకు వెళ్లి పక్కగా నాలుగడుగులు వేసి మెల్లగా చీకట్లో నక్కినక్కి వెళ్లి ఎడమవైపున్న కిటికీ నుండి తొంగి చూశాడు. గుండె ఆగినంత పనయ్యింది.

"ఓర్ని.. నువ్వా గొంటులప్ప బాబాయ్.. మరి సెప్పవేం.. మీవోడు పెద్ద పనిలో ఉండాడ్లె. పద.. అటు పోయి ఆ అరుగు మీద కూకుందాం.." అంటూ ముందుకు నడిచాడు.

అతని ధోరణి చూస్తే కొడుకు ఇంట్లో ఏమి జరుగుతుందో తెలిసినట్లే ఉంది.

"నీ యాపారం బాగా ఉండాలే?! మొన్న మాఇంట్లోకి కొబ్బరినూనె అవసరం పడినప్పుడు మీ అబ్బాయి కాడ తక్కువపడితే నీకాడే తెచ్చాడు. మా ఇంట్లో బాగా జరిగిందిలే. ఇయ్యాల వాళ్ల ఇంట్లో పెట్టారు. ఈ కొబ్బరినూనె లేకపోతే ముసలాళ్లు సావటల్లా. మా అయ్య సావడానికి పది కుండల నూనె కరుసయ్యింది. అయితేనేం ముసలాడు ప్రశాంతంగా పోయాడు. నేను సేప్పుకోకూడదు కానీ కర్మకాండ అదిరిపోయిందనుకో.. ఊరోళ్లు భలే సెప్పుకున్నారు. కరవులో అయినా తండ్రి సావు ఇంత బెమ్మాండంగా సేశానని పొగిడి.. పెట్టింది ఆబగా.. మెతుకు మిగలకుండా తిని పోయారంతా.." ఆనందంగా చెబుతున్నాడా పక్కింటివాడు.

అతని ప్రతి అక్షరం గొంటులప్ప ఊపిరి బిగబెట్టి వింటున్నాడు. కొన్ని మాటలు అర్థం అయ్యీ కానట్లున్నాయి.

"అదే.. ఈ నడిరేత్రి నూనెతో స్నానం ఏంటి??"

ఫెళ్లున నవ్వాడు వాడు.

"ఇది మన పద్దతి కాదు. తమిళం నుంచి వచ్చింది. మావూరి పూజారి లేడూ.. అడు తమిళం గాడు. అక్కడి సంగతి చెప్పాడు. అక్కడ ఎంతకీ సావని ముసలాళ్లకి తలకి బాగా కొబ్బరినూనె పట్టించి సచ్చేదాకా మర్దన చేస్తారంట. అప్పుడా పెద్దోడు ప్రశాంతంగా పోతాడంట. ఇయ్యాలరేపు మన చుట్టుపక్కల ఊళ్లలో ముసలాళ్లను ఇట్టాగే.. " చేత్తో నేలపై దరువు వేస్తూ చెబుతున్నాడు.

గొంటులప్పకు వొళ్లు జలదరించింది. కొబ్బరి నూనెకు ఎందుకు గిరాకీ పెరిగిందో.. పూర్తిగా అర్థమైంది.

అప్పుడే కొడుకు ఇంట్లోంచి ఒక్కసారిగా ఏడుపులు పెడబొబ్బలూ వినవచ్చాయి.

"హమ్మయ్య. మీ వియ్యంకుడుగోరు ఎల్లిపోయాడు గొంటులప్ప బాబాయ్.." ఉత్సాహంగా లేచి గంతులేయ సాగాడు ఈ ప్రక్కింటివాడు.

గుండెలు అదిరిపోయిన గొంటులప్ప లేచి తలగుడ్డ దులిపుకుని.. తిరిగి చూడకుండా పరుగు పెట్టాడు.

తర్వాత గొంటులప్ప ఏమయ్యాడో ఎటు పోయాడో.. ఉన్నాడో పోయాడో.. ఎవ్వరికి కనిపించ లేదు. కొడుకులు అల్లుళ్లు వెదుకుతూనే ఉన్నారు.

(సశేషం)



దక్షిణ ఆసియాలో భారత్, పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్ ఒకే సమస్యతో దగ్గరవుతున్నాయి. ఈ రెండూ తమ సరిహద్దు దేశాలతో నిత్యం మత వైషమ్యాలతో ఉగ్రవాద సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భారత్, పాకిస్తాన్‌ల మధ్య తరచూ జరుగుతున్న ఘర్షణల తరహాలో ఇజ్రాయెల్ కూడా తన చుట్టూ ఉన్న ముస్లిం దేశాలతో ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. ఈ రెండు దేశాల మధ్య ఉన్న ఉగ్రవాద పోరాట సారూప్యంతో ఇజ్రాయెల్ దేశంతో మైత్రీ ఆవశ్యకతను గుర్తించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యూహాత్మకంగా వేస్తున్న అడుగులు ఫలిస్తున్నాయి. చుట్టూ ఉన్న ముస్లిం దేశాలతో నిత్యం పోరాడుతుండే ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తే దేశంలో తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు ఎక్కడ గండి పడుతుందో అనే జంకుతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వెనకడుగేశాయి. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టాక ఇజ్రాయెల్‌పై భారత్ వైఖరిలో వచ్చిన మార్పు ఇరు దేశాలకు ప్రయోజనకరంగా మారింది.

స్వేచ్ఛా వాణిజ్యానికి ఇండో-ఇజ్రాయెల్ సన్నాహం

ఇజ్రాయెల్‌లో పర్యటించిన భారత తొలి ప్రధాని మంత్రిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. అంతకు ముందు దేశ ప్రధాన మంత్రులు ఆచితూచి అడుగులేశారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ మొదలు కొని కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు అందరూ అరబ్ దేశాలతో స్నేహాన్ని దృష్టిలో ఉంచుకొని ఇజ్రాయెల్‌తో పరిమిత సంబంధాలు పెట్టుకొని భారత విదేశాంగ విధానంలో పాలస్తీనాకు మద్దతిచ్చారు. నెహ్రూ కాలంలో భారత్‌ను ఇజ్రాయెల్ అధికారికంగా గుర్తించినా సన్నిహితంగా మెలగలేదు. ఇందిరాగాంధీ పాలనలో పాలస్తీనా వైపు మొగ్గు చూపిస్తూ రక్షణ రంగంలో ఇజ్రాయెల్ నుండి సహాయ సహకారాలను రహస్యంగా తీసుకుంటూ బహిరంగంగా ఆ దేశానికి దగ్గరవలేదు. రాజీవ్ గాంధీ హయాంలో సాంకేతిక సహకారం నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో సంబంధాలు కొనసాగించాలని ఆలోచన వచ్చినా దౌత్య స్థాయి సంబంధాలకు ధైర్యం చేయలేదు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలతో పోలిస్తే పీవీ నరసింహారావు పాలనలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. అనంతరం అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ఏరియల్ షారోన్ భారత్‌లో పర్యటించి రెండు దేశాల మధ్య నూతన చరిత్రకు నాంది పలికారు. అయితే వామపక్షాల మద్దతుపై ఆధారపడిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో పరిమితంగానే మెలిగింది. బుజ్జగింపు రాజకీయాలకు ప్రాధాన్యతిచ్చే కాంగ్రెస్, వామపక్షాలు దేశ ప్రయోజనాలను విస్మరించి పాలస్తీనాకు మద్దతిస్తూ ఇజ్రాయెల్‌తో మైత్రీకి వెనకడుగులు వేశాయి.

కోటి జనాభా మాత్రమే ఉండే చిన్న దేశమయిన ఇజ్రాయెల్ సాంకేతిక రంగాన్ని సద్వినియోగం చేసుకుంటూ సాధిస్తున్న ప్రగతి ప్రపంచానికి ఆదర్శం. ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినా తన సంస్కృతికి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ముస్లిం దేశాలతో వారి నిత్య పోరాటం స్ఫూర్తిదాయకం. అత్యంత పొడి వాతావరణం ఉండే ఆ దేశంలో ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో విప్లవాన్ని సృష్టించింది. గంటన్నరలో ఆ దేశంలో ఒకవైపు నుండి మరోవైపుకు వెళ్లవచ్చు. అక్కడ ఒకవైపు పూర్తిగా ఎడారి, ఇసుక బీచ్‌లు ఉంటే, మరోవైపు మంచుతో కూడిన పర్వతాలు ఉంటాయి. ఇంతటి భిన్నవాతావరణంలో ఇజ్రాయెల్ వ్యవసాయంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. టెక్నాలజీ విషయంలో ఆ దేశానికి ఎదురే లేదు. చిన్న దేశమైనా అక్కడ ఏకంగా మూడు వేలకుపైగా హైటెక్ స్టార్టప్‌లు ఉండడం విశేషం. మరోవైపు చుట్టూ శత్రు దేశాలతో ఎప్పుడూ యుద్ధానికి సన్నద్ధంగా ఉండే ఇజ్రాయెల్ అత్యంత శక్తివంతమైన ఇంటెలిజెన్స్‌తో బలమైన రక్షణ వ్యవస్థను కలిగి ఉంది. అత్యంత రహస్యమైన ఇజ్రాయెల్ మోసాద్ నిఘా వ్యవస్థకు ప్రపంచ వ్యాప్తంగా నెట్‌వర్క్ ఉంది. ఆధునిక టెక్నాలజీతో డ్రోన్లు, లేజర్ ఆయుధాలు, ఏఐ వార్ ఫేర్ వంటివి ఇజ్రాయెల్ రక్షణ రంగాన్ని బలోపేతం చేశాయి.

ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఇజ్రాయెల్‌తో మైత్రీ కొనసాగిస్తూ ప్రధానంగా రక్షణ రంగంలో సహాయ సహకారాలు అందించుకోవాలనే సంకల్పంతో భారత ప్రధాన మంత్రిగా పగ్గాలు చేపట్టిన నరేంద్ర మోదీ వ్యూహాత్మకంగా అడుగులేశారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ ఆహ్వానం మేరకు నరేంద్ర మోదీ జూలై, 2017లో ఆ దేశంలో పర్యటించడంతో ఇటు ఇంటా అటు బయట దుమారమే రేగింది. భారత్‌లోని ముస్లింలు నొచ్చుకుంటారని పాలస్తీనా పాట పాడే మన దేశంలోని రాజకీయ పార్టీలు దీన్ని తప్పు పట్టాయి. మరోవైపు అరబ్ దేశాలు కూడా నన్నాయి నొక్కులు నొక్కాయి. అయితే మన దేశం ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన నరేంద్ర మోదీ చాకచక్యంగా ఇజ్రాయెల్‌కు స్నేహ హస్తం అందిస్తూనే, మరోవైపు అరబ్ దేశాలతో కూడా మైత్రీని కొనసాగించారు. దీంతో రక్షణ రంగం, వ్యవసాయం, నీటి నిర్వహణ, సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాల్లో నూతన దశ ప్రారంభమైంది. తర్వాత జనవరి, 2018 లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ భారత్‌లో పర్యటించడంతో రెండు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యింది. దీనికి కొనసాగింపుగా 2026 ఫిబ్రవరి 18, 19 తేదీల్లో రెండోసారి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడంతో రెండు దేశాల మధ్య

కీలకాంశాలపై వ్యూహాత్మకమైన నిర్ణయాలు జరిగాయి. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి పగ్గాలు చేపట్టకముందే ఇజ్రాయెల్‌తో సంబంధాలపై దృఢవైఖరి కలిగి ఉండటం విశేషం. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2006లో ఇజ్రాయెల్ దేశంలో పర్యటించారు. అప్పుడే ఆయన ఇజ్రాయెల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌లో వినియోగించుకోవాలని నిర్ణయించారు.

నరేంద్ర మోదీ 2017 తొలి చారిత్రాత్మక ఇజ్రాయెల్ పర్యటనకు కొనసాగింపుగా 2026లో రెండోసారి నిర్వహించిన పర్యటన రెండు దేశాలకు బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. రెండోసారి పర్యటనకు వెళ్లిన నరేంద్ర మోదీకి

ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన గౌరవం దక్కింది. నరేంద్ర మోదీని ఇజ్రాయెల్ దేశంలో అత్యున్నత పురస్కారం అయిన 'స్పీకర్ ఆఫ్ ది కెనెసెట్ మెడల్' తో సత్కరించారు. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే పాలస్తీనా కూడా 2018లో ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కలర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ పాలస్తైన్' అవార్డును మోదీకి అంద జేసింది. పరస్పరం ఘర్షణ పడే ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాలు నరేంద్ర మోదీకి వారి దేశాల అత్యున్నత పురస్కారాలను ఇవ్వడం భారత్‌కు గర్వకారణం. అంతేకాక ఆయా దేశాల మధ్య ఎలాంటి వైఖరి ఉన్నా భారత్‌కు తమ ప్రయోజనాలే ముఖ్యమనే మోదీ వైఖరీ కూడా ఈ సందర్భంగా స్పష్టం అవుతుంది.

ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించే అవకా శాన్ని నరేంద్ర మోదీ సద్వినియోగం చేసుకుంటూ రెండు దేశాలు ఎదుర్కొంటున్న ఉగ్రవాదం పెనుముప్పు గురించి సభలో మాట్లాడారు. ఉగ్ర వాదంపై పోరులో రాజీలేదని చెబుతూనే, టెర్ర రిజంపై ద్వంద్వ వైఖరి కొనసాగించే దేశాల తీరును ఎండగట్టారు. రెండు దేశాలు శాంతిని పెంచడంతో పాటు రక్షణ, వ్యవసాయం, వాణిజ్యం, టెక్నాలజీ అన్ని రంగాల్లో కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. మోదీ పర్యటనతో భారత్‌కు టెక్నాలజీ, రక్షణ రంగాల్లో ఇజ్రాయెల్ నమ్మకమైన మిత్ర దేశంగా ఆవిర్భవించింది. మోదీ, నెతన్యాహూ కీలక భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఏఐ, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, నీటి వ్యవస్థ, వ్యవసాయం తదితర రంగాలపై పరస్పర సహకారాన్ని పటిష్టం చేసుకోవడమే లక్ష్యంగా ఒప్పందాలు కుదుర్చు కున్నాయి. వీరి భేటీ సందర్భంగా అమెరికా–ఇరాన్ ఘర్షణ అంశంతో పాటు మధ్య ఆసియా పరిణా మాలు, సంక్షోభాలు కూడా చర్చకు వచ్చాయి.

ఆర్థిక సహకారంలో భాగంగా పరస్పరం పెట్టుబడులను ప్రోత్సాహించుకోవాలని నిర్ణయించు కున్న రెండు దేశాలు ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. భారత్ యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రారంభించాలని నిర్ణయించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదనకు ఆధునిక సాంకేతిక సాయం కోసం 'సెంటర్స్ ఆఫ్ ఎక్సెలెన్స్' ను ఏర్పాటుచేయాలని రెండు దేశాలు నిర్ణయించాయి. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో పురోగతి సాధించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా అనేక రాష్ట్రాల్లో ఇండో–ఇజ్రాయెల్ అగ్రికల్చర్ సెంటర్లు ప్రారంభించనున్నారు. నీటి శుద్ధి రీసైక్లింగ్ టెక్నాలజీతో పాటు తాగు నీటి కొరత పరిష్కారానికి రెండు దేశాలు సాయం చేసుకోను న్నాయి. స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ రంగంలో భాగ స్వామ్యం నెలకొల్పుకోవాలని, ఏఐ, సైబర్ సెక్యూరిటీ పెంపొందించుకోవడానికి రెండు దేశాలు సంయు క్తంగా పరిశోధన ప్రాజెక్టులు చేపట్టనున్నాయి. వాణిజ్య రంగంలో భాగంగా హైటెక్, ఫార్మా విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉభయ దేశాలు అంగీకరించాయి. ఇరు దేశాల మధ్య 2017 నుండి ఏఐ, సైబర్ సెక్యూరిటీ బయోటెక్, సంయుక్తంగా ఆర్ అండ్ డీ నిధులు వెచ్చింపు, యూనివర్సిటీ–స్టార్టప్‌ల భాగస్వామ్యం, 2018 నుండి ఇన్నోవేషన్, ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ రంగాల్లో సహకారం వంటి కీలక ఒప్పందాలు ఇప్పుడు 2026లో మోదీ ఇజ్రాయెల్ పర్యటనతో మరింత బలోపేత మయ్యాయి.

రక్షణ రంగంలో ఇజ్రాయెల్ భారత్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఇజ్రాయెల్‌తో అవగాహనకు ప్రధాని నరేంద్ర మోదీ అధిక ప్రాధాన్యతను ఇచ్చారు. నిఘా వ్యవస్థలో భాగంగా ఉగ్రవాదంపై సమాచార మార్పిడి చేసుకోవడంతో పాటు భద్రత సంస్థల మధ్య సమన్వయం ఏర్పర్చు కోవడమే కాకుండా టెర్రరిజంపై అంతర్జాతీయ వేదికలపై ఒకే అభిప్రాయం కలిగి ఉండాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. రక్షణ రంగంతో పాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారం పటిష్టతపై ఇరుదేశాల ప్రధానులు చర్చించారు. ఇజ్రాయెల్ నుండి భారత్‌కు అత్యాధునిక ఆయు ధాలు, నిఘా వ్యవస్థలు, డ్రోన్లు, మిస్సైల్ టెక్నాలజీలో సహకారంపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

నిఘా, రక్షణ విభాగాల్లో భారత్, ఇజ్రాయెల్ మధ్య సహకారం ఎంత కీలకమో ఇటీవల పాకిస్తాన్‌పై మనం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో నిరూపితమైంది. పాక్‌పై దాడుల్లో భారత్‌కు ఇజ్రాయెల్ అందించిన సహకారం కీలక పాత్ర పోషించింది. శాటిలైట్ సాంతికతతో ఉగ్రవాద శిబిరాల గుర్తింపుతో పాటు దాడి చేసే స్పష్టమైన సమయం భారత్‌కు ఉపయోగపడింది. భారత్ వాడిన హీరాన్ డ్రోన్ల వినియోగంతో పాటు నైట్ విజన్ గాగుల్స్‌తో ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంలో ఇజ్రాయెల్ టెక్నాలజీ సాయమైంది. అంతే కాక ఇజ్రాయెల్ అందించిన స్నైపర్ రైఫిల్స్, స్పెషల్ గన్స్‌తో లక్ష్య ఛేదన తేలికైంది. ఉగ్రవాదులపై దాడుల్లో రక్షణ, నిఘా రంగాల్లో ఇజ్రాయెల్‌కు ఉన్న అపార అనుభవం ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌కు తోడ్పడింది.

దేశ స్వాతంత్ర్యం అనంతరం బుజ్జగింపు రాజకీయాలతో ఇజ్రాయెల్‌తో మైత్రీకి గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వెనకడుగు వేశాయి. దీనికి భిన్నంగా ప్రస్తుతం నరేంద్ర మోదీ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ధృఢ సంకల్పంతో వ్యవహరిస్తున్నారు. భారత దేశ వాతావరణ, ప్రకృతి పరిస్థితుల్లో వ్యవసాయం రంగంలో, వాణిజ్యపరంగా ఆధునిక సాంకేతికతలో మన దేశం సరిహద్దుల్లో ఉన్న మత ఛాందస ఉగవ్రాదుల నేపథ్యంలో రక్షణ, నిఘా విభాగాల్లో దేశ ప్రయోజనాలే లక్ష్యంగా వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ ప్రత్యేక కృషి తీసుకొని ఇజ్రాయెల్‌తో సత్సం బంధాలు కొనసాగిస్తున్నారు. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లోనే కాకుండా వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కూడా దేశ ప్రయోజనాలకు ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కచ్చితంగా తోడ్పడుతాయని ఆశిద్దాం.

– శ్రీపాద

రాష్ట్రపతి భవన్‌లో

చక్రవర్తి రాజగోపాలాచారి బస్ట్ పరిమాణంలోని విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ఫిబ్రవరి 23న ఆవిష్కరించారు. రాజగోపాలా చారి లేదా రాజాజీ స్వతంత్ర భారత దేశంలో గవర్నర్ జనరల్ (1948–1950) పదవిని చేపట్టిన ఏకైక భారతీయుడు. అశోక మంటపం దగ్గరి ప్రధాన మెట్ల దారి వద్ద ఈ విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు. మొదటిసారి రాష్ట్రపతి భవన్‌లోని సాంస్కృతిక కేంద్రంలో రాజాజీ ఉత్సవాలు (ఫిబ్రవరి 24–మార్చి1) నిర్వహిస్తున్న సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిపించారు. ఇప్పటి వరకు అక్కడ బ్రిటిష్ ఆర్కిటెక్ట్ ఎడ్విన్ ల్యుటెన్స్ విగ్రహం ఉండేది. ఎదురుగా గాంధీజీ విగ్రహం ఉంటుంది. దేశంలో వలసవాద అవశేషాలను తొలగిస్తున్న కార్యక్రమంలో భాగంగానే ల్యుటెన్స్ విగ్రహం తొలగించి, రాజాజీ విగ్రహం ఆవిష్కరించారు. రాజాజీ రచనలు, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలియచేసే ఫోటోలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, విదేశ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ సుబ్రహ్మణియం జైశంకర్, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర సమాచార, ప్రసార సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్, రాజాజీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. భారతదేశాన్ని వలస జాడల నుంచి విముక్తం చేయడానికి జరుగుతున్న కృషిలో ఇది చెప్పుకోదగిన చర్య అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్‌గా రాజాజీ ఒకప్పుడు వైస్రాయ్ హౌస్ అని పిలుచుకున్న రాష్ట్రపతి భవన్‌లో ప్రవేశించారు. అప్పుడు ఆయన రామకృష్ణ పరమహంస, గాంధీజీ చిత్రపటాలను తన గదిలో ఏర్పాటు చేయించుకున్నారని ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో గుర్తు చేశారు. ఒకప్పుడు రాష్ట్రపతి భవన్ నిండా భారతదేశాన్ని దోచుకు తిన్న అధికారుల ఫోటోలు వేలాడుతూ ఉండేవి. ఇప్పుడు వాటి స్థానంలో పరమ వీర్‌చక్ర పురస్కారాలు పొందిన యోధుల ఫోటోలు వచ్చాయి. మన పురాతన భాషలలోని గ్రంథాలు, ఇతర తాళపత్ర గ్రంథాలు భద్రపరచడానికి రాష్ట్రపతి భవన్‌లో గ్రంథ కుటీర్‌ను ఏర్పాటు చేశారు. ఇది రాష్ట్రపతి భవన్ కాదని, దేశానికి చెందినదని, ప్రజలందరిదేనని ముర్ము

దేశ విభజన – సీఆర్

చక్రవర్తి రాజగోపాలాచారి (1878–1972) దక్షిణ భారతదేశంలో జరిగిన స్వాతంత్ర్య పోరాట సారథులలో ప్రముఖులు. రాజాజీగా, సీఆర్‌గా ప్రజలు పిలుచుకున్న రాజగోపాలాచారి గాంధీజీ ఆత్మసాక్షి నిర్దేశకునిగా పేర్గాంచారు. గాంధీజీకి ఆయనకు అత్యంత సాన్నిహిత్యం ఉండేది. గాంధీజీ కారాగారంలో ఉంటే, యంగ్ ఇండియా సంపాదకత్వ బాధ్యతలు రాజాజీ స్వీకరించేవారు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చినప్పుడు వేదారణ్య సత్యాగ్రహం నిర్వహించారు. సహాయ నిరాకరణోద్యమంలో, రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో, వైకోమ్ సత్యాగ్రహంలో కీలకంగా వ్యవహరించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ప్రధాన మంత్రిగా (1937–1939) ఆయన అనేక సంస్కరణలు చేపట్టారు. ఆలయ ప్రవేశ చట్టం తీసుకువచ్చి, అందరికీ దైవదర్శన భాగ్యం కలిగించారు. కేంద్ర హోంమంత్రిగా పనిచేశారు. ఆయన స్వేచ్ఛాజీవి. కాంగ్రెస్‌తో అంత అనుబంధం ఉన్నా, గాంధీజీతో అంత సాన్నిహిత్యం ఉన్నా కొన్ని విషయాలలో విభేదించారు. కేంద్రీకృత సామ్యవాద ప్రణాళికలను వ్యతిరేకించారు. అందుకే 1959లో స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేశారు. వ్యక్తి స్వేచ్ఛకు, సరళీకృత ఆర్థిక వ్యవస్థకు స్థానం కల్పించాలని ఆశించారు.


రాజాజీ

భారత స్వాతంత్ర్య పోరాటం అంతిమ దశలో వెలువడిన రాజాజీ ప్రణాళిక చాలా ముఖ్యమైనది. రెండో ప్రపంచ యుద్ధం, ఆ యుద్ధంలో పాల్గొన్న జపాన్ ఆసియాలో వీర విహారం చేయడం, లాహోర్ సమావేశాలలో (1940, మార్చి) ముస్లిం లీగ్ పాకిస్తాన్ ఏర్పాటు అనివార్యమని తీర్మానించడం, విశాఖపట్నం, మద్రాస్, కాకినాడ పట్టణాల మీద జపాన్ నౌకలు తూర్పు తీరానికి రావడం, విమానాలు బాంబులు ప్రయోగించడం (ఏప్రిల్ 6,1942) వంటి చారిత్రక ఘట్టాల నేపథ్యంలో రాజాజీ ఒక ప్రణాళికను తయారు చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అయోమయ స్థితిని ఎదుర్కొంటున్న ఇంగ్లండ్ నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం తెచ్చుకోవడం, అంతకు ముందు ఒక తాత్కాలిక జాతీయ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడడం రాజాజీ ప్రయత్నాన్ని వేగవంతం చేశాయనాలి. ప్రతిష్టంభనకు సంబంధించి భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల నడుమ ఏర్పడిన ప్రతిష్టంభనకు విరుగుడుగా రాజాజీ తన ప్రణాళికను ముందుకు తెచ్చారు. ముస్లిం లీగ్ పాకిస్తాన్ కోరికకు సంబంధించి, అంటే దేశ విభజనకు సంబంధించి అప్పుడు బయటకు వచ్చిన నాలుగు ప్రణాళికలలో రాజాజీ ప్రణాళిక ఒకటి. అవి–సీఆర్ ఫార్ములా (1944), వేవెల్ ప్రణాళిక (1945), కేబినెట్ మిషన్ (1946), మౌంట్‌బాటన్ ప్రణాళిక (1947). సీఆర్ ఫార్ములా లేదా రాజాజీ ప్రణాళిక మొదటి స్థానంలోనే ఉన్నా దీనిపై తగిన చర్చ కనిపించదు. ఈ నాలుగు దేశ విభజనను సూచన ప్రాయంగా చెప్పినవే. మూడు వలస ప్రభుత్వ ప్రతిపాదనలు. ఒకటి రాజాజీ ప్రణాళిక. ఆయన ప్రణాళికపై నాటి చారిత్రక పరిస్థితులను బట్టి అంచనాకు రావాలి. రెండో ప్రపంచ యుద్ధంలో ఇంగ్లండ్ పరిస్థితి దిగజారింది. అలాంటి సమయంలోనే మన తూర్పుతీర సముద్ర జలాలలోకి జపాన్ నౌకలు వచ్చాయి. ఇంగ్లండ్ ఓడిపోతే, జపాన్ చేతికి భారత్ వెళ్లిపోతుందన్న భయాలు ఆనాడు గాఢంగా ఉన్నాయి. జిన్నా తన డిమాండ్‌కు పదునుపెడుతున్నాడు. కానీ కాంగ్రెస్‌లోని హిందూ ముస్లిం నాయకులు ద్విజాతి సిద్ధాంతానికి, దేశ విభజనకు వ్యతిరేకంగానే ఉన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం తరువాత కాంగ్రెస్‌ను నిషేధించారు. గాంధీ సహా నేతలంతా కారాగారాలలో ఉన్నారు. కేంద్రంలో ఏర్పాటయ్యే తాత్కాలిక ప్రభుత్వంలో చేరడానికి ముస్లింలీగ్ నాయకుడు జిన్నా పితలాటకం పెట్టారు. ఆ నేపథ్యంలో రాజాజీ ప్రణాళిక వచ్చింది. ఏమిటి రాజాజీ ప్రణాళిక?

భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆంగ్లేయుల మీద కాంగ్రెస్, ముస్లిం లీగ్ కలసి ఐక్యంగా పోరాడాలి.

కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు ముస్లిం లీగ్ కాంగ్రెస్‌తో సహకరించాలి. ప్రభుత్వంలో ఆ రెండు

రాజాజీ విగ్రహం

వ్యాఖ్యానించారు. ఇదే కాకుండా, మన పురాతన సంస్కృతిని తెలియచేసే గ్రంథాల కోసం సిమ్లా, హైదరాబాద్, డెహ్రాడూన్‌లలోని రాష్ట్రపతి నిలయాలను ప్రజలు సందర్శించవచ్చునని వెల్లడించారు. వలసవాద జాడలను నిర్మూలించడానికి మోదీ ప్రభుత్వం రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌లుగా మార్చింది. ప్రధానమంత్రి కార్యాలయం పేరు సేవాతీర్థ అయింది. కేంద్ర సచివాలయం కర్తవ్య భవన్ అయింది.

బ్రిటిష్ కాలంలోనే కాకుండా, స్వతంత్ర భారతదేశం లోను దుర్భిక్షాలు ఏర్పడినాయని, సాటి భారతీయుల బాధను అర్థం చేసుకున్న రాజాజీ రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలోనే సేద్యం చేయించారని గుర్తు చేశారు

రాష్ట్రపతి. తానే నాగలి పట్టి పొలం దున్ని, గొప్ప మార్గదర్శకునిగా మిగిలారని తెలియచేశారు. మన స్వదేశీ, ఆత్మ నిర్భర భారత్ చింతనల వెనుక రాజాజీ ఆలోచనలు ఉన్నాయని అన్నారు. గాంధీజీకి అత్యంత సన్నిహితంగా ఉండేవారాయన.

రాజగోపాలాచారిది ఆధునిక భారతదేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానం. తమిళనాడు నుంచి వచ్చిన ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు. న్యాయవాది, రచయిత, సంగీత విమర్శకుడు. పరి పాలనాదక్షుడు. రామాయణం, భారతం ఇంగ్లిష్‌లో తనదైన శైలిలో రాశారు. అవే రాజాజీ రామాయణం, రాజాజీ భారతం. భారతీయ తాత్విక, ఆధ్యాత్మిక చింతన గురించి ఆయన అందించిన రచనలు, ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాటలకు ఇచ్చిన పరిచయం ఇప్పటికీ స్మరణీయంగానే ఉన్నాయి. ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం 1954లో భారతరత్న పురస్కారంతో సత్కరించింది.

విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రణాళిక

సంస్థల వారు సభ్యులుగా ఉండాలి.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత భారత్‌లో ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో ముస్లిమేతరులకు కూడా ఓటు హక్కు ఇస్తూ సార్వత్రిక ఓటింగ్ పద్ధతిలో ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయ సేకరణ) చేయాలి. ముస్లింలకు ప్రత్యేక దేశం అవసరమా కాదా అన్న అంశం మీద ఈ ప్రజాభిప్రాయసేకరణ జరగాలి. ఓటింగ్ నిర్వహించడానికి ముందే అదే అంశం (ముస్లింలకు ప్రత్యేక దేశం) మీద అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకోవాలి. ఈశాన్య, వాయువ్య భారతదేశంలో ఎక్కడ ముస్లింలు అత్యధికంగా ఉన్నారో గుర్తించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.

ఒకవేళ విభజనను ఆమోదించినట్టయితే, కమ్యూనికేషన్లు, రక్షణ, వాణిజ్యాలు తదితర అంశాల మీద రక్షణకు ఉమ్మడిగా ఒక ఒప్పందం చేసుకోవాలి.

ఇదంతా విఫలమైన పక్షంలో ఒక తాత్కాలిక ఏర్పాటు చేసుకోవాలి. దానితో అత్యవసర ప్రయోజనాలను రక్షించుకోవాలి. జనాభా మార్పిడి ఆలోచన ఉంటే అది కచ్చితంగా స్వచ్ఛందంగానే జరగాలి.

అయితే పైన చెప్పుకున్న వాటిలో ఏది విజయవంతం కావాలన్నా మొదట బ్రిటన్ మనకు అధికార బదలీ చేసినప్పుడే సాధ్యం.

తన ప్రణాళిక గురించి ఆగాఖాన్ భవంతిలో నిర్బంధంలో ఉన్న గాంధీజీకి రాజాజీ తెలియచేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్టయిన గాంధీజీ, కస్తూర్బా, సరోజినీ నాయుడు తదితరులంతా అక్కడే ఉన్నారు. ఈ ప్రణాళికకు గాంధీజీ ఆమోదం తెలిపారు. అయితే జిన్నా రాజాజీ ప్రణాళికను ఆమోదించలేదు. కానీ 1944లో గాంధీ-జిన్నా చర్చలకు ఇది దోహదం చేసింది.

కానీ జిన్నా వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ద్విజాతి సిద్ధాంతాన్ని అంగీకరించాలని పట్టుపట్టాడు. ఇక ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో రిఫరెండం నిర్వహించవలసి వస్తే అందులో ముస్లింలకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని కూడా జిన్నా చెప్పాడు. ఇక జాతీయ ప్రభుత్వం ఏర్పాటు గురించి తనకు ప్రత్యేక ఆసక్తి ఏమీ లేదని చెప్పాడు. అలాగే ఇంగ్లండ్ నుంచి స్వాతంత్ర్యం తెచ్చుకోవడం కంటే, ముస్లింలకు ప్రత్యేక దేశం తెచ్చుకోవడమే తనకు ప్రధానమని తెలియ చేశాడు. అది ఈ దేశం నుంచి బ్రిటిష్ జాతి వైదొలగడానికి ముందే జరగాలని కూడా చెప్పాడు.

జిన్నా మాత్రమే కాదు, సిక్కులు కూడా రాజాజీ ప్రణాళికను వ్యతిరేకించారు. ఎందుకంటే, పంజాబ్‌ను చీల్చడం వారికి ఆమోదయోగ్యం కాదు. వీరితో పాటు ఇండియన్ నేషనల్ లిబరల్ ఫౌండేషన్ నాయకుడు వీఎస్ శ్రీనివాసశాస్త్రి, హిందూ మహాసభ నేతలు వినాయక్ దామోదర్ సావర్కర్, శ్యామాప్రసాద్ ముఖర్జీ కూడా రాజాజీ ప్రణాళికను వ్యతిరేకించారు.

ముస్లింలు అధికంగా ఉన్నట్టు జిన్నా ప్రకటించుకుంటున్న ప్రాంతాలలో హిందువులు కూడా ఉన్నారని పరోక్షంగా తెలియచేయడమే రాజాజీ లక్ష్యమని విశ్లేషకులు చెబుతారు. అందుకే ఆయన ముస్లింలతో పాటు ముస్లిమేతరులకు కూడా అభిప్రాయసేకరణలో ఓటు హక్కు ఇవ్వాలని కోరారు. కానీ దీనిని జిన్నా మొదటే వ్యతిరేకించాడు. తాత్కాలిక ప్రభుత్వంలో స్థానం సంపాదించుకోవడం కంటే, బయట ఉండి ముస్లింలకు ప్రత్యేక దేశం సాధించుకోవడమే ప్రధానమన్న ఆలోచన జిన్నాది. కాబట్టి రాజాజీ ప్రణాళిక అంతకాలం సాగించిన ముస్లిం లీగ్ ఉద్యమానికి బ్రేకులు వేయగలుగుతుంది. మరొక కొత్త దశకు కూడా తీసుకుపోయి ఉండేదేమో కూడా. అసలు వేరే దేశంగా ఏర్పాడాలని ముస్లింలు భావిస్తుంటే ఇక రక్షణ, వ్యాపార వాణిజ్య కమ్యూనికేషన్ రంగాలలో ప్రత్యేక ఒప్పందాలు ఎందుకు అన్నది కూడా జిన్నా ప్రశ్న.

రాజాజీ ప్రణాళిక విఫలం కావడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే జిన్నా ప్రత్యేక దేశం ఆలోచన తప్ప మరొక దానిని అంగీకరించడం లేదు. ప్రతిష్టంభన నివారణకై జరిగిన భూలాభాయ్ దేశాయ్ (కాంగ్రెస్), లియాఖత్ ఆలీ ఖాన్ (లీగ్) చర్చలు కూడా విఫలమైనాయి. రెండో ప్రపంచ యుద్ధం పుణ్యమా అంటూ ఇంగ్లండ్ నుంచి జపాన్ చేతికి భారత్ వెళ్లిపోకుండానే స్వాతంత్ర్యం తేవాలన్న రాజాజీ యోజన గొప్పది.

– జాగృతి డెస్క్

హృదయ బంధీ..

'మీకు అభివాదాలు' అంటూ మొదలైంది ఆ లేఖ.

'వైద్యం అంటే నాకు ప్రాణం. నేను ఇపుడు వైద్యవిద్యలోనే ఉన్నాను. మీరు మొట్టమొదటిసారిగా అందరూ మహిళా వైద్యులతోనే నడిచే వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని నాకూ తెలుసు. విద్యార్థినినీ అయినా నేనూ మీ శిబిర సేవలో పాల్గొంటాను. దయతో నాకు అనుమతి ఇవ్వండి. అన్నట్లు, నేనూ మీ మహిళా వైద్యకళాశాలలో చదువుతున్న అమ్మాయినే' అని కొనసాగింది ఆ లేఖంతా. ఆ విద్యార్థిని పేరు ఆనందీబాయి. ఆ సంస్థ అమెరికాలోని పెన్సిల్వేనియా మహిళా వైద్యకళాశాల. ఆమె లేఖ రాసింది అదే కాలేజీ డీన్ రెచెల్ బాడ్లీకి!

'ఎవరీ అమ్మాయి?' అనుకున్నారు డీన్. 'ఇక్కడే ఈ కాలేజీలోనే తను చదువుతూ ఉంటే, వైద్యశిబిరంలో పాల్గొనేందుకు అభ్యంతరం ఏముంటుందీ?' అని ప్రశ్నించుకున్నారు. తీరా వాకబు చేస్తే....

ఆనందీబాయి స్వస్థలం మహారాష్ట్రలోని పుణె. భర్త గోపాలరావు, చిన్నపాటి ఉద్యోగి. అదీ తరచుగా బదిలీలు జరిగే ఉద్యోగం. ఎంత పని ఒత్తిడి ఉన్నా, కుటుంబానికి తగినంత సమయం కేటాయించే వ్యక్తి. భార్య ఆనందీకి చదువుమీద ఉన్న అనురక్తిని గ్రహించారు. పలు భాషలు నేర్చుకునేలా చేశారు. ఆ దంపతుల జీవితంలో పెనువిషాదం ఏమిటంటే, పుట్టిన బిడ్డ కొద్దిరోజుల్లోనే వ్యాధిబాధతో మరణించడం!

ఎంతగానో కుంగిపోయిన ఆనందీ 'అసలు ఏమిటీ వ్యాధులూ బాధలూ' అని మానసికంగా తల్లడిల్లారు. తను వైద్యురాలు కావాలని నిర్ణయించుకున్నారు. ప్రయత్నంలో భాగంగా, అమెరికాలోని వైద్యకళాశాలకు దరఖాస్తు చేసుకున్నారు. అదే పెన్సిల్వేనియా! తను దరఖాస్తుదారే అయినా, ఆ కళాశాల విద్యార్థినే అన్నంత విశ్వాసాన్ని కనబరిచారు. మహిళా వైద్య శిబిర నిర్వహణలో తనవంతు సేవ అందించాలనే అలా డీన్‌ని అభ్యర్థించారు. 'అంతా అర్థమైంది. మీరు శిబిర సేవలు అందించండి' అని ప్రత్యుత్తరం!

ఆనందీ మరణించింది ఫిబ్రవరి 26న. 138 సంవత్సరాల కిందట. మరణించే నాటికి ఆమె వయసు 21 సంవత్సరాలు.

ఆనందీ అసలు పేరు యమున. తల్లిదండ్రుల పెట్టింది ఆ పేరే. ఎప్పుడూ ఉల్లాసంగా కనిపించే ఆ పిల్లను చూసి 'ఆనందీ' అని పిలిచేవారు. అందువల్ల ఆమెకి ఆ పేరే స్థిరపడింది. భర్త పేరుతో కలగలిపి ఆనందీ గోపాల్. మన దేశం నుంచి విదేశానికి వెళ్లి, అక్కడి వైద్యశాస్త్రంలో పట్టా సాధించుకున్న తొలి వైద్యురాలు.

పెన్సిల్వేనియాలో ప్రవేశం ఆనందీ వృత్తి జీవితాన్ని పెనుమలుపు తిప్పింది. అంతకన్నా మిన్నగా ముందస్తుగా ఆమె తన ప్రాంతంలో చేసిన ప్రసంగంతో అనంత స్పందన అందుకుంది. 'నేను భారతీయురాలిని. ఇక ఆధునిక వైద్యశాస్త్రాన్ని అమెరికాలో అభ్యసిస్తాను. అన్ని మెళకువలూ తెలుసుకుంటాను. తిరిగి మన దేశానికి వచ్చి, ఏకంగా మహిళా వైద్యకళాశాల ఆరంభిస్తాను. ఎందుకంటారా? సేవలు అక్కడికంటే ఇక్కడే ఎక్కువ అవసరం!'

ఈ మాటలు మహారాష్ట్రతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో ఉంటున్న భారతీయసంతతివారిలో ఉత్సుకత, ఉత్సాహం కలిగించాయి. ఆర్థికంగానే కాక అన్ని విధాలా ఊతం అందిస్తామని ఎంతరెందరో ముందుకొచ్చారు. అంతటి ప్రోత్సాహ ఫలితంగానే, ఆనందీ అమెరికా ప్రవేశం! అప్పటికే భర్తకు ఉద్యోగరీత్యా కలకత్తాకు బదిలీ అయింది. అక్కడి నుంచి నౌకలో బయల్దేరారు ఆమె. న్యూయార్క్ చేరుకుని, అటు తర్వాత పెన్సిల్వేనియాలో అడుగుపెట్టారు.

అసలే ఆంగ్లేయుల పాలనా కాలం. అల్లకల్లోల వాతావరణం. స్వదేశం నుంచి పరదేశానికి ఆమె పయనం ఎన్నో ప్రతికూలతల మధ్య కొనసాగింది. మహిళా విద్యకు అడుగడుగునా అవరోధం!

కొందరు ఈసడించారు. ఇంకొందరు నిరుత్సాహపరిచారు. మరికొంతమంది అడ్డు తగిలారు. మరికొందరైతే దూషణలకు దిగి, ఆనందీని నిర్బంధించినంత పనిచేశారు. విదేశంలోనూ అంతే.

. ఆనందీ

అమెరికావాసులు కొందరైతే ఆమె మీద నోకాశ్రయంలోనే రాళ్లు విసిరారు. 'భారతీయురాలు ఇక్కడికి రావడమా' అంటూ నిందారోపణలతో దాడికి తెగబడ్డారు. వెనకడుగు వేయలేదు ఆనందీ!

ఎందుకూ అంటే – ఆమె విషాదీ కాదు. వెన్ను చూపే అలవాటు ఆమెకి లేదు. మహిళా శక్తి! మడమ తిప్పని వ్యక్తి.

న్యూయార్క్‌లో ఆమెకి ఒకరిద్దరు మనసారా స్వాగతం పలికారు. ఆత్మీయతను పంచారు. పెన్సిల్వేనియా వైద్యకళాశాలవారూ జత చేరారు. ఉపకారవేతనం మంజూరు చేశారు.

అప్పుడు ఆనందీకి 19 ఏళ్లు. వైద్యవిద్యను అభ్యసించింది రెండేళ్లు. అమెరికాలో జీవితం ఏ విధంగా చూసినా అసాధారణమే! చలి పులి చంపేస్తుంటుంది. మంచు తాకిడి నిత్య నరకం చూపిస్తుంటుంది. అన్నింటినీ తట్టుకున్నారామె. శీతల రాకాసి కోరల నుంచి బయటపడాలని ఎన్నో మార్లు ప్రయత్నాలు చేస్తూనే వచ్చారు. చేసిందంతా నిరంతర పోరాటమే!

అక్కడ ఆమె చదువు నిరవధికంగా సాగింది. పగలూ రాత్రీ పరిశోధనలూ ప్రయోగాలతో కాల మంతా గడిచింది. పరిస్థితులు ఎలా ఉన్నా, ఆమెది గట్టి పట్టుదల. తను చదువుకు సాకారం భారత్‌లోనే అన్నదే స్థిర సంకల్పం. అదీ తన ఘనత.

అవరోధాలను అధిగమించడం అంటే ఏమిటో ఆమె నుంచే తెలుసుకోవాలి ఎవరైనా. అమెరికాలో విద్యాభ్యాసం పూర్తయింది. తుది పరీక్షలు చక్కగా రాశారు. ఉత్తమ ఫలితం తథ్యమనీ ఆశించారు.

కల నెరవేరింది. వైద్య విద్యలో ఆనందీకి డాక్టరేట్! పట్టా అందుకునేనాడు ఆనందం అంబరమంటింది. డిగ్రీ ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా ఏర్పాటైంది.

ప్రశంసలతో ముంచెత్తారందరూ. ఆనందీ ఓ ఆశాదీపమన్నారు. పాశ్చాత్య వైద్య విద్యను అభ్యసించిన, డాక్టర్ అనిపించుకున్న తొలి వనితా మూర్తిగా కితాబిచ్చారు. ఇవన్నీ లభించింది సహచర విద్యార్థినుల నుంచే! కళాశాల పెద్దలూ ఆశీస్సు లిచ్చారు.

ఇక్కడే మరొక ఆదర్శనీయను మనం గుర్తుచేసు కోవాలి. రమాబాయి సరస్వతి. సంఘ సంస్కర్త. మహిళలకు విద్య ఎంత అవసరమో

ఆనందీ మనోభావనలు, చేసిన వైద్య పరిశోధనల పరంపరలు చరిత్రలో సుస్థిరంగా నిలిచాయి. జీవితంలో తనకు ఎదురైన చేదు అనుభవ కారణంగా వైద్యవృత్తిని ఎంచుకోవడం, ఆ సేవలను స్వదేశంలో సాగించడానికి నడుం కట్టడం, అంతటి కృషిలో ఆఖరికి తన ప్రాణాన్నే కోల్పోవడం... ఎటువంటి ఉదాత్త జీవనం ఆమెది! ఎంతెంత ఉదాత్తం! అందువల్లనే దేశం ఆమెను ఎన్నో రూపాల్లో గుర్తు చేసుకుంటోంది..

తేల్చి చెప్పిన పండితురాలు. సాక్షాత్తు అంతటి విద్వాంసురాలే పట్టా ప్రదానోత్సవ సమావేశంలో ప్రసంగించారు. 'ఆనందీ! నువ్వు మా అందరి హృదయబందీవి' అని కొనియాడారు.

మరికొన్నాళ్లు గడిచాక, స్వదేశం వెళ్లడానికి సంసిద్ధమయ్యాక, ఆనందీకి మరో అవరోధం ఎదురైంది. చలి తీవ్రతను తట్టుకునేందుకు రోజూ ఇంట్లో వేసుకున్న పొగ ఆమెకి సరిపడలేదు. గది లోపలి ఫైర్ ప్లేస్ తగిన విధంగా లేనందున, పొగ ఎక్కువై ఊపిరితిత్తుల్లోకి చేరి, వ్యాధిగా పరిణ మించింది!

ఆమెకి డాక్టరేట్ ప్రదాన ఉత్సవానికి వచ్చిన భర్త అక్కడే మరికొంత కాలం ఉండిపోవాల్సి వచ్చింది. ఆనందీబాయికి అనారోగ్యం ఎక్కువవడం ఆయననీ తీవ్ర క్షోభకు గురిచేసింది. 'ఇప్పుడు ఏం చేయాలి, భారత్‌కు ఏ విధంగా తిరిగి వెళ్లాలీ' ఇదే... ఆ దంపతుల ఆలోచన! కాలమైతే ఆగదు కదా?

చిట్టచివరికి తిరుగు ప్రయాణం మొదలైంది. నౌకలో ఉండగానే, ఆనందీబాయి ఆరోగ్యం విషమించసాగింది. ఏదో విధంగా స్వస్థ లానికి చేరుకున్నారామె.

కలకత్తాకి చేరుకున్న తర్వాతా, అనారోగ్య పీడ వదిలిపోలేదు. ఆమె చిక్కి శల్యమయ్యారు. కొంత మంది శ్రేయోభిలాషులు తమవంతు పనులతో ఆమెకి స్వస్థత కలిగేలా ప్రయత్నించారు. ఎందరు ఎంతగా ప్రయత్నించినా, ఎన్ని రకాలుగా సాయపడాలని చూసినా, ఆ అన్నీ నిష్ఫలమై, ఒకరోజున శాశ్వత నిద్రలోకి జారుకున్నారు ఆనందీ!

ఆమె లేకున్నా, ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ ఉన్నాయి. ఆనందీ మనోభావనలు, చేసిన వైద్య పరిశోధనల పరంపరలు చరిత్రలో సుస్థిరంగా నిలిచాయి. జీవితంలో తనకు ఎదురైన చేదు అనుభవ కారణంగా వైద్యవృత్తిని ఎంచుకోవడం, ఆ సేవలను స్వదేశంలో సాగించడానికి నడుం కట్టడం, అంతటి కృషిలో ఆఖరికి తన ప్రాణాన్నే కోల్పోవడం... ఎటువంటి ఉదాత్త జీవనం ఆమెది! అందువల్లనే దేశం ఆమెను ఎన్నో రూపాల్లో గుర్తు చేసుకుంటోంది..

హిందూ వనిత, స్త్రీ ధర్మ నీతి పుస్తకాలు డాక్టర్ ఆనందీబాయి జీవిత ధన్యతను విపులీకరించాయి. వైద్యరంగంలో ఆమె పేరిట అవార్డును ప్రత్యేకంగా నెలకొల్పారు. మహారాష్ట్రలో యువతులకు ఉపకార, ప్రోత్సాహక వేతనాలు అందిస్తున్నారు. పడతుల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించినవారికి ఆర్థిక పురస్కారాలు బహూకరిస్తున్నారు.

ఆనందీబాయి స్మారక ఫలకం మీద 'త్యాగ మయీ, అనురాగమయీ' అని రాసి ఉంటుంది అక్షర సాక్ష్యంగా ఆమెకి ఆ పేర్లు రెండూ పూర్తిగా వర్తిస్తాయి ఏనాటికీ!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



మానవ అభ్యున్నతి సంఘ అభ్యున్నతిపై ఆధారపడి ఉంటుంది. ఆ అభ్యున్నతికి అక్కడి ప్రకృతి సిద్ధమైన సంపద, శీతోష్ణస్థితి తదితర పరిస్థితులు కూడా దోహదపడుతూ ఉంటాయి. వికసిస్తున్న సంఘంలో ఆయా వ్యక్తుల మానసిక పరిణామానికి భౌతిక, ఆర్థిక, నైతిక జీవన పరిణామానికి పరతంత్రం వలనో మరే ఇతర కారణాలతోనో తీవ్ర అవరోధం ఏర్పడితే వికాసం ఆగిపోతుంది. కానీ సంఘ అభ్యుదయం సర్వదా వాంఛనీయం. అలాంటి అభ్యుదయం కోసం చేసే కృషినే సంఘసేవ అని కూడా చెబుతాం.

ప్రాచీన సంస్కృత వాఙ్మయంలో దానశీలతే ప్రధానమన్న భావన ఉంది. బలి,శిబి,కర్ణుడు మొదలైన ఐతిహాసిక వీరుల దానతత్పరత సుప్రసిద్ధం. దానాలను రెండు వర్గాలుగా విభజించారు. యజ్ఞయాగాది సత్కర్మల నిర్వహణకు వ్యక్తులకు ఇచ్చేవి 'ఇష్టములు'. సమాజమంతటికీ ప్రయోజనం చేకూర్చే చెరువులు, బావులు, ఆలయాలు, పాఠశాలలు, చికిత్సాలయాల నిర్మాణం కోసం ఇచ్చే దానాలు 'పూర్తము'లు. జమీందారుల వంటివారే గాక, సామాన్యులు కూడా పూర్తములను ఇచ్చిన వారిలో కనిపిస్తారు. దేశంలోను, తెలుగు ప్రాంతాల లోను చాలా పట్టణాలలో, గ్రామాలలో ఇలాంటి వారు ఉన్నారని చరిత్ర చెబుతున్నది. వల్లూరి సూర్యనారాయణరావు, మోతే గంగరాజు, నాళం రామలింగయ్య, పైడా వెంకటచలపతి, రేబాల లక్ష్మీనరసింహారెడ్డి, సుద్దపల్లి రామచంద్రారెడ్డి, మాడపాటి వెంకటేశ్వరరావు, కొత్త లక్ష్మయ్య మొదలైన వారు అలా చరిత్రలో ప్రసిద్ధులయ్యారు. 18,19వ శతాబ్ద ప్రారంభంలో ప్రతి పట్టణంలోను దాతల (వర్తకులు) నుంచి ధర్మనిధి వసూలు చేసి అనేక సత్కార్యాలు చేసే సంప్రదాయం ఉండేది. వారిలో గోదావరి జిల్లాలోని మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు చిరస్మరణీయం.

సత్యలింగం నాయకర్ జన్మస్థలం గోదావరి జిల్లా కోరంగి గ్రామం. ఇది చరిత్రలో పెద్ద నౌకా నిర్మాణం కేంద్రం. వీరు సామాన్య కుటుంబీకులు. 1868వ సంవత్సరంలో రంగూన్ వెళ్లి, మూడేళ్లకు ఒక పడవ వంతున సంపాదించి, స్టీమర్లలోనూ పడవలలోనూ వ్యాపారం చేసి ఆనాడే కొన్ని లక్షల రూపాయలు ఆర్జించారాయన. ఆయనకు దానగుణం ఉండడం ఈ ప్రాంత వాసుల అదృష్టం. నాయకర్ నెలకొల్పిన దాన సంస్థకు నాడు సుమారు రూ.7 లక్షల విలువ గల భూములు కాకినాడ సమీప గ్రామాలలో ఉన్నాయి. ఒకలక్షా ఏభై వేల రూపాయలతో జగన్నాథ పురంలో పాఠశాల, సత్రం మొదలైనవి నిర్మించారు.

జనవరి 29, 1915న నాయకర్ దివంగతు లయ్యారు. ఆయన వీలునామా ఆయన కీర్తిలాగే చరిత్రలో నిలిచిపోతుంది. పాఠకుల సౌకర్యం కోసం గ్రాంథికంలో ఉన్న ఆ వీలునామాను వ్యావహారిక భాషలో ఇస్తున్నామని గమనించవలసినది.

'సత్యలింగం నాయకర్ అను నేను రాసిన మరణ శాసనం కడపటిదైయున్నది. దీనిని అమలు జరిపించేందుకు నా దత్తకుమారుడైన సుబ్రహ్మణ్యం, నా వ్యవహారాలు చూసే గుమస్తా పెనుపోతు గోవింద రాజులను యగ్జిక్యూటరులుగా నేర్పరచడమైనది. ప్రస్తుతం నా అధీనమందున్న చరస్థిర రూపకమగు యావదాస్తి నా స్వార్జితం గాన, నా బంధువులు గాని, మరి యే ఇతరులు గాని నా యాస్తిలోనెట్టి భాగమున్ను కలిగియుండరని తెలియజేయుచున్నాను.

నా అవసాన కాలమందు నా హక్కు భుక్తములు కలిగిన చరస్థిర రూపకమగు యావదాస్తిపై ఉదహరించిన ఎగ్జిక్యూటర్లకు, ఈ క్రింది పద్ధతిలో మరణశాసన పూర్వకముగా అప్పగిస్తున్నాను. మొదటిది నేనితరుల కివ్వవలసిన సొమ్ము, గుమస్తా, నౌకర్లు వగైరా జనాలకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వడం, రెండవది, ప్రొబేటు (వీలు రుజువై, తగిన ఆఫీసరు చేత సర్టిఫై చేసిన పబ్లిక్ కాపీ) తయారైన వెంటనే నా వ్యవహారాలు చూసే గుమస్తా పెనుబోతు గోవిందరాజుకు పదివేల రూపాయలు ఇవ్వాలి.

చరిత్ర మరువ

చాలాకాలం నుండి నమ్మకంగా పనిచేసినందుకు ఈ సొమ్ము ఇస్తున్నాను. ఈ దిగువనుదహరించిన రీతిగా ధర్మకర్తృత్వపు పనికి అంగీకరించినా, లేకపోయినా, నా తదనంతరం నా ఎస్టేట్ సంబంధమైన పనులు చూడడం మానేసినా ప్రొబేటు తయారైన రెండు మాసాలలో అతని సొమ్ము అతనికి చెల్లించాలి.

మూడవది 'మల్లాడి సత్యలింగ నాయకర్ ధర్మము' ఎమ్.ఎస్.ఎన్.చారిటీస్ ఈ దిగువ ఉదహరించిన ధర్మాల కోసం 8 లక్షల రూపాయలు ఇవ్వాలి. అందుకు ఈ దిగువ ఉదహరించిన వారిని ధర్మకర్తలుగా నియమిస్తున్నాను. వారిలో 1) నా దత్తకుమారుడు మల్లాడి సుబ్రహ్మణ్యం, (2) నా వ్యవహారాలు చూసే గుమస్తా పెనుబోతు గోవింద రాజు (3) ప్రస్తుతం కాకినాడ మున్సిపాలిటీలో నున్న దురిశేటి శేషగిరిరావు పంతులు (4) కొవ్వూరి బసివిరెడ్డి వారి కుమారుడు ఆదెయ్యరెడ్డి.

ఈ కింద చెప్పిన కట్టడాల కోసం, వాటి నిమిత్తము సంపాదించే నివేశన స్థలాల నిమిత్తం రూ.1 లక్షకు మించని మొత్తాన్ని ధర్మకర్తలు సాధ్యమైనంత త్వరలో ఖర్చు చేయాలి. (ఎ) విశాలమైన ఆట స్థలాలతోటి, ఆధునిక ఏర్పాట్లుగల జిమ్నాషియములతోటి, మద్రాసు ఇలాకా కాకినాడ జగన్నాథపురంలో ఇటుకలతో ఒక స్కూలు భవనం కట్టాలి. (బి) కాకినాడ సమీపంలోని చొల్లంగి గ్రామంలో దేవస్థానమొకటి రాళ్లతో నిర్మించాలి. దైవ ప్రతిష్ఠ ధర్మకర్తల సమక్షంలో జరపాలి. వారందరు ఏకీభవించకుంటే దురిశేటి శేషగిరిరావు పంతులు గారి అభిప్రాయం ప్రకారం జరగాలి. దేవస్థానం చుట్టూ పెరడు, ఒక నుయ్యి ఉండాలి. (సి) బీదలకు అన్నం పెట్టడానికి స్కూలుకు సమీపంగా జగన్నాథ పురంలో ఇటుకలతో ఒక సత్రం కట్టాలి.

పైన ఉదహరించిన కట్టడాలకు ఒక లక్ష రూపాయలు చాలని యెడల మిగిలిన 7 లక్షల సొమ్ము వల్ల వచ్చు వడ్డీ గాని, రాబడి వల్ల గాని ఆ

ని వీలునామా

పనులు పూర్తి కావించాలి. అసలు సొమ్ములు ఏ భాగమైనా కానీ, యే కారణం చేతనైనా తగ్గించ కూడదు. స్కూలు, సత్రం, ఆలయం ఉన్నత విద్యాభి వృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు 1 లక్ష రూపాయలు మూలధనంగా ఉండాలి. పైన చెప్పిన ధార్మిక కార్యక్రమాలు పైననే ఉదహరించిన 7 లక్షల ధనం నుండి వచ్చే వడ్డీ వల్ల గాని, మరియే ఇతర రాబడితో గాని నిర్వహించాలి.

మద్రాసు యూనివర్శిటీకి అనుబంధం ప్రైమరీ తరగతి వరకు బాలబాలికల విద్య నిమిత్తం స్కూలు ఏర్పాటు చేయాలి. జాతి, మత, భేదం లేకుండా అన్ని జాతుల పిల్లలకు స్కూలు అందుబాటులో ఉంచాలి. వడ్రంగం, చేతిపనులు, నేత, కుండలు చేయడం వంటి పనులు నేర్పేందుకు, శిక్షణ తరగతులు స్కూలులో భాగం చేయాలి. అందరికి డబ్బు పుచ్చు కొనకనే విద్య నేర్పించాలి. అన్ని తరగతుల వారు కలసి రెండు వందలమంది భోజనం చేసేందుకు తగిన వసతి గల సత్రం నిర్మించాలి. అధమం నూరు మందికి తగ్గకుండా భోజనం పెట్టాలి. సదరు నూరు మందిలో 25 మంది బీద స్కూలు పిల్లలు ఉండాలి. ప్రతీరోజు కొంతమంది బ్రాహ్మణ పిల్లలకు భోజనం పెట్టాలి. బ్రాహ్మణుల చేతనే వంట చేయించాలి. కాయకూరలు లేని ఆహారం సత్రంలో పెట్టరాదు. పై ఉదహరించిన 25 మంది కాక, ఇకనొక 12 గురు బ్రాహ్మణులకు రోజు వకటింటికి అధమం రెండు గంటల కాలం వేదాధ్యయనంలో ఉంటే అన్నం పెట్టవచ్చును.

దేవాలయాలలో నిత్యం ఒకటింటికి రెండు పర్యాయములు పూజ జరగాలి. కావలసినంత మంది నౌకరులను, అర్చకులు, గాయకులు దేవాలయానికి ఉండాలి.

పై ధర్మకార్యక్రమాలే కాకుండా, మా ధర్మకర్తలు ఒక మద్రాసు 'హిందువును' ఉన్నత విద్య కోసం గాని, పారిశ్రామిక విద్య కోసం, యూరోప్, అమెరికా,

జపాన్ లేక మరి ఇతర దేశానికి ప్రతి సంవత్సరం పంపాలి.

ధర్మ కర్తృత్వపు సొమ్ము ఈ దిగువ నుదహరించిన ఏ ఆస్తుల మీదనైనా వినియోగించవచ్చును.

1. ఇండియా గవర్నమెంటు బాండ్ల మీదను.

2. రైల్వే డిబెంచర్ల (తాకట్టు) మీదను, పోర్టుట్రస్టుల మీదను, ఇండియా, బర్మాలలోని మున్సిపాలిటీలపైన.

3. రంగూన్, కలకత్తా, బొంబాయి, మద్రాసుల లోని ఫ్రీ హోల్డ్ ఇళ్ల ఆస్తుల మీదను.

4. మద్రాసు ప్రెసిడెన్సీలోని, బర్మా ప్రావిన్సుల లోని వ్యవసాయ భూముల మీదను, ఫలములనిచ్చు తోటల మీదను, బర్మాలోని వ్యవసాయపు భూములు కొన్న యెడల దయాళు గ్రాంట్ భూములు మున్నుం దుగా ఎంచుకోవాలి. వ్యవసాయ భూముల మీద ఐదు లక్షల రూపాయలు, మిగితా రెండు లక్షల నితర ఆస్తుల మీదను, వినియోగపరచాలి. ఏ కారణం చేతనైనా భూముల మీద పెట్టుబడి ఐదు లక్షలు ఎప్పుడూ తీసుకోకూడదు. అట్టి సొమ్ము ఇతర ఆస్తుల మీద వినియోగించకూడదు.

పైన ఉదహరించిన ధర్మకార్యాలు, దిగువ కనపరిచిన రీతిగా తరగతులుగా విభజించాలి.

1. స్కూలు నెలకొల్పడం 2. విద్యార్థులను ఉన్నత విద్యలకుగాని, పారిశ్రామిక విద్య నిమిత్తం గాని పంపించడం (3) దేవాలయాల నిర్మాణం (4) బీద జనులకు అన్న వసతి. అన్ని ధర్మములకు తగినంత రాబడి, ధర్మాస్థివల్ల రాకుంటే రోజు వకటింటికి 40 మందికి అన్న వసతి కల్పించాలి.

ఈ సంస్థ ధర్మ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటైన ఒక పాఠశాలలో 350 మంది బాలురు చదువుతున్నారు. సత్రంలో విద్యార్థులకు 100 మందికి పైగా ప్రతీపూట భోజనం పెడతారు. సంగమేశ్వర స్వామి ఆలయం ఈ సంస్థ వారే నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ వారి సహాయముతో విదేశాలకు పోయి అక్కడ వివిధ రకాల విద్యలనభ్య సించినవారిలో చవుటుపల్లి నారాయణరావు, వై.వి.కృష్ణారావు (వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్లు), బి.శంకర్రావు నిరోది, మద్రాసు గవర్నమెంటు కన్నడ ట్రాన్స్‌లేటర్, యల్లాప్రగడ సుబ్బారావు వైద్యులు, లంక సుందరం (పత్రికా విలేకరి, మెంబర్ ఆఫ్ పార్లమెంట్), చావలి సుబ్రహ్మణ్య శాస్త్రి (ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్), పి.ఆర్. కులశేఖరం నాయకర్, కే.ఎస్. మూర్తి, మాగంటి బాపినీడు (పార్లమెంటరీ ప్రచురణ శాఖ) మరెందరో ప్రముఖులు ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్‌లో చదువుకున్నవారే (1943లో "ఆంధ్ర సర్వస్వము" తయారైన వివరాలు).

పైన ధర్మకార్యక్రమాలు వరస క్రమంలో నిర్వ హించాలి. ఆ మాత్రపు సంఖ్యకైన అన్నం పెట్టడానికి నిధులు చాలకుంటే, పారిశ్రామిక విద్య కోసం

విద్యార్థులను విదేశాలకు పంపడం విరమించవచ్చు. లేదా మరొక మార్పు కూడా చేసుకోవచ్చు.

ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ అనేది 1915లో మల్లాడి సత్యలింగం నాయకర్ స్థాపించారు.

మన ఆంధ్రులలో త్యాగబుద్ధి, ధర్మచింత గల ప్రజాహితైక జీవులు, ప్రజా సంస్థలకు దానం చేయ దానికి రాసిన మరణ శాసనాలలో వారి చిత్తవృత్తి విశాల హృదయం, పరోపకార పరాయణత ప్రతిబింబిస్తాయి. అట్టి మహనీయులలో మల్లాడి సత్యలింగ నాయకర్ ఒకరు. ఇది వారి మరణ శాసనంలో (వీలునామా) ముఖ్య భాగం మాత్రమే.

నాయకర్ వివిధ పాఠశాలలకు ధర్మ సంస్థలకు ఆదాయవనరుగా 1258 ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చారు. నాయకర్ చనిపోయి 110 సం॥లు అయినా ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ నేటికి ధార్మిక కార్యక్రమాలను నిర్విఘ్నంగా సాగిస్తున్నది.

మూలం:

ఆంధ్ర సర్వస్వము బై మాగంటి బాపినీడు పేజీ. 93-96 86,87,91 -99

డా. కాశింశెట్టి సీత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

రాజసత్త – ప్రజాసత్త

మానవుడు ప్రాకృతిక స్థితినుంచి బయటికి వచ్చి రాజ్య నిర్మాణం చేసుకున్నాడని థామస్ హాబ్స్ చెప్పాడు. బలవంతుడైన వ్యక్తులకు అధికారాన్ని కట్టబెట్టారని... ఆ అధికారం ఎల్లలు లేనిదని అతడు అభిప్రాయపడ్డాడు. అయితే అలవిమాలిన అధికారం ఎప్పుడైనా చేటు తెస్తుంది. రాజసత్త అనేది ఎప్పుడైనా సరే ధర్మంపై ఆధారపడాలి.

ప్రజలే ఎవరికైనా అధికారాల అప్పగింత చేస్తున్నారంటే... తమ ప్రయోజనాల మేరకు అతడు కనుక పని చేయకపోతే ఆ ప్రజలే రాజును పదవీచ్యుతునిగా చేస్తారని కూడా తెలుసుకోవాలి. అందువల్లనే వేనుడి వంటి ఉద్దండుడైన పాలకుడిని కూడా ప్రజలు పదవీచ్యుతుడిని చేశారు.

థామస్ హాబ్స్ రాజ్యాన్ని, 'పరిపూర్ణ సంస్థ' అని చెప్పాడు. అంటే బాహ్యనీతి లేదా బాహ్య సంస్థ ఏదైనా రాజ్యానికి ప్రతిబంధకంగా మారలేదు అని అర్థం. అతడి అభిప్రాయం ప్రకారం, 'ప్రాకృతిక స్థితిలో వ్యక్తులు, రాజ్యాలతో ప్రతిఘటించడం... స్పర్ధా పూర్వకంగా ప్రవర్తించడం జరుగుతుండేవి. అదేరకంగా ఎవరైనా వ్యక్తి, సమూహం లేదా ఏదైనా నియమాల ద్వారా కూడా రాజ్యసత్త అనేది పరిధులకు లోబడి ఉండేది కాదు.

సంఘంతో సంబంధాల విషయంలో కూడా హాబ్స్ ఇలా చెప్పాడు... 'సంఘజీవులుగా ఉన్న ప్రాకృతిక మానవులు అంతరాంతరాలలో పెరిగే పురుగులతో సమానమైనవారు. రాజ్యం అనే భావన ఉదయించడంతోనే ప్రాకృతిక మనుషులు కనుమరుగై పోయారు. కొత్త నాగరికతలు పుట్టుకొచ్చాయి. స్వభావసిద్ధంగా ఉన్న ప్రాకృతిక మనుషుల మధ్యనున్న సంధి ఒప్పందాలు నశించి పోయాయి.' అనగా రాజ్యంలో ఏదేని ప్రత్యేక స్వతంత్ర సంఘం ఏర్పడడం అసంభవం అయింది. అలాంటప్పుడు అటువంటి వాటిద్వారా ఏర్పడిన సత్త ఏ పరిమితులకు లోబడి ఉంటుందని చెప్పగలం?

దైవీనియమాలు, ధర్మం, నైసర్గిక నియమాలు, నాగరికత, లౌకిక నియమ పరంపరకు చెందిన ఏదేని నియంత్రణ రాజ్యంపై ఉండదు. ఈ విధంగా హాబ్స్ చెప్పిన రాజసత్త ఒక నిరంకుశ శాసనసత్త అయిపోయే అవకాశం ఉంది.

ఈ లక్షణాలతో కూడా భారతీయ శాస్త్రాలు విరోధిస్తాయి. హాబ్స్ అభిప్రాయంలో, 'రాజ్యతంత్రం లోనే ఏకత, ఆవహనీయత, గుప్తత, నీతికి స్థాయిత్వం, వ్యభిచారం తగ్గుముఖం పట్టడం సాధ్యమవుతుంది. ముఖస్తుతి చేసేవారి నుంచి, నియంతల నుంచి రక్షణ ఏర్పడతాయి. ఈ విషయాలన్నీ రాజును లేకుండా సమూహాలలో లేదా సంఘాలలో ఏర్పడడం అసంభవం. ఇక్కడ సత్త విభాజ్యం అవడం కూడా సాధ్యం కాదు.'

హాబ్స్ చెప్పిన రాజ్యానికి అధికారం చాలా వ్యాపకశక్తి కలిగినది. రాజ్యంలో జీవనానికి చెందిన అన్ని క్షేత్రాలలోనూ, తాత్త్విక ఆలోచనల్లోనూ కూడా రాజ్యం కలగచేసుకోవడం సమంజసమే అని అతడు భావిస్తాడు. ఎందుకంటే తాత్త్విక విచారణల చేత నియంత్రితం కావడం కారణంగా... వ్యక్తుల కార్యాలు కూడా నియంత్రితం అవుతాయి. ఇంకా, 'దీర్ఘకాయులైన సత్తాధికారులు' మాత్రమే సర్వోచ్ఛ న్యాయధారులు, సర్వోచ్ఛ సేనాపతులు కూడా అవుతారు. విధి – నిర్మాణం, దండవిధానము, సంధి, విగ్రహము, నియుక్తము మొదలైనవి వారి అధికారంలోనే ఉంటాయి.

ప్రాకృతిక స్థితిలో అన్ని సమయాల్లోనూ జీవనం, సంపదలు ప్రమాదంలో ఉంటాయి. అందువల్ల రాజ్యాన్ని శరణుజొచ్చడం వ్యక్తులకు ఏకైక ఆవశ్యకంగా అతడు భావించాడు. దీనిని అతడు నైతికత అని కూడా భావించాడు. వ్యక్తులు తమపై అధికారాన్ని రాజుకు అప్పగించారు కనుక... అతడు వాటిని మళ్లీ అపహరించడం అనైతికం. రాజ్యప్రదాన వేళ నాగరిక స్వతంత్రత కంటే అధికమైన స్వతంత్ర మనేది ఉండే అవకాశం లేదు.

మానవులు తమ జీవన రక్షణకోసం రాజ్యాన్ని స్థాపించుకున్నారు. రాజ్యపు నియంత్రణను అంగీకరించారు. అందువల్ల మృత్యుభయం, స్వార్థం, ప్రయోజనం ఇవన్నీ రాజ్యంపై ఆధారపడ్డాయి. ఇట్టి ప్రయోజనాల ఆధారంగా రాజ్యవిరోధులతో తానూ విరోధించడం న్యాయసంగతం అని హాబ్స్ చెప్పాడు. 'ఒకవేళ రాజ్యపు నియమాలు, నాగరికుల జీవన రక్షణకు విఘాతం కలిగించేటట్లయితే... నాగరికులు ఇట్టి నియమాలతో విరోధించడానికి వారికి అధికారం ఉంటుంది.'

ఈశ్వరుడు, ఆయన స్వరూపమే అయిన ధర్మ నియంత్రణను ప్రధానంగా స్వీకరించకుండా... నిరంకుశుడు, ధర్మహీనుడు అయిన శాసకునికి ముఖ్యస్థానాన్ని కల్పించడం వల్ల... రాజ్యస్థాపన ఉద్దేశం కూడా పరిపూర్తి కాదు. ధర్మము – ఈశ్వరుడిని అంగీకరించడం వల్ల జీవులకు విచార గ్రస్తులు కారు. కానీ ధర్మము – ఈశ్వరుని అస్తిత్వం స్వీకరించడంతోనే హితాహితముల సువ్యవస్థితి తాలూకు పూర్ణవిచారణ చేయడానికి ఎల్లవేళలా అవకాశం ఉంటుంది. విచారపూర్వకంగా ప్రతి ఒక్క కార్యంలో ప్రవృత్తం కావడానికి అవకాశం ఉంటుంది. మళ్లీ అనియంత్రణ, విశృంఖలతల నుంచి బయటపడినప్పుడే అల్లర్ల వంటివి చెలరేగ కుండా నియంత్రణ చేయడం అంగీకార యోగ్యం అవుతుంది.

దీనికి వ్యతిరేకంగా థామస్ హాబ్స్ చేసిన వ్యక్తుల మధ్య సంబంధాలను గురించిన వర్ణన ఏకోన్ముఖంగా ఒకవైపునే పక్షపాత సహితంగా సాగింది. తన బంధువులను కష్టపెట్టడం ద్వారా సుఖాన్ని పొందేవారి సంఖ్య వస్తుతః సదా తక్కువగానే ఉంటుంది. పిల్లలు – బంధువుల మృత్యువుతో ఆనందించేవారు... నిద్రిస్తున్న అసహాయ ప్రాణులను చంపుతున్నట్లుగా భావన చేసేవారి సంఖ్య ఎప్పుడైనా తక్కువగానే ఉంటుంది. మళ్లీ ఇటువంటి వ్యక్తుల ద్వారా రాజ్యం వంటి పవిత్ర సంస్థల నిర్మాణం ఎలా సాధ్యమవుతుంది? 'ఎటువంటి వారైతే ఒక్కక్షణం పాటైనా ఇతరులను బిగికౌగిలింతలో చంపేయాలని ఆలోచిస్తుంటారో... వారే మరోక్షణంలో ఒకరినొకరు ఆత్మీయంగా కౌగిలించుకోవడం సాధ్యమవుతుందా?' అని రూసో ప్రశ్నిస్తాడు.

(వచ్చేవారం... స్వార్థం – పరహితం)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

(1938-2026)

ఆలయ వ్యవస్థ రక్షకుడికి అక్షరాంజలి

ఆలయ వ్యవస్థ, వంశపారంపర్య అర్చకత్వ పరిరక్షణకు ఉద్యమించిన ఆధ్యాత్మిక అక్షరయోధుడు డాక్టర్ ఎం.వి.సౌందరరాజన్. హిందూ దేవాలయాల నిర్వహణలో విశ్లేషణాత్మక దృష్టి, అంకితభావం, అనుభవం గల ఆయన 'చట్టం కోరల్లో దేవాలయాలు' అంటూ ఆలయాల పరిరక్షణకు సంబంధించిన అంశాలను గ్రంథస్థం చేశారు. ఆలయ వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం కూడదంటూ దేవదాయ చట్టం సవరణకు నిరసనగా ఆందోళనకు దిగారు. ప్రధానంగా, వంశపారంపర్య అర్చక వ్యవస్థ రద్దు చట్టంతో నిరాశా, నిస్పృహలతో ఆత్మార్పణం చేసుకొన్న అర్చకుడి ఉదంతం ఆయన పోరుకు మరింత పదును పెట్టింది. ఆలయ వ్యవస్థకు సంబంధించిన వివిధ చట్టాలను, విశ్లేషిస్తూ లెక్కకు మిక్కిలి రచనలను చేశారు.

ఆలయ వ్యవస్థలో ప్రభుత్వ, ఇతరుల పెత్తనం ఏమిటి?అంటూ ఆలయాలపై ప్రభుత్వ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమించారు సౌందరరాజన్. ఆ పోరును చిలుకూరు ఆలయం నుంచే ప్రారంభించారు. ఆ ఆలయం దేవదాయ శాఖలో విలీనం కాకుండా అడ్డుకొని స్వయం ప్రతిపత్తితో కొనసాగిస్తూ వచ్చారు.

సుమారు నాలుగున్నర దశాబ్దాల క్రితం (1987) ఉమ్మడి రాష్ట్రంలో ఎన్.టి.రామారావు ప్రభుత్వం, వంశపారంపర్య అర్చకత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా తప్పు పడుతూ, ఆ హక్కుకోసం న్యాయ పోరాటం చేశారు. 'వంశపారంపర్య అర్చకత్వం దైవం నిర్దేశించిన కర్తవ్యం. వైద్య నిపుణులు, న్యాయ వాదులు, రాజకీయనేతలు, సినిమా నటులు... వీరెవ్వరికీ వంశపారంపర్య నిషేధం లేనప్పుడు ఒక బీద అర్చకుడు తన తండ్రి తరువాత సమాజానికి సేవ చేయాలనుకోవడం తప్పా? ఆ హక్కు చట్టాన్ని సవరించాలని, అమలు చేయాలని సూచించే శాసన సభా నేతలు ఎందరో తమ సంతానాన్ని వారసులుగా తయారు చేశారు, చేస్తున్నారు. వారికి వారసత్వం, వంశపారంపర్యంపై నిషేధం లేనప్పుడు అర్చకుడికి ఎందుకు?' ('వంశపారంపర్య అర్చకత్వం....') అనే ప్రశ్నలతో నిలదీశారు. వంశపారంపర్య అర్చకుడికి పదవీ విరమణ లేదు. భగవంతుడి సేవే ప్రధానమని వాదించేవారు. (రెండేళ్ల క్రితంవరకు 87 ఏళ్ల వయసులో ఉత్సవాల వేళ చక్రాల కుర్చీపై కూర్చుని తిలకించేవారని ఆయన కుమారుడు, చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ 'జాగృతి' ఒక ముఖాముఖిలో చెప్పారు.)

కొన్ని చోట్ల దేవాలయ వ్యవస్థలో లోపాలు ఉండవచ్చని, అంతమాత్రాన శతాబ్దాల చరిత్ర గల ఆలయాల వారసత్వ విధానాన్ని తప్పు పట్టడం సరికాదని డాక్టర్ సౌందరరాజన్ వాదించారు. ఈ అంశంపై ఏర్పాటైన చల్లా కొండయ్య కమిషన్ తనను 'ముంచింది' అని సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రే అంగీకరించారు. చల్లా కమిషన్ నియామకం, అమలులో పారదర్శకత లేదు. ఉదాహరణకు, తిరుమలలో మిరాసీ వ్యవస్థ రద్దుకు నిర్ణయం తీసుకొన్న తరువాత కమిషన్ ఏర్పాటైంది. అంటే... సదరు కమిషన్ సిపార్సు చేయకముందే ప్రణాళిక (ఎజెండా)సిద్ధమైందన్నమాట. కమిషన్ అధిపతి కొండయ్య ఆలయాలను సందర్శించలేదు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఒక్క ఆలయాన్నీ సందర్శించలేదు. కేవలం కొందరు వ్యక్తులు, వ్యక్తిగత సంస్థల అభిప్రాయాలు సేకరించి చట్టానికి రూప కల్పన చేసింది. పైగా అమలుపరచడానికి వీలు లేనుటువంటి అనాలోచిత సూచనలు చేసింది ఫలితంగా దేవాలయ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది' అని ఆవేదన చెందారు.

నిరంకుశ ప్రభువులు,అత్యంత నిరంకుశ దండయాత్రికులు కూడా సాధించలేని ఆలయ వ్యవస్థ వినాశనాన్ని ఒకే ఒక చట్టం అతి తక్కువ కాలంతో విజయవంతంగా సాధించగలగడం ఎంతో అమానుష మని వ్యాఖ్యానించారు. హిందూమతాన్ని, ధర్మాన్నీ సర్వనాశనం చేయడంలో మెకాలే వంటి తెల్లవారు సాధించలేని దానిని స్వతంత్ర దేశంలో స్వయం పాలకులు చేశారని, ఈ పరిస్థితుల్లో హిందూ ధర్మాన్ని, ఆలయ వ్యవస్థను కాపాడుకొంటూ, దానిని మనమే నడపాలన్న భావన ప్రజల్లో..భక్తుల్లో బలపడాలని పిలుపునిచ్చేవారు.

ఆలయాలకు ప్రభుత్వం ఏమి చేయకపోయినా వివిధ రూపాలుగా సుమారు 24 శాతం పన్ను విధిస్తోందని సౌందరరాజన్ ఆనేవారు. 'హిందూ దేవాలయాల మీదే పన్ను ఏమిటి? లౌకిక రాజ్యంలో అందరూ సమానమనుకుంటే, ఇతర మతాల ప్రార్థనామందిరాలకూ వేయండి' అన్నారు.

తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా మధురాంతకం గ్రామానికి చెందిన వెంకటాచారి, కోమలమ్మ కుటుంబం చిలుకూరు చేరి అక్కడి బాలాజీ సేవకు అంకితమైంది. వారి కుమారుడు సౌందరరాజన్ బాల్యం చెన్నైలో గడిచింది. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, అక్కడే అధ్యాపకుడిగా, ఆచార్యులుగా, రిజిస్ట్రార్‌గా సేవలు అందించారు. పదవీ విరమణ అనంతరం దేవ స్థానంలో ప్రధాన అర్చకత్వం చేపట్టారు. అప్పటి వరకు అంతగా గుర్తింపులేని సుమారు అయిదు శతాబ్దాల చరిత్ర గల ఆలయాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఆలయానికి స్వయం ప్రతిపత్తి హోదా కోసం ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాన్ని (2008)లో ఒప్పించారు. అప్పట్లో ఏర్పాటైన ఆలయ మేనేజింగ్ కమిటీకి కడదాక చైర్మన్‌గా వ్యవహరించారు.. తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య ఉపాధ్యక్షుడిగా, ఆలయ రక్షణ ఉద్యమ కన్వీనర్‌గా సేవలు అందించాం

భగవత్ సన్నిధిలో అంతా సమానమేనని, అందరు ఒకే వరుసలో వెళ్లి స్వామిని దర్శించుకో వాలనే నిబంధన విధించారు. ఆలయంలో హుండీని తొలగించారు. 'హుండీ మన సంప్రదాయంకాదు. ఆగమ శాస్త్రప్రకారం హుండీ అనేది లేదు. ఆలయా నికి మాన్యాలే ప్రధానం. భూఆస్తి ఆదాయంతోనే ఆలయాలు నడవాలి' అనేవారు. ఆలయాలు ఆగమశాస్త్రం ప్రకారం నడవాలే తప్ప చట్టం ప్రకారం కాదు. శతాబ్దాల తరబడి ఆగమ శాస్త్రానుసారం నడిచిన ఆలయాలు ప్రస్తుతం చట్టం ప్రకారం నడవవలసి వస్తోంది' అనే వారు. ఆలయాల పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజం కూడా చొరవ చూపవలసి ఉందని పిలుపునిచ్చేవారు.

డా॥ ఆరవెల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

“సంఘ కార్యం నా హృద్గత

“ముస్లింలు ఇస్లామును, క్రైస్తవులు క్రైస్తవమతాన్ని, యూదులు జూడాయిజమును పొగుడుతూన్నప్పుడు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం హిందూ ధర్మాన్ని పొగడటంలో తప్పేముంది?” అని రా.స్వ.సంఘ మంగుళూరు శాఖ వార్షికోత్సవంలో అధ్యక్ష స్థానం నుండి ప్రసంగిస్తూ మాజీ సర్వసైన్యాధ్యక్షులు జనరల్ శ్రీ కె.యమ్.కరియప్ప ప్రశ్నించారు.

మంగుళూరు శాఖ వార్షికోత్సవంలో జనరల్ కరియప్ప

జనరల్ కరియప్ప ఇంకా ఇలా అన్నారు : ఆర్ఎస్ఎస్ మతసంస్థ అని, అది ఇతర సమాజాలవారిని నాశనం చేయబూనుతున్నదనీ కొందరు అపోహపడుతున్నారు. నాకు కూడా చాలామంది అలా చెప్పారు. కాని ఈ అపోహలు రాజకీయవాదులచే – బహుశా కావాలనే – ప్రయత్నపూర్వకంగా కల్పించినవేనని నేను తెలుసుకున్నాను. శ్రీ యాదవరావ్‌జోషీ తమ ఉపన్యాసం వల్ల ఈ అనుమానాలన్నిటినీ పటాపంచలు చేశారు. నేడు ఎవరైనా సన్నిహితంగా వచ్చి, నిష్కల్మష హృదయంతో పరిశీలించినట్టయితే జాతి కోసం నిస్వార్థసేవ సంఘ లక్ష్యమనీ, దానిపై మోపిన ఆరోపణలన్నీ స్వార్థపరులు స్వప్రయోజనాల కోసం చేసే యత్నాల ఫలితాలు మాత్రమేననీ వారు గ్రహిస్తారు.

పరాయి ప్రభుత్వంతో ఏండ్ల తరబడి పోరు సలిపి నేడు మనం స్వరాజ్యాన్ని సంపాదించుకున్నాం. దీనిని మనం సంరక్షించుకోవాలి. కాని నేడు ప్రజలలో ఏకాత్మభావం కనబడుతోందా? ప్రాంతాలు, వర్గాలు, భాషల వంటి క్షుద్ర కారణాల కోసం ప్రజలు కలహించుకోవటం మనం చూస్తున్నాం. మన మీ సంకుచిత్వాలను విడనాడి ఏకాత్మభావాన్నీ, నిస్వార్థత్యాగాన్నీ, దేశభక్తినీ అలవరచుకోని పక్షంలో ప్రగతిని గురించిన ప్రవచనాలు అర్థరహితాలవుతాయి. ఆర్థికాభివృద్ధికై మనకు ప్రణాళికలున్నాయి. కాని సర్వప్రథమమైనది మాతృదేశ సేవ కోసం సర్వసమర్పణ భావ నిర్మాణం. అతి ప్రముఖమైన ఈ అవసరాన్ని సంఘం పూర్తి చేస్తోంది. యువకులైన మీరందరూ సంఘకార్యంలో భాగంగా ప్రతినిత్యం క్రమపద్ధతిలో కలుసుకొని వివిధ శారీరక కార్యక్రమాలను కొనసాగిస్తారని నాకు తెలిసింది. ఈ కార్యక్రమాలు క్రమశిక్షణను, ధైర్యాన్నీ, ఇతర సద్గుణాలను నిర్మించటంలో ఎంతో తోడ్పడతాయనేది నిశ్చయం. యువకులు ఏ విధంగా అభివృద్ధి పొందాలని నేను ఎల్లప్పుడూ వాంఛిస్తున్నానో సరిగా అదే మార్గంలో మీరు పురోగమిస్తున్నారు. ఇది నా హృదయానికి హత్తుకునే కార్యం. ఉదాత్తమైన ఇట్టి కార్యం మతతత్వవాదమనీ, సంకుచితమనీ ప్రచారం చేస్తున్నారు. ఎంతటి అన్యాయం!

స్వార్థపరులు చేస్తున్న ఈ కువ్యాఖ్యల వల్ల మీరు (స్వయంసేవకులు) చలించకండి. సంస్థకు జన్మదాతలైన పూజ్య డాక్టర్ హెడ్గేవార్ మాతృభూమి సేవకై స్వార్థరహితమనే, భక్తి అనే ఉజ్జ్వలాదర్శాన్ని మీ ముందుంచారు. ముందుకు చూడండి. పురోగమించండి. దేశం మీ సేవకై ఎదురుచూస్తోంది.

మీ శారీరక ప్రదర్శనలను చూచి నేను ముగ్ధుడనయ్యాను. మీ సంచలన్(రూట్‌మార్చ్) లోని హుందాతనాన్నీ, మెలకువను నేను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాను. మీరు శారీరక శిక్షణలో చాల చక్కని స్థాయిని పొందారు. ఇది మీ దైనందిన కార్యక్రమ ఫలితమేననేది నిర్వివాదం.

ప్రజలు – ముఖ్యంగా యువకులు– శారీరకంగా శక్తినీ, మానసిక ఏకాగ్రతనూ, నైతిక శీలాన్నీ కలిగి ఉన్నప్పుడే దేశం వైభవ సంపన్నమవుతుంది. కేవలం కబుర్లవల్ల కాదు. ఈ ఊక దంపుడు ఉపన్యాసాలను విని విని విసిగిపోయాను. మాతృభూమి యొక్క పునరుద్ధరణకు అత్యావశ్యకమైన ఈ శిక్షణను సంఘం మీకు ఇస్తూ ఉండటం నాకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తోంది.

శ్రీ యాదవరావ్ జోషీ వంటి తేజోవంతులు, స్వార్థరహితులు అయిన నాయకులు నేడు దేశానికి అవసరం. మీలో ప్రతి ఒక్కరిలోనూ ఒక్కొక్క జోషీని చూడాలని

నా ఆకాంక్ష.

సైనిక వ్యక్తిగా నేనొక విషయాన్ని మీకు చెప్పదలచుకొన్నాను. ఏ జాతి ఉద్ధరణ అయినా 5 అంశాలపై ఆధారపడి ఉంటుంది. వానిలో మొదటిది స్థైర్యం. ఎంతటి భయానక పరిస్థితులలోనైనా మనం నిరాశను పొందకూడదు. కష్టాలనన్నిటినీ అవి వచ్చిన చోటికే త్రిప్పి కొట్టి మనం అచంచలంగా ఉండటము, రెండవది ఆర్థిక సుస్థిరత, మూడవది పారిశ్రామికాభివృద్ధి, నాల్గవది ధైర్యవంతులైన ప్రజలు, ఐదవది సైనిక శక్తి. ఈ సద్గుణాలన్నింటినీ మనం ప్రయత్నపూర్వకంగా అలవరచుకోవాలి.

మనది వైభవయుతమైన పరంపర. యుగయుగాలుగా మన జాతి గౌరవ గరిమను సంస్కృతం ప్రకటిస్తూ వస్తోంది. ప్రతి ఒక్కరికీ సంస్కృతంలో కనీసం

కార్యమే”

ప్రాథమికమైన విజ్ఞానమైనా ఉండాలని నేను వాంఛిస్తున్నాను.”

అంతకుపూర్వం సంఘ అఖిల భారతీయ బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ యాదవరావ్ జోషీ సంఘ ఆశయాదర్శాలను వివరిస్తూ గంభీరమైన ఉపన్యాసాన్ని ఇచ్చారు.

గౌరవనీయులైన అధ్యక్షులకు అధ్యక్ష ప్రణామంతో వార్షికోత్సవం ప్రారంభమయింది. ధ్వజారోహణ, సంఘ ప్రార్థనల అనంతరం గణవేషధారులైన స్వయంసేవకులు చక్కని శారీరక ప్రదర్శనలను ఇచ్చారు. ఆ తర్వాత జిల్లా సంఘచాలక్ కర్కల్ సదాశివరావు జనరల్ కరియప్పను పుష్పమాలాంకృతుణ్ణి చేశారు. ఉత్సవం సమాప్తమైన తర్వాత జనరల్ కరియప్ప పరమపూజనీయ డాక్టర్ హెడ్గవార్, శ్రీ గురూజీల అలంకృతములైన చిత్రపటాలు చూశారు. మంగుళూరు శాఖలోని ప్రముఖ కార్యకర్తలను ఆయనకు పరిచయం చేశారు.

మంగుళూరులోని విశాలమైన కేంద్రమైదానం ఈ మహోత్సవదర్శనార్థం విచ్చేసిన ప్రజలతో క్రిక్కిరిసిపోయింది.

– 6.3.1959 జాగృతి

నాడు జనరల్ కరియప్ప చెప్పినవే నేడు భాగవత్ గుర్తు చేస్తున్నారు!

అరున్నర దశాబ్దాల క్రితమే భారతమాత ముద్దుబిడ్డ జనరల్ కరియప్ప చాలా చక్కని విషయం చెప్పిన సంగతి పక్క వ్యాసం చదివితే అర్థమవుతుంది. సంఘం మీద ఏదైనా అభిప్రాయం ఏర్పరుచుకునే ముందు ఒక్కసారి వారి పనితీరును పరిశీలించండి అని ఆయన పిలుపునిచ్చారు. అది ఆయన స్వీయానుభవమని మంగుళూరు సభకు హాజరు కావడాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇటీవలి కాలంలోను, ఆర్ఎస్ఎస్ మీద ఒక అభిప్రాయానికి వచ్చే ముందు, ఒక్కసారి శాఖలను దర్శించవలసిందని సర్సంఘచాలక్ డా. మోహన్ భాగవత్ పలుమార్లు సూచించారు. ఇదేకాదు, జనరల్ కరియప్ప చెప్పిన చాలా విషయాలను డాక్టర్ భాగవత్ పునరుద్ఘాటించిన సంగతి అర్థమవుతుంది.

సంఘాన్ని అర్థం చేసుకోవాలంటే వేరే ఏ ఇతర సంస్థ దృష్టి కోణం నుంచి చూడడం సరికాదని ఆయన పలు సమావేశాలలో చెప్పారు. సంఘం స్వయంసేవకులను నిర్మిస్తుంది. వారికి విలువలు అందిస్తుంది. భారత పరమ వైభవ స్థితి కోసం పనిచేయడానికి సంసిద్ధులను చేస్తుంది అన్నారాయన. కానీ స్వయంసేవకులు తాము ఇష్టపడిన రంగంలో పాటు పడుతూ ఉంటే వారిని సంఘం నిర్దేశించదని స్పష్టం చేశారు. దేశంలో దేశభక్తి ప్రపూరిత వాతావరణం నిర్మించడానికి శాఖ నుంచి వెళ్లిన స్వయంసేవకులు తమ వంతు ప్రయత్నం చేస్తారని ఆయన తెలియచేశారు.



ముస్లింలను ఆర్ఎస్ఎస్ శాఖలలో అనుమతిస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన పలు సందర్భాలలో సూటిగానే సమాధానం ఇచ్చారు. గతంలో ఎవరైనా కొన్ని అభిప్రాయాలు ప్రకటించి ఉంటే, ఆ కాలాన్ని, ఆ సందర్భాన్ని కూడా పరిశీలించడం ధర్మమని కూడా డాక్టర్ భాగవత్ చెబుతూ వస్తున్నారు. తమను చాలా సందర్భాలలో అపార్థం చేసుకోవడమే ఎక్కువ అని ఆయన చెప్పారు. ఉదాహరణకు రిజర్వేషన్లు. తాము ఏనాడూ రిజర్వేషన్లను వ్యతిరేకించలేదని అన్నారు. ఈ విషయంలో మా మాటలకు పెడర్థాలు తీశారని కూడా గుర్తు చేశారు. భారతదేశంలో జనాభా సమీకరణలను,వాటి మధ్య సమతౌల్యాన్ని కాపాడక తప్పదని, మన జనాభా సమీకరణల మార్పునకు అక్రమ చొరబాట్లు పెద్ద సమస్య అని ఆయన నిష్కర్షగానే చెప్పారు. గోరక్షణ పేరుతో హింసకు పాల్పడడం కూడా ఆమోదయోగ్యం కాదనే సర్సంఘచాలక్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా ఢిల్లీ, బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్, ఇతర ప్రముఖ నగరాలలో జరిగిన అన్ని ప్రత్యేక కార్యక్రమాలలోను డా. మోహన్ భాగవత్ ఈ విషయాలనే పునరుద్ఘాటించారు కూడా.

హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో డా.భాగవత్ అన్న మాటలు ఒకసారి పరిశీలిద్దాం.

‘సంఘ్ అనే పేరు ఎంతో ప్రసిద్ధి. భారతదేశానికి చెందిన ఆర్ఎస్ఎస్ గురించి ఈ రోజు ప్రపంచమంతా తెలుసుకుంటున్నారు. కానీ సంఘ్ కార్యకలాపాల స్వరూపం ఏమిటి? దాని దృష్టి ఏమిటి? స్వయంసేవకులు ఏం చేస్తారు? వ్యవస్థ ఏమిటి? అనే విషయంలో అపోహలు ఉన్నాయి’ అని ఆయన అంగీకరించారు. అందుకు కారణం స్పష్టత లోపించడమే. కాబట్టి ఆ అపోహలను నివారించాలి అనే ఆయన కోరారు.

– జాగృతి డెస్క్

ఈస్టిండియా కంపెనీ డబుల్ దివాలా

ఈస్టిండియా కంపెనీ.. ఈ పేరు ఎక్కడో విన్నట్టు ఉందా? లేదా విన్నాం కదా అనిపిస్తున్నదా? దయచేసి అంత సున్నితమైన, సాదాసీదా అంశంగా ఈ కంపెనీ గురించి అనుకోవద్దు. ఇది ఆధునిక భారతదేశ చరిత్రలోనే కీలక ఘట్టాలకు, విపరిణామాలకు కేంద్రబిందువైన వ్యాపారసంస్థ. సుభిక్షమైన భారతావనికి మొదటిసారిగా కరవు కాటకాలను అనుభవానికి తెచ్చిన నేర్పు కలిగినది. రత్నగర్భను డొల్లచేసిన భయానక వ్యాపారం చేసిందిక్కడ. రాబర్ట్ క్లైవ్ అనే వాడితో, అతడి వారసులు వారన్ హేస్టింగ్స్, బెంటింక్ వంటి వాళ్ల నాయకత్వంలో భారతదేశాన్ని నిలువుదోపిడీ చేసినది ఇదే. భారతదేశాన్ని ఒక వలసదేశంగా మార్చేసిన ఈస్టిండియా కంపెనీ ఇప్పుడు రెండో సారి మూతపడింది.

డిసెంబర్ 31, 1600లో స్థాపించిన ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో ప్రవేశించి, 1757 నాటికి వ్యాపారంలో బాగా ముదిరి, పాలనాధికారాన్ని కూడా కైవసం చేసుకుంది. 1857లో ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామంతో బ్రిటిష్ రాణి చేతికి భారతదేశం మీద అధికారం ఇచ్చి, పెనం మీద ఉన్న భారతీయులను, రాణి పాలన అనే పొయ్యిలోకి నెట్టింది కంపెనీ. ఈస్టిండియా కంపెనీ కారణంగానే బెంగాల్‌లో మూడు కోట్ల మంది అకాల మరణం పాలయ్యారు. ఆ ప్రాంతం శవాల దిబ్బగా మారింది.

1800 సంవత్సరానికి-అంటే, స్థాపించిన రెండువందల ఏళ్లకి దీని వైభవం పరాకాష్టకు చేరింది. ఆనాడు దాని సొంత సైన్యమే రెండున్నర లక్షలు. అది కంపెనీ మాతృదేశం ఇంగ్లండ్ సైన్యం కంటే రెట్టింపు. సుగంధ ద్రవ్యాలు, పత్తి, పట్టు, తేయాకు, నీలిమందు తదితర ఉత్పత్తులతో ఇది ప్రపంచ స్థాయి వ్యాపారం చేసేది. ఇందుకు ఎన్నో ప్రాణాలను బలి తీసుకుంది. ఎందుకంటే ప్రతీది అక్రమమే. దీనిని ప్రశ్నించిన ఎందరినో ఉరికంబాలు ఎక్కించింది. అడ్డం తొలగించుకుంది. ఆనాడు ప్రపంచంలో ఉన్న జాయింట్ స్టాక్ కంపెనీలలో ఒకటి. భారత్‌లో తొలిసారిగా 1612-13 ప్రాంతంలో సూరత్‌లో తన వ్యాపార కేంద్రాన్ని మొదలు పెట్టింది. తరువాత గుడ్‌హోప్ కేంద్రం వరకు గుత్తాధిపత్యం సాధించింది. 1700 నాటి కోటలు నిర్మించుకుంది. స్థానిక పాలకులతో సైనిక ఒప్పందాలు చేసుకుంది. వారిలో వారికి గొడవలు పెట్టి అందరి సంస్థానాలు, ఆస్తులు తన పరం చేసుకునేది. 1757లో ప్లాసీ యుద్ధ విజయం తరువాత ఆ ప్రాంతంలో న్యాయస్థానాలు ఏర్పాటు చేసి, వన్ను వసూలు అధికారాన్ని సాధించింది.

భారతదేశాన్ని వలసదేశంగా, ఒక బానిసదేశంగా చూసిన ఇంగ్లండ్‌కు భారతీయ మూలాలు ఉన్న ప్రధాని కావడం కూడా చరిత్రాత్మకమే. ఈ పరిణామానికి ముందే ఈస్టిండియా కంపెనీని సంజీవ్ మెహతా అనే భారతీయ మూలాలు ఉన్న వ్యక్తి 2000 సంవత్సరంలో పునఃప్రారంభించే పని ఆరంభించాడు. 2010 నాటికి ఈ బ్రాండ్‌ను కొనుగోలు చేసి వ్యాపారం పునఃప్రారంభించాడు. ఒకప్పుడు భారతదేశాన్ని అతలాకుతలం చేసి, ఆధిపత్యం చెలాయించిన సంస్థ తన గుప్పెట్లో, భారతీయ మూలాలు కలిగిన ఒక వ్యక్తి చేతికి వచ్చిందని చెప్పుకోవడానికి సంజీవ్ ఆ సంస్థను తన స్వంతం చేసుకున్నాడన్న మాట ఉంది. 2017లో ప్రముఖ బ్రిటన్ దినపత్రిక 'ది గార్డియన్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజీవ్ చెప్పిన మాటలు దీనికే అద్దం పడతాయి. 'వాస్తవం ఏమిటీ అంటే, ఈస్టిండియా కంపెనీ ఇవాళ ఒక భారతీయుడి చేతిలో ఉంది.

బ్రిటిష్ వాళ్లు తీసుకున్న అప్పు



మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో (1914- 1918) బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం ఎలా వీలైతే అలా భారతీయుల నుంచి డబ్బులు సేకరించింది. తిరిగి ఇచ్చిందా? ఇవ్వలేదని ఈ కథనం చెబుతోంది.

మధ్యప్రదేశ్‌లోని షెహెూర్ పట్టణానికి చెందిన రుథియా కుటుంబం మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో ప్రభుత్వానికి రూ 35.000 అప్పుగా ఇచ్చింది. ఇంత సాహసం చేసిన ఆయన పేరు జుమ్మాలాల్ రుథియా. ఇప్పుడు అప్పుగా ఇచ్చిన ఆ డబ్బును తిరిగి తెచ్చుకోవాలని ఆయన వారసులు నడుం బిగించారు. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో ఇంగ్లండ్, బ్రిటిష్ ఇండియా డబ్బు సర్దుబాటు చేసుకోలేక తల్లడిల్లాయి. అలాంటి సమయంలోనే రుథియా కుటుంబం దగ్గర అప్పు చేసింది. తిరిగి ఇవ్వడం మరచిపోయింది. ఆనాడు జుమ్మాలాల్ అంటే షెహెూర్ పట్టణంలోనే ప్రఖ్యాత వస్త్ర వ్యాపారి. ఇది భోపాల్ సంస్థానంలో ఉంది. డబ్బుకు కటకటలాడుతున్న వేళ ఆయనను కోరి ఆ అప్పు తీసుకుంది. అందుకు సంబంధించిన పత్రాలు కూడా జాగ్రత్తగా రాయించుకున్నారు. వందేళ్లు అయిపోతున్నా ఇప్పటికీ వారు ఆ పత్రాలను భద్రంగా ఉంచుకున్నారు. ఇప్పుడు బయటకు తీశారు. జుమ్మాలాల్ ఆయన కుమారుడు సేథ్ మానక్ చంద్ రుథియా, మానక్‌చంద్ కుమారుడు వివేక్ రుథియా ఆ పత్రాలని జాగ్రత్తగా ఉంచారు. ఇందులో 2013లో మానక్‌చంద్ చనిపోయారు. ఇప్పుడు వివేక్ రుథియా ఇటీవల కుటుంబీకులతో చర్చించి ఆ సొమ్ము తిరిగి రాబట్టే పని ఆరంభించారు. వందేళ్ల క్రితం తీసుకున్న రూ. 35,000కు ఇప్పటికి వడ్డీ ఎంత అయి ఉంటుంది? ఇలాంటి సార్వభౌమాధికారం కలిగిన దేశాలు చేయగలవు కానీ, చట్టపరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని న్యాయశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. అవన్నీ ఎలా ఉన్నా ఆ సొమ్ము తిరిగి చెల్లించాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ వివేక్ నోటీసులు పంపించే పనిలో ఉన్నారు.

సరిగ్గా పాతికేళ్ల తరువాత ఆ అమ్మ కొడుకును చూసే అవకాశం వచ్చింది. అలాగే ఆ కొడుకు కూడా అమ్మను చూసే అవకాశం వచ్చింది. వాస్తవంగా అదొక ఉద్విగ్నభరిత క్షణం కావలసి ఉంది. కానీ విషాదాంతమైంది.

రెండున్నర దశాబ్దాల క్రితం తప్పిపోయినట్టు భావించిన సుశీలా ముర్ము అనే ఆమె ఆచూకీ ఇటీవల తెలిసింది. ఆమె సొంత రాష్ట్రం జార్ఖండ్. కానీ కోల్‌కతా నగరంలోని ఒక మిషనరీ అనాథాశ్రమంలో ఆమె ఉన్నట్టు కనుగొన్నారు. కానీ ఆమె కుమారుడు ఇంటికి తీసుకువెళ్లడానికి అంగీకరించలేదు. ఇందుకు వేరే కారణం ఏమీ లేదు. ఆమె క్రైస్తవంలో ఉన్నది. క్రైస్తవం నుంచి హిందూ ధర్మంలోకి వస్తే తన ఇంటికి రావచ్చునని చెప్పాడు. ఆమె అందుకు అంగీకరించలేదు. ఎవరిదారి వారిదైంది.

అంటే అర్థం ప్రతికూలత సానుకూలత అయింది. ఆనాటి ఈస్టిండియా కంపెనీ అణచివేత కోసం ప్రారంభమైంది. ఇవాళ ఆ కంపెనీ దయాగుణంతో మొదలయింది' అన్నారు. సంజీవ్ దీనిని తీసుకునే వరకు, అంటే 152 ఏళ్ల పాటు కంపెనీ ఊసే లేదు. ఇక్కడ చిన్న వివరణ అవసరం. 1857లో భారత దేశం రాణి పాలనలోకి వెళ్లిన తరువాత కంపెనీ మట్టి కరిచింది. వ్యాపారం నిలిపివేశారు. సైన్యం రద్దయింది. 1874లో బ్రిటిష్ పార్లమెంట్ చేసిన చట్టంతో ఈస్టిండియా కంపెనీ ఉనికి పోయింది.

కానీ ఇప్పటికి దానిపై హక్కుదారులు కొందరు ఉన్నారు. వారు 2000 సంవత్సరం ప్రాంతంలో కంపెనీని పునరుద్ధరిద్దామని ఉత్సాహపడ్డారు. అప్పుడే మేఫెయిర్ లక్జరీ బ్రాండ్ పేరుతో సంజీవ్ రంగ ప్రవేశం చేసి, కార్యకలాపాలు మొదలుపెట్టాడు. కొత్త కంపెనీ విలాసవంతమైన తినుబండారాలు అమ్మేది. ఈ సంస్థ మొత్తం 9,50,000 పౌండ్లు రకరకాల స్థాయిలలో బకాయి పడడంతో మూత పడక తప్పలేదు. అంటే పునః దివాలా తీయక తప్పలేదు. ఇప్పుడు ఇది ప్రపంచ వార్త. ఆఖరికి తన ఉద్యోగులకి కూడా 163,106 పౌండ్లు బకాయి పడింది. అంటే మన కరెన్సీ ప్రకారం రూ. 1.71 కోట్లు. ఇదే కాదు, ఈస్ట్ ఇండియా పేరుతో ఉన్న కొన్ని ఇతర కంపెనీలు కూడా మూతపడ్డాయి. అందులో ఈస్ట్ ఇండియా

కంపెనీ కలెక్షన్స్ లిమిటెడ్ ఒకటి. ఈ విషయాలన్నీ 'సండే టైమ్స్' పత్రిక వెల్లడించింది. కంపెనీ వెబ్‌సైట్ కూడా అంతర్ధానమైంది. లండన్‌లోని 97, న్యూబాండ్ స్ట్రీట్‌లో ఉన్న మేఫెయిర్ దుకాణం ఇప్పుడు ఖాళీ. దీనిని అద్దెకు ఇవ్వవలసిందని మధ్య వర్తులకు యజమానులు చెప్పారు.

ఈ కంపెనీని తన పరం చేసుకునే పనిని 2000 సంవత్సరంలో సంజీవ్ మెహతా ఆరంభించారు. చిల్లర వ్యాపారం చేసిన ఈస్టిండియా కంపెనీని హోల్‌సేల్ వ్యాపార సంస్థగా మార్చాలని అప్పటివరకు అందులో ఉన్న వాటాదారులు, లేదా హక్కుదారులు భావిస్తున్న సమయంలో సంజీవ్ ప్రవేశించారని ముందే చెప్పుకున్నాం. చివరికి 2010లో 2000 చదరపు అడుగుల పెద్ద దుకాణంలో ఈస్టిండియా కంపెనీ బ్రాండ్‌తో మేఫెయిర్ దుకాణం ప్రారంభించాడు. ఇందులో కేవలం విలాసవంతమైన, ఖరీదైన చాక్లెట్లు, మిఠాయిలు, సుగంధ ద్రవ్యాలు, ఇంకా ఇతర వస్తువులు విక్రయించేవారు. లండన్ మహా నగరంలో విఖ్యాతమైన ఫోర్ట్‌నమ్ అండ్ మేసన్ దుకాణంలో దొరికేవే ఇక్కడ కూడా లభ్యమయ్యేవి. ఈస్ట్ ఇండియా కంపెనీ నాడు అనుసరించిన పద్ధతిలో వ్యాపారం చేయడం ఇవాళ ఎవరికీ సాధ్యం కాదు. అడ్డంగా లాభాలు గడించిదం అసలే వీలు కాదు. అది సంజీవ్ గ్రహించలేకపోయారా?!

సిలువెక్కిన రక్త సంబంధం

ఈ వాస్తవ గాథ వెనుక కేవలం తల్లీకొడుకుల ఉద్విగ్న భరిత బంధమే కాదు, ఆ కొడుకు ఉన్న ప్రాంతంలో మతానికీ, మత మార్పిడులకూ సంబంధించిన ఉద్రిక్తతలు కూడా ఉన్నాయి. అలాంటి వాతావరణం నుంచి చాలా కుటుంబాలకు ఎదురవుతున్న సమాధానాలు దొరకని ప్రశ్నలు ఉన్నాయి. చాలా మంది ఎదుర్కొంటున్న సంఘర్షణ కూడా ఉంది.

సుశీలా ముర్ము ప్రస్తుతం డెబ్బయ్‌పడిలో ఉన్నారు. ఆమె తన కుటుంబాన్ని వీడి కొల్‌కతా వచ్చే వరకు ఆమె స్వగ్రామం జార్ఖండ్‌లోని గొడ్డా జిల్లా దహూపగఢ్ గ్రామం. కానీ ఆ గ్రామం నుంచి ఆమె కోల్‌కతా ఎలా వచ్చిందో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. అయితే 2001లో ఆమె కోల్‌కతా వీధులలో సంచరించిందన్న ఆధారం అయితే ఉంది. ఆఖరికి దక్షిణ కోల్‌కతాలో క్రైస్తవ మిషనరీలు నడుపుతున్న ఆశ్రమానికి చేరుకుంది. మొదట ఆశ్రయం పొందింది. తరువాత శరణార్థిగా మారింది. తన కుటుంబం, భర్త, కొడుకు గురించి లీలగా కొన్ని జ్ఞాపకాలు కూడా ఆమెకు ఉన్నాయి. కొందరు స్వచ్ఛంద సేవకులు ఆమెను ఆశ్రమానికి చేర్చారు.

తరువాత వెస్ట్‌బెంగాల్ రేడియో క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల సాయంతో సుశీల ముర్ము, ఆమె కుమారుడికి మధ్య వారధి ఏర్పడింది. చిట్టచివరకు ఆమె పొరియాహత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దహూపగడ్ గ్రామానికి చెందినదని బయటపడింది. దీనితో ఆమె కుమారుడు మదన్ బెస్రా ఆచూకీ

ఆమెకు తెలిసింది. మొదట మదన్ బెస్రా ఆమెతో వీడియో కాల్‌లో మాట్లాడాడు. 25 ఏళ్ల తరువాత ఆ తల్లీకొడుకుల మధ్య అలా మాట కలసింది. కానీ అంతలోనే ఆ ఇద్దరి సంతోషం ఆవిరైంది. ఆమె మతం మార్చుకుని, తిరిగి హిందూధర్మంలోకి వస్తే తప్ప ఆమెను తన ఇంటికి తీసుకువెళ్లే అవకాశం లేదని కొడుకు చెప్పేశాడు. తన కుటుంబం, అందులోని సంప్రదాయాలు అన్నీ గుర్తు చేసి, హిందూ ధర్మంలోకి వస్తేనే తల్లిగా స్వీకరిస్తానని ప్రకటించాడు. ఆమె మతం మార్చుకోకుండా తన గ్రామానికి వస్తే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయని కూడా తనకు ఉన్న సమస్యను తెలియచేశాడు. కానీ సుశీలా ముర్ము మతం మారడానికి అంగీకరించలేదు.

నిజానికి సుశీల క్రైస్తవంలోకి వివాహం కాకముందే వెళ్లింది. కానీ ఆమె భర్త హిందూ వ్యవసాయదారుడు. ఇప్పుడు ఆయన లేడు. కొడుకు పుట్టిన తరువాతే కాబోలు గ్రామస్థులు ఆమె క్రైస్తవురాలని తెలుసుకుని గ్రామం నుంచి బహిష్కరించారు. అప్పుడే ఆమె కోల్‌కతా చేరి ఉండవచ్చునని అనుకుంటున్నారు. మొత్తానికి ఆ తల్లీకొడుకుల మధ్య బంధం అలా సిలువ ఎక్కింది. తరచి చూస్తే ఇలా సిలువ మీద విలవిలలాడుతున్న భారతీయ బంధాలు, హిందూ కుటుంబ బంధాలు ఎన్నో! ఊహించగలమా!

లొంగిపోతానన్న మావోయిస్టును చంపిన సహచరులు

మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిస్టులు ఉండరని కేంద్రం ఇచ్చిన ప్రకటన ఆ రహస్య సంస్థలో ప్రకంపనాలు సృష్టిస్తున్నది. లొంగిపోవడమా; పోరాడడమా అనే అంశం మీద మావోయిస్టుల మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్టు కొన్ని ఉదాహరణలు చెబుతున్నాయి. ఒక జాతీయ దినపత్రిక ఇచ్చిన కథనం ఇందుకు మంచి ఉదాహరణ. ఒరిస్సా అడవులలో కుళ్లిన స్థితిలో బయటపడిన కంధమాల్ జిల్లా జూనియర్ మావోయిస్టు కమాండర్ అన్వేష్ లేదా రేణు మృతదేహం ఆ విభేదాలను గురించి వెల్లడిస్తున్నదని అధికారులు చెబుతున్నారు. రేణు డివిజినల్ కమిటీ సభ్యుడు. అలాగే కలహండి–కంధమాల్ బౌధ్–నయాగఢ్ మిలటరీ ప్లాటూన్ కమాండర్. ఇతడు చత్తీస్‌గఢ్‌లోని సుక్మా ప్రాంతానికి చెందిన వాడు. 31 ఏళ్ల రేణును పట్టిచ్చిన వారికి రూ. 27.5 లక్షల పారితోషికం కూడా ప్రభుత్వం ప్రకటించింది. రేణు మరణించే సమయానికి అతడి వద్ద ఏకే 47 రైఫిల్ కూడా ఉంది.

దర్యాప్తులో తేలిన ప్రాథమికాంశాలు ఇలా ఉన్నాయి. రేణు లేదా అన్వేష్ తన 12 మంది దళంతో లొంగిపోవాలని అనుకున్నాడు. ఎందుకంటే ప్రస్తుతం ఒక రహస్య సంస్థ అజ్ఞాతంలో ఉండి పోరాడే వాతావరణం లేదని అతడు అనుకున్నాడు. ఈ విషయమే రాష్ట్ర కమిటీ సభ్యుడు సుక్రుకు రేణుకు మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. సుక్రు ఇతడిని చంపి శవాన్ని పకీరీ రిజర్వే అడవిలోని ధారింగ్‌బాదీ పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలేశాడు. కంధమాల్ ఎస్‌పీ హరీశ్ బీసీ ఈ సంగతి చెప్పారు. జనవరి 29, 2026న ఈ హత్య జరిగిందని అధికారులు చెబుతున్నారు. సుక్రు రేణును కొట్టి చంపాడని కొన్ని వార్తలు వచ్చాయి. నిజానికి రేణు తన 12 మంది దళంతో లొంగిపోయి ఉన్నట్టయితే ఆ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి తీవ్ర విఘాతం కలిగేది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 30 మంది క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కాబట్టి సగం మంది లొంగిపోతే ఇక ఉద్యమం పూర్తిగా బలహీనపడుతుంది. ఒరిస్సాలో చాలా జిల్లాలను మావోయిస్టు రహితంగా ప్రకటించారు. ప్రస్తుతం సుక్రు నాయకత్వంలోనే మిగిలిన మావోయిస్టులు కంధమాల్ జిల్లాలో మాత్రమే కార్యకలాపాలు సాగిస్తున్నారు. మల్కాన్‌గిరికి చెందిన సుక్రు లేదా కృష్ణ వయసు 49 సంవత్సరాలు. ఇతడిని పట్టిచ్చిన వారికి ప్రభుత్వం రూ 55 లక్షల పారితోషికం ప్రకటించింది. కాగా ఫిబ్రవరి 22న జరిగిన ఆ అడవులలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మహిళ సహ ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు.

యూనస్‌కు మూడినట్టేనా?

అధికారాంతమందు చూడవలె..అంటారు. అంటే అధికారం చెలాయించిన తరువాత, పదవి ఊడిపోయాక ఇక చూడాలి ఆ వ్యక్తి పరిస్థితి అని! ఎవరైనా ఒక వ్యక్తి అధికారం శాశ్వతమన్న భ్రమలో అత్యుత్సాహం చూపించినా, చూపకపోయినా పదవి దిగిన తరువాత అతడి ముఖాన్ని ఎవరూ చూడరు. కానీ బాంగ్లాదేశ్‌లో అలా కాదు. అక్కడ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు హోదాలో సంవత్సరన్నర పాటు వైభోగం వెలిగించిన మహమ్మద్ యూనస్‌ని అక్కడి వారు ఉరికంబం మీద చూడాలను కుంటున్నారు. యూనస్ అధికారంలో ఉండగా రాజ్యాంగం ప్రకారం నిర్వర్తించిన విధులు ఏవీ తన పట్ల చూపలేదని బాంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆరోపించారు. బెంగాలీ దినపత్రిక కాలేర్ కంథోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మహమ్మద్ యూనస్‌ను అధ్యక్షుడు దుయ్యబట్టారు. తనను పదవి నుంచి తొలగించాలని జన్ జడ్ పేరుతో ఉద్యమం లేవదీసిన కొంతమందితో కలసి యూనస్ ప్రయత్నిం చారని షాబుద్దీన్ తీవ్రంగా ఆరోపించారు. కీలక నిర్ణయాల గురించి ఏనాడూ తనతో చెప్పిన పాపాన పోలేదని కూడా అధ్యక్షుడు ఆరోపించారు. ఇవన్నీ రాజ్యాంగ ఉల్లంఘనలేనని ఆయన అంటున్నారు. తన పర్యటనలు, చేసుకున్న ఒప్పందాలు గురించి చెప్పే ప్రయత్నం చేయలేదనీ, తనను రాజకీయంగా, పాలనాపరంగా ఏకాకిని చేయాలని యూనస్ చూశారని అధ్యక్షుడు ఆరోపించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్నవారు ఎవరు విదేశాలకు వెళ్లినా రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడికి తెలియచేయాలి. కానీ దాదాపు 14 పర్యాయాలు పర్యటనలకు వెళ్లినా ఆ పని యూనస్ చేయలేదని అధ్యక్షుడు చెబు తున్నారు. తన పత్రికా వ్యవహారాల విభాగాన్ని తొలగించడం, ప్రపంచ వ్యాప్తంగా బాంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల నుంచి కూడా తన ఫోటోను తొలగిం చడం తనను చాలా క్షోభ పెట్టిందని అధ్యక్షుడు చెప్పారు. తాజాగా అమెరికా–బాంగ్లా మధ్య జరిగిన

మమత నియోజక వర్గంలో 47 వేల దొంగ ఓట్లు

ఎన్ని అడ్డంకులు కల్పించినా మొత్తానికి పశ్చిమ బెంగాల్‌లో ఫిబ్రవరి చివరకు తుది జాబితాలు ప్రజల ముందుకు వచ్చాయి. ఫిబ్రవరి 28వ తేదీ మధ్యాహ్నానికి వెలువడిన జాబితాల ప్రకారం ముఖ్యమంత్రి మమతా దీదీ నియోజక వర్గం అందరి దృష్టిని ఆకర్షించక తప్పలేదు. ఎందుకంటే ఆమె పోటీ చేసే భవానీపూర్ నియోజక వర్గం ఒక్క దాని నుంచే 47,111 ఓట్లు తొలగించారు. ఇది దక్షిణ కోల్‌కతాలో ఉంది. తొలగించిన ఓట్లు మరణించిన వారివి, శాశ్వతంగా అక్కడ నుంచి వెళ్లిపోయిన వారివి, లేదా పరిశీలన సమయంలో ఆచూకీ లేకుండా పోయినవారు, బోగస్ ఓటర్లవి కలపి ఇన్ని తొలగించవలసి ఉంది. అదే నియోజక వర్గంలో మరొక 14,154 ఓట్లు న్యాయాధికారులు తుది నిర్ణయం కోసం వేచి ఉన్నాయి. మొత్తానికి ఎస్ఐఆర్ ప్రక్రియ తరువాత వెల్లడించిన జాబితాలలో ఇలాంటి భీకర సత్యాలు వెలుగు చూశాయి. వీధికెక్కి ఎన్నికల కమిషన్‌ను తిట్టినా, పత్రికలకు ఎక్కి కేంద్రాన్ని దూషించినా, కోర్టుకెళ్లి నల్లకోటు వేసుకుని కేకలు వేసినా జరిగేది జరిగిపోయింది. న్యాయాధికారుల సమక్షంలో ఎస్ఐఆర్ నిర్వహించవలసిందని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఇదంతా సాధ్యమైంది. మొత్తానికి అన్నీ కలిపి పశ్చిమ బెంగాల్‌లో 65 లక్షల ఓట్లు తొలగించవలసి వచ్చింది. ఈ విషయం ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మనోజ్ అగర్వాల్ వెల్లడించారు. ఇప్పుడు బెంగాల్ ఓటర్ల సంఖ్య 7.08 కోట్లుగా తేలింది. తొలగించిన ఆ 65 లక్షల ఓట్లలో 25 లక్షలు మరణించినవారివేనని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి సుకాంత మజుందార్ తెలియచేశారు. దీనిని బట్టి ఇంతవరకు తృణమూల్ కాంగ్రెస్ ఎలా విజయం సాధిస్తూ వచ్చిందో అర్థమవుతున్నదని ఆయన అన్నారు. ఈసారి ఎన్నికలలో అధికార పార్టీకి ఇలాంటి

టక్కుటమార విద్యలు ప్రదర్శించే అవకాశం దాదాపు లేదని కేంద్రమంత్రి అన్నారు. ఓటర్లుగా నమోదు కావడానికి,లేదా ఇతర అవసరాలకి ప్రజల వద్దకు వెళ్లిన వేలాది దరఖాస్తులు కూడా తిరిగి రాలేదు. ఇలాంటి బెంగాల్‌లోనే చౌరంఘీ నియోజక వర్గంలో 74.505 ఉండగా, జోరాసంకో నియోజక వర్గంలో 67.578 దరఖాస్తులు తిరిగి రాలేదు.

సుంకాల ఒప్పందం కూడా తనకు తెలియకుండానే జరిగిందని అన్నారు.

తనను పదవీచ్యుతుడిని చేసి, ఒక మాజీ ప్రధాన న్యాయమూర్తిని అధ్యక్షుని చేయాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నించిందని షాబుద్దీన్ తెలియచేశారు. అయితే బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఆ కష్టకాలంలో తనకు అండగా నిలిచిందని చెప్పారు. ఇప్పుడు బీఎన్‌పీయే అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసినదే. తనకు విదేశాల నుంచి వచ్చిన ఆహ్వానాలను పరిగణనలోనికి తీసుకోకుండా యూనస్ ప్రజల దృష్టి నుంచి తప్పించాలని కుట్ర పన్నారని కూడా చెప్పారు. కతార్‌లో జరిగే ఒక కార్యక్రమానికి తాను హాజరు కాబోవడం లేదని ప్రభుత్వమే ఒక లేఖ రాసి, తన చేత సంతకం చేయించే ప్రయత్నం చేసిందని షాబుద్దీన్ వెల్లడించారు.

ప్రస్తుతానికి యూనస్‌ను అధికారిక నివాసం జమున నుంచి ఖాళీ చేయించారు. బీఎన్‌పీ ప్రభుత్వం తరువాత ఎలాంటి చర్య తీసుకుంటుందో వేచి చూడాలి. రాజ్యాంగ ఉల్లంఘన పేరుతో అధ్యక్షుడు ఆరోపణలు చేయడం యూనస్‌కు ప్రమాద ఘంటిక వంటిదేనని విశ్లేషకులు చెబుతున్నారు.

ముస్లిమేతర దేశాలలోనే ముస్లింలు క్షేమం

భారతదేశంలో ముస్లింలు ప్రపంచంలో ఉన్న చాలా ముస్లిం దేశాలలోకి ప్రవేశించాలని అనుకోరు. అందుకు కారణం ఒక్కటే. వారు భారత్‌లో క్షేమంగా ఉన్నారు. యూరప్, అమెరికా, భారత్‌లలో ముస్లింలు ముస్లిం దేశాలలో కంటే క్షేమంగా ఉన్నారు. బాంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ ఈ విషయం బల్లగుద్ది చెప్పారు. హిజాబ్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ, మహిళలను అణచివేస్తున్న ఇరాన్ ప్రభుత్వం పోయి, ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ముస్లింలు క్షేమంగా ఉన్నారని, ఇంకా చెప్పాలంటే, యూరప్, అమెరికా, ఇంకా ముస్లిం మెజారిటీ లేని దేశాలలోనే వారు క్షేమంగా ఉన్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజలకు స్వేచ్ఛ, స్త్రీపురుష సమానత్వం ఉండాలని ఆమె కోరారు. నెట్‌వర్క్ 18 చానల్ ఫిబ్రవరి 28న నిర్వహించిన రైజింగ్ భారత్ సమ్మిట్‌లో ఆమె ప్రసంగించారు. ఇస్లాం మతం ఆధారంగా నడిచే దేశాలలో ప్రభుత్వాలు మారవలసిందేనని ఆమె స్పష్టం చేశారు. తమకు ఇష్టంలేని ప్రభుత్వాల పాలనలో ఉన్న ప్రజల అభిప్రాయాలను శక్తిమంతమైన దేశాలు పరిగణనలోనికి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్, బాంగ్లాలలో ఇలాంటి ప్రభుత్వాలే ఉన్నాయని ఆమె చెప్పారు. ఇరాన్‌లో ముల్లా పరిపాలన మారి తీరాలని, హిజాబ్‌ను కచ్చితంగా ధరించాలన్న పేరుతో అక్కడ ఎంతోమంది మహిళలను చంపారని ఆమె ఆరోపించారు. ఇరాన్‌లో కనుక గమనిస్తే అక్కడ చాలా మంది మహిళలకు హిజాబ్ ధరించడం ఇష్టం లేదన్న సంగతి స్పష్టమవుతుందని అన్నారు. అందుకే అక్కడ ఆ ముల్లా రాజ్యం పతనమై ప్రజాస్వామ్యం నెలకొనాలని ఆమె స్పష్టం చేశారు. ఇరాన్ మీద ఆమెరికా, ఇజ్రాయెల్ దాడులు ఆరంభించాయన్న వార్తలు వచ్చిన వెంటనే ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. భారత్‌లో, యూరప్, అమెరికాలలో ముస్లింలు క్షేమంగా బతుకుతున్నా, బాంగ్లాదేశ్‌లో మైనారిటీలు, అందులో హిందువులు భయంభయంగా బతుకుతున్నారని, అక్కడ నుంచి ఎప్పుడు బయటపడతామా అని ఎదురు చూస్తున్నారని తస్లీమా అన్నారు. ముస్లింలు కూడా సెక్యులరిస్టు దేశాలకు రావడానికి చూస్తున్నారని ఆమె అన్నారు. ★

కథ

చీకటి పడి చాలా సమయం అవుతుండటంతో ఇంట్లో వాళ్లంతా గాఢ నిద్రలో ఉన్నారు ఒక్క అనురాధ తప్ప, మౌనం ఆవరించిన ఇంట్లో తను మాత్రం తన లోపలి నుండి వచ్చే మాటలని ఆపలేకపోయింది. ఇలా అయితే కష్టం అని బెడ్ మీద నుండి లేచి మంచి నీళ్లు తాగడానికి కిచెన్ లోకి వెళ్లింది.నీళ్లు తాగి కాసేపు ఇంట్లోనే అటు ఇటు నడుస్తూ తన చూపుని హాల్‌లో ఉన్న తన రీడింగ్ టేబుల్ మీద పడేసింది. కాసేపు ఏమన్నా చదివి పడుకుందాం అని అనుకోని టేబుల్ ముందు ఉన్న కుర్చీలో కూర్చుంది. ఇంతలో డైరీ రాయలేదు అనే విషయం గుర్తొచ్చి పక్కనే ఉన్న బాగ్‌లో నుండి డైరీ తీసి రాయడం మొదలు పెట్టింది అనురాధ.

"ఈ రోజు అసలు ఏం బాగాలేదు." ఒకసారి ఆగి వెనక పేజీలు తిరగేసి చూసింది. దాదాపు అన్ని పేజీల్లో మొదటి వాక్యం ఏ మాత్రం మారలేదు. తనలో తానే నవ్వుకొని మళ్లీ రాయడం మొదలు పెట్టింది. "ఒక పెళ్లి అయినా అమ్మాయి జీవితం అసలు ఎందుకు ఇంత కష్టంగా ఉంటుంది. నాకేం తక్కువ మంచి ఉద్యోగంఉంది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంచి భర్త ఉన్నాడు. నా వాళ్లు అని చెప్పుకోడానికి వీళ్లు ఉన్నారు కానీ నన్ను అర్థం చేసుకోడానికి ఉన్నది. వీళ్లు అని చూపించడానికి ఎవరు ఉన్నారు?"

"ప్రతి రోజు లాగానే ఈరోజు కూడా ఉదయానే 5 గంటలకి లేచా, కాసేపటికే వంట పని మొదలు పెట్టాను. 6:30కి పిల్లలు ఇద్దరిని లేపాను. చిన్నోడు విసిగించకుండా లేచి రెడీ అయ్యాడు కానీ పెద్ద పిల్ల చాలా ఇబ్బంది పెట్టింది. ఎందుకు లేవట్లేదు అని అడిగితే రాత్రి పడుకునే సరికి లేట్ అయింది అమ్మ అని చెప్పి మళ్లీ పడుకుంది. అసలు ఈ పిల్ల రాత్రి పూట తొందరగా పడుకోకుండా ఏం చేస్తుందో అని అడిగితే దానికి కోపంతో అరిచేస్తుంది నా మీద ఇంటర్ చదువుతున్నప్పుడే ఇలా ఉంటే పెద్దయ్యాక ఎలా తాయారు అవుతుందో... దాన్ని నిద్ర నుండి లేపేసరికి నా తల ప్రాణం తోకకి వచ్చింది. ఈలోపు స్టౌవ్ మీద పెట్టిన కూర మాడిపోతుంది.కిచెన్‌లోకి పరుగు పెట్టాను. కూర పూర్తి అయినా తరువాత ఇడ్లీ చేశాను. దాంతో పాటు చట్నీ ఉంటే కానీ ఆయన తినరు..చట్నీ ఉంటే పిల్లలు తినరు. ఇలా ఎవరికీ వారు అడ్జస్ట్ అవ్వకుండా టెక్కు చూపించేవాళ్లే కానీ నా కోసం అడ్జస్ట్ అయ్యేవాళ్లు ఎవరు లేరు. అయినా నేను చేసేది నావాళ్ల కోసమేగా అని సర్ది చెప్పుకొని ఆయన కోసం చట్నీ పిల్లల కోసం సాంబార్ చేస్తుండగా మా చిన్నోడు కేక వేసాడు వాడి బుక్స్ దొరకడం లేదు అని. చిన్న చిన్న పనులు చేసుకోవడం కూడా ఎంత కష్టం అయింది ఈ కాలం పిల్లలకి ఆ

స్వాతంత్ర్యం

మాడుగుల అభ్యుదయ్

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

బుక్స్ ఏవో వెతికి ఇచ్చాను... ఇంతలో పెద్దది, దాని ఫేస్ క్రీం ఎదో కనపడటం లేదు అని, ఇంటర్ చదువుకునే పిల్లవి నీకు ఎందుకే క్రీములు మేక్‌అప్‌లు అని అంటే, "మా....దిస్ ఇస్ సన్ స్క్రీన్ .. నీకు చెప్పిన అర్థం కాదులే...." అని అంది. దీనికి మాటలు రాని వయసులో అది ఏం చెప్తుందో అర్థం చేసుకున్న నేను, ఇప్పుడు ఇది చెప్పినా అర్థం చేసుకోలేను అంటా..చెప్తేనేగా నాకు తెలిసేది. ఏం చెప్పకుండా అర్థం కాదు అంటే ఎలా?"

ఒక్క క్షణం ఆగి గుండె లోతులోనుండి పైకి ఎగబాకుతున్న దుఃఖాన్ని దిగ మింగి పెన్ను కదపడం మొదలు పెట్టింది అనురాధ.

"అలా పొద్దున్న పిల్లలిద్దరికీ తినిపించి లంచ్ బాక్స్ పెట్టి ఆయనకీ క్యారేజ్ ఇచ్చాను. చిన్నోడిని స్కూల్ బస్సు, పెద్దదాన్ని కాలేజీ బస్సు ఎక్కించి టైం చూసాను.నా కళ్లు పరిగెడుతున్న గడియారం ముళ్ల కన్నా వేగంగా గిర్రున తిరిగాయి. ఇంకా ఇరవయి నిమిషాలే ఉంది. ఈ లోపు నేను స్నానం చేసి టిఫిన్ తిని ఆటో వెతుక్కొని స్కూల్‌కి వెళ్లాలి. ఈ ప్రక్రియ గురించిఆలోచించే సరికే రెండు విలువైన నిమిషాలు గడిచాయి. ఇంత పొద్దున్నే లేచిన కూడా ఎందుకు ఇంత లేట్ అయింది. ఇంకేం చేస్తాను లే అని స్నానానికి వెళ్లి వచ్చా. పిల్లలు ఇద్దరు పడక సర్దుకోలేదు. చాలా ఛండాలంగా ఉంది వాళ్ల గది. కనీసం లేచాక బేడీషీట్స్ కూడా మడత పెట్టలేదు. ఆ పని చేయమని కొన్ని వందల సార్లు చెప్పాను. అయినా వింటేగా. స్నానం చేసి వచ్చాక తినే అంత టైం లేదు అందుకే తినకుండా పరుగు పరుగున ఆటో ఎక్కి స్కూల్‌కి వెళ్లాను. ఇంతకముందు ఉన్నంత ఆక్టివ్‌గా ఉండలేక పోతున్నాను. వయసు పెరగడం వల్లనో పిల్లలు పెరగడం వల్లనో అర్థం అవ్వట్లేదు. ఎక్కువ సేపు నిలబడలేకపోతున్న. నడవలేకపోతున్నాను. సరిగ్గా తినకపోవడం వల్లనేమో... అయినా నా పిల్లలు మావారు కడుపునిండా తినాలి అని ప్రతిరోజు పాకులాడుతానుగా అసలు వాళ్లకి నేను తింటున్నానో లేదో అనే విషయం అయినా తెలుసా? ఏమో తెలిసినా నాకు ఏమైనా సహాయం చేస్తారా ఏంటి?

ఈలోపు స్కూల్‌కి చేరుకున్నాను. కాస్త లేట్ అయ్యాను. ఆలస్యం చేయకుండా క్లాస్‌కి వెళ్లాను. మొదటి రెండు క్లాస్‌ల్లో పిల్లలు పెద్దగా అల్లరి చేయకుండా బానే ఉన్నారు. కానీ తరువాతి రెండు క్లాసుల్లో నరకం కనిపించింది. గవర్నమెంట్ స్కూల్ లోని పిల్లలు ఇంత మొరటుగా ఉన్నారు ఏంటి అని అనుకోని రోజే లేదు. మేము కూడా చదువుకుంది ఇలాంటి స్కూల్‌లోనే కదా? ఏ రోజు అయినా మా గురువుకి ఎదురు చెప్పేవాళ్లం కాదు. కానీ ఈ రోజులు వేరు ఒక వైపు క్లాస్ చెప్తుంటే కనీసం పర్మిషన్ అడగకుండా బయటకి వెళ్తాడు ఒకడు. మరొకడు లాస్ట్ బెంచ్‌లో నుండి అరుస్తూ క్లాస్ మొత్తాన్ని డిస్టర్బ్ చేస్తాడు. ఇలాంటివి ఎన్నో....

అసలే ఉదయం తినలేదు అంటే ఇక్కడ వీళ్లతో

ఇంకొక లొల్లి, మూడు క్లాసులు దాటేసరికి నీరసం వచ్చింది. అయినా సరే లంచ్ వరకు ఉండగలిగాను. ఎంతో నిరీక్షణ తరువాత లంచ్ బెల్ మోగింది. ఆ బెల్ సౌండ్ నా పాలిట ఎ.ఆర్ రెహ్మాన్ సంగీతంలా అనిపించింది. స్టాఫ్ రూమ్‌లో కూర్చొని లంచ్ బాక్స్ ఓపెన్ చేసి ఒక ముద్ద పెట్టుకున్నా.. ఉప్పు కాస్త ఎక్కువైంది. ఆకలికి అదేం తెలియలేదు. కానీ మెదడు రాబోయే ప్రమాదాన్ని అంచనా వేసింది. ఫోన్ మోగింది. ఆయనే. ఫోన్ చేసి కూరలో ఉప్పు ఎందుకు ఎక్కువైంది? అని చీవాట్లు పెట్టాడు. నాకు అర్థం కాక అడుగుతున్నాను ఇప్పుడు నాకు కాల్ చేసి తిట్టడం వల్ల దాని రుచి మారుతుందా? లేదా నేను ఇప్పడికి ఇప్పుడు ఏమన్నా మంత్రం వేసి దాన్ని మార్చగలనా? నేను తినేది కూడా అదే కూర కదా? కావాలని మాత్రం చేయనుగా? మార్చలేని విషయాల గురించి ఆలోచిస్తూ ఎందుకు టైం వేస్ట్ చేస్తారో మనుషులు? వంటలో తప్పులు జరగడం అతి సామాన్యమైన విషయం దానికి ఎవరు అతీతులు కారు. అయినా మీరు ఎప్పుడైనా కిచెన్‌లోకి వస్తేగా తెలిసేది. ఒకసారి వీళ్లతో వంట చేయిస్తే కానీ మా బాధలు అర్థం కావు.. అని మనసులోనే అనుకొని ఫోన్ పెట్టేసాను. తినడం పూర్తి అయినా తరువాత మిగిలిన క్లాసులు కూడా చెప్పేసి ఇంటికి వచ్చా. కాసేపు రెస్ట్ తీసుకుందాం అని అలా సోఫాపై వాలాను. అలా కూర్చోగానే, ఉదయం టైం లేక మధ్యలోనే ఆపేసిన పనులు అన్నీ కళ్ల ముందు నాట్యం చేశాయి. గిన్నెలు కడగాలి, ఇల్లు క్లీన్ చెయ్యాలి, బట్టలు వాషింగ్‌మెషిన్‌లో వెయ్యాలి, డిన్నర్ ప్రిపేర్ చెయ్యాలి. ఒకొక్క పని సోఫాలో ఉన్న 'నన్ను లేచిరా' అని పిలుస్తున్నాయ్. ఇన్ని పనులు చేస్తున్నానని ఆయనకీ చెప్తే 'పని మనిషిని మాట్లాడాలా?' అని అడుగుతాడు. నాకు అర్థం కాదు, నలుగురు ఉన్న మిడిల్ క్లాస్ ఇంట్లో పని మనిషి

ఇది మరీ బాగుంది ఒక తల్లి తన పిల్లలకి నాలుగు మంచి మాటలు చెప్తే ఇంత కోపం వస్తుందా? నేనేం తప్పుగా చెప్పలేదుగా మరి అది ఎందుకు అలా అరిచింది? నా కుటుంబం కోసం నేను ఇంత కష్టపడుతున్నప్పుడు వాళ్లేందుకు నన్ను ఎందుకు అర్థం చేసుకోవడం లేదు? లంచ్ బాక్స్ తినకపోయినా, మార్కులు సరిగ్గా రాకున్నా, రూమ్ నీట్‌గా సర్దుకోకపోయినా ఏం అనడం లేదుగా? అన్నీ పనులు నావే అనుకొని చేస్కుంటూ పోతుంటే వీళ్లకి నా కష్టం ఎందుకు తెలియడంలేదు?

అవసరమా? అందరు ఏదో ఒక పని చేసి సహాయ పడితే సరిపోదా? ఇంతలో పిల్లలు ఇద్దరు వచ్చారు. వాళ్లకి సాయంత్రం అయితే ఆకలి అవుతుంది. వంటగదిలోకి వెళ్లి, కొన్ని స్నాక్స్ చేసి పెట్టాను. ఈలోపు చీకటి పడింది.

సింక్‌లో ఉన్న గిన్నెలు కడిగాను. పెద్ద పిల్ల లంచ్ బాక్స్ మొత్తం అలానే ఉంది. అది తినలేదు అని అర్థం అయింది. బాధ కోపం ఒక దాన్ని మించి మరొకటి గుర్రాల లాగా పోటీ పడుతూ వచ్చాయి నాకు. ఎందుకు తినలేదు అని అడిగితే, "ఫ్రెండ్ బర్త్‌డుమా.. బయట తినేసాం" అని సింపుల్‌గా చెప్పింది. 'పోనీలే ఎక్కడో చోట తినిందిగా' అని సర్ది చెప్పుకున్నాను. ఇప్పుడు దాంతో వాదించే శక్తి నాకు లేదు. ఆ లంచ్ బాక్స్‌లో ఉన్న భోజనం ఇంకా పాడు అవ్వలేదు రాత్రికి తిందాంలే అని ఫ్రిడ్జ్‌లో పెట్టాను. తరువాత బట్టలు వాషింగ్ మెషిన్‌లో వేసి, ఇల్లు మొత్తం సర్ది పెట్టి మళ్లీ కిచెన్‌లోకి వచ్చి డిన్నర్ చేయడం మొదలుపెట్టాను. ఈలోపు ఆయన వచ్చారు. బాగ్ బెడ్ మీద పడేసి సాక్స్ చెల్లా చెదురుగా పడేసి కనీసం కాళ్లు కూడా కడుక్కోకుండా లోపలకి వచ్చి సోఫా పైన ఫోన్ చూస్తూ కూర్చున్నాడు. 'చిన్నపిల్లలకి అంటే ఎన్ని అయినా చెప్తాము ఇంత పెద్దమనిషికి ఏమని చెప్తాము' రగులుతున్న ఆవేశాన్ని అణుచుకోగలిగాను. ఓపికతో ఆయన చేసిన పని లన్నీ సర్దుతూ వచ్చాను. వంట పూర్తి అయింది.

అందరం డైనింగ్ టేబుల్ మీద కూర్చున్నాం. భోజనం మొదలు పెట్టాం. పెద్ద పిల్ల ఫోన్ చూస్తూ తింటుంది. ఈ మధ్య దాని ప్రవర్తనలో చాలా మార్పు వస్తుంది. ఎక్కువ సమయం ఫోన్‌లోనే గడుపుతోంది. ఆలస్యంగా నిద్రపోతోంది, చిన్న చిన్న వాటికే విసుక్కుంటోంది..

కోపంలో అరుస్తుంది. తినేటప్పుడు ఫోన్ ఎందుకమ్మా?తిన్నాక చూసుకుందువ్‌లే అని అన్నాను. అది వినిపించుకోలేదు. మళ్లీ చెప్పాను, వినిపించుకోలేదు. ఇక నా వల్లకాలేదు. "గీతా చెవులు వినపడటం లేదా? చెప్తుంటే నీకు కాదా ఫోన్ పక్కన పడేయ్"అని అరిచాను. "ఎందుకు అమ్మ అలా అరుస్తావ్ తినేటప్పుడు కూడా ఎందుకు మైండ్ ఖరాబ్ చేస్తావ్" అని నా మీదే అరిచి లేచి బెడ్రూం లోకి వెళ్లిపోయింది. నేను అలాగే చూస్తూ ఉండిపోయాను. "ఎందుకే దాన్ని తినేటప్పుడే డిస్టర్బ్ చేస్తావ్ అది తినేదే తక్కువ" అని ఆయన దాని వెనకే వెళ్లాడు ప్లేట్ పట్టుకొని తినిపించడానికి.

ఇది మరీ బాగుంది ఒక తల్లి తన పిల్లలకి నాలుగు మంచి మాటలు చెప్తే ఇంత కోపం వస్తుందా? నేనేం తప్పుగా చెప్పలేదుగా మరి అది ఎందుకు అలా అరిచింది? నా కుటుంబం కోసం నేను ఇంత కష్టపడుతున్నప్పుడు వాళ్లేందుకు నన్ను ఎందుకు అర్థం చేసుకోవడం లేదు? లంచ్ బాక్స్ తినకపోయినా, మార్కులు సరిగ్గా రాకున్నా, రూమ్ నీట్‌గా సర్దుకోకపోయినా ఏం అనడం లేదుగా? అన్నీ పనులు నావే అనుకొని చేస్కుంటూ పోతుంటే వీళ్లకి నా కష్టం ఎందుకు తెలియడంలేదు? అయినా పనుల్లో సహాయపడమని అడిగానా?

నేను మాత్రం ఏం ఆశిస్తాను? నా పిల్లలు సంతోషంగా ఉండటమేగా... ఇంకా అంటే కూర బాలేనప్పుడు "పర్లేదు అమ్మ" అలిసిపోయినప్పుడు "ఏమన్నా సహాయం కావాలా రాధా?" అనే పిలుపులు చాలవా నా ప్రాణానికి వంద ఏనుగుల బలం రావడానికి? అసలు నేను ఏం తింటున్నానో అని అయినా చూస్తున్నారా ఎవరైనా?" అని రాస్తూ పెన్ కింద పెట్టింది. ఈసారి తన ప్రమేయం లేకుండా కురుస్తున్న కన్నీటి ధారలని ఆపలేకపోయింది. కొన్ని క్షణాల్లో తేరుకొని తన డైరీని బాగ్‌లో వేసింది.

ఒక్క క్షణం కళ్లు మూసుకుంది.

మరుసటి రోజు పోరు కోసం సిద్ధపడింది....

గుర్తింపు కోసమో, చప్పట్ల కోసమో కాదు.

కేవలం తన కుటుంబం కోసం. ★

దేశవాళీ క్రికెట్ రంజీట్రోఫీలో సరికొత్త విజేతగా జమ్మూ-కశ్మీర్ అవతరించింది. 2025-26 సీజన్ రంజీ టైటిల్‌ను అందరి అంచనాలు తలకిందులు చేసి మరీ సొంతం చేసుకొంది. ప్రతిష్టాత్మక రంజీ టైటిల్ నెగ్గిన 10వ జట్టుగా రికార్డుల్లో చేరింది.

జమ్మూ-కశ్మీర్ సరికొత్త చరిత్ర!

జమ్మూ-కశ్మీర్ అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది సరిహద్దు ఉగ్రవాదం, బాంబు పేలుళ్లు, ఉద్రిక్త వాతావరణం. అయితే ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల చొరవ, పూనిక, పట్టుదలతో ఇప్పుడు జమ్మూ- కశ్మీర్ అంటే క్రీడలకు సరికొత్త చిరునామా. దానికి తాజా నిదర్శనమే దేశవాళీ క్రికెట్ చాంపియన్లకు ఇచ్చే ప్రతిష్టాత్మక రంజీట్రోఫీని జమ్మూ-కశ్మీర్ జట్టు తొలిసారిగా గెలుచుకోడం.

అందరి అంచనాలు తలకిందులు

దేశవాళీ రంజీట్రోఫీలో ముంబై, కర్నాటక, బెంగాల్, విదర్భ, సౌరాష్ట్ర, హైదరాబాద్, మధ్యప్రదేశ్, ఢిల్లీ లాంటి బడాజట్ల ఆధిపత్యమే కనిపిస్తుంది. అయితే.. 2025-26 సీజన్‌లో మాత్రం బలమైన పలు ప్రత్యర్థులతో పాటు మొత్తం 37 జట్లతో పోటీపడి మరీ పరాస్ డోగ్రా నాయకత్వంలోని జమ్మూ-కశ్మీర్ జట్టు తన తొలి టైటిల్‌ను అందుకోడం ద్వారా చరిత్ర సృష్టించింది.

మూడుసార్లు విజేత, అపారఅనుభవం, కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్ లాంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లతో కూడిన కర్నాటక జట్టుతో జరిగిన టైటిల్ సమరంలో అంతగా పేరులేని పలువురు యువ ఆటగాళ్లతో కూడిన జమ్మూ-కశ్మీర్ జట్టు సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించడం ద్వారా సరికొత్త విజేతగా అవతరించింది. హుబ్లీ వేదికగా జరిగిన ఫైనల్‌లో కీలక టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ ఎంచుకొన్న జమ్మూ-కశ్మీర్ జట్టు 584 పరుగుల భారీస్కోరుతో మ్యాచ్ పై పట్టు బిగించింది.

ఓపెనర్ శుభం పుందిర్ 121 పరుగులు, యవార్ హుస్సేన్ 88, పరాస్ డోగ్రా 70, అబ్దుల్ సమద్ 61, కన్హయ్య వాద్వాన్ 70, సాహిల్ లోత్రా 72 పరుగుల స్కోర్లతో బ్యాటింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది.

బారముల్లా ఎక్స్‌ప్రెస్, జమ్మూ-కశ్మీర్ ఫాస్ట్ బౌలర్ అకిబ్ నబీ 54 పరుగుల 5 వికెట్లతో చెలరేగిపోడంతో కర్నాటక తక్కువస్కోరుకే కుప్ప కూలింది. భారీ తొలిఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన కాశ్మీర్ జట్టు 4 వికెట్లకు 342 పరుగుల స్కోరుతో టైటిల్ ఖాయం చేసుకొని గలిగింది. ఓపెనర్ ఇక్బాల్ 160, సాహిల్ లోత్రా 101 పరుగులతో 197 పరుగుల కీలక భాగ స్వామ్యంతో తమ జట్టు ఆధిక్యాన్ని 633 పరుగులకు పెంచడంతో మ్యాచ్ ఫలితం తేలకుండానే డ్రాగా ముగిసింది. దీంతో 200 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత సాధించిన జమ్మూ-కశ్మీర్ జట్టును విజేతగా ప్రకటించారు.

రంజీట్రోఫీ చరిత్రలో 10వ జట్టుగా...

నవానగర్ మహారాజా సర్ రంజీత్‌సింగ్ జీ స్మారకార్థం 1934లో ప్రారంభమైన రంజీట్రోఫీకి తొమ్మిదిదశాబ్దాలకు పైగా చరిత్రే ఉంది. ప్రస్తుత సీజన్లో తలపడిన మొత్తం 38 జట్లలో జమ్మూ-కశ్మీర్ కు కేవలం 67 సంవత్సరాల చరిత్ర మాత్రమే ఉంది. పటిష్టమైన క్రికెట్ పునాది, చరిత్ర ఏమాత్రం లేని జమ్మూ-కశ్మీర్ జట్టు గత దశాబ్దకాలంలో బలమైన మేటి దేశవాళీజట్లలో ఒకటిగా గుర్తింపు తెచ్చుకొంది. అయితే తన తొలివిజయం సాధించడానికి మాత్రం 1982 వరకూ వేచి చూడాల్సి వచ్చింది. తన 99వ మ్యాచ్‌లో కానీ తొలిగెలుపు రుచిచూడలేని జమ్మూ-కశ్మీర్ జట్టు 346వ మ్యాచ్‌లో విజేతగా నిలువ గలిగింది. కశ్మీర్ జట్టు 1960 నుంచి 2026 వరకూ ఆడిన 346 మ్యాచ్‌ల్లో 47 విజయాల రికార్డుతో నిలిచింది.

2013-14, 2019-20, 2024-25 సీజన్లలో క్వార్టర్ ఫైనల్స్ వరకూ వచ్చిన కశ్మీర్ జట్టు ప్రస్తుత 2025-26 సీజన్లో విశ్వరూపమే ప్రదర్శించింది. గ్రూపులీగ్ దశ నుంచి నాకౌట్ వరకూ మొత్తం 10 మ్యాచ్ లు ఆడిన కశ్మీర్ జట్టు శ్రీనగర్ వేదికగా ముంబైతో జరిగిన మ్యాచ్ లో మాత్రమే పరాజయం చవిచూసింది. మిగిలిన తొమ్మిది మ్యాచ్‌ల్లోనూ అజేయంగా నిలవడం ద్వారా టైటిల్ విజేతగా నిలిచింది. రంజీ ట్రోఫీ చరిత్రలో విజేతగా నిలిచిన 10వ జట్టుగా జమ్మూ-కశ్మీర్ రికార్డుల్లో చేరింది.

జమ్మూ-కశ్మీర్ విజేతగా నిలవడంలో ప్రధాన పాత్ర వహించిన ఓపెనర్ శుభం పుందిర్‌కు మ్యాన్ ఆఫ్ ది ఫైనల్స్, మొత్తం సీజన్లో 60 వికెట్లు పడగొట్టిన అకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ పురస్కారాలు దక్కాయి. విజేతగా నిలిచిన జమ్మూ-కశ్మీర్ జట్టుకు ట్రోఫీతో పాటు 5 కోట్ల రూపాయలను నజరానాగా బీసీసీఐ బహుకరించింది.

జమ్మూ-కశ్మీర్‌లో సంబరాలు

జమ్మూ-కశ్మీర్ జట్టు తొలిసారిగా రంజీట్రోఫీ విజేతగా నిలవడంతో శ్రీనగర్, జమ్ము, కార్గిల్, అక్నూర్, పూంచ్, కతువా, బారాముల్లా పట్టణాలలో అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు. జమ్మూ-కశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా తమజట్టు విజయాన్ని కనులారా చూడటం కోసం శ్రీనగర్ నుంచి హుబ్లీకి ప్రత్యేకంగా తరలిరావడం విశేషం.

తమ జట్టును రంజీట్రోఫీ విజేతగా నిలపడంతో కెప్టెన్ పరాస్ డోగ్రా, ప్రధాన శిక్షకుడు అజయ్ శర్మ, బౌలింగ్ శిక్షకుడు సునీల్ కుమార్ తమ జన్మ ధన్య మయ్యిందంటూ మురిసిపోతున్నారు.

మరోవైపు.. ఈ విజయం తమ విజయాలకు ఆరంభం మాత్రమేనని.. రానున్న కాలంలోనూ ఇదేజోరు కొనసాగిస్తామని, తమ రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రికెటర్లకు ఏమాత్రం లోటు లేదంటూ జమ్మూ-కశ్మీర్ క్రికెట్ సంఘం ధీమాగా చెబుతోంది.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ధర్మ రక్షకుడికి ఘన సన్మానం

పుణె : తెలంగాణ రాష్ట్ర బంజారా పరియోజన ప్రముఖ్ రామావత్ నర్యా నాయక్‌కు అపూర్వ సత్కారం లభించింది. మహారాష్ట్రలోని " స్వాతంత్ర వీర సావర్కర్ మండల్" (పుణె) వారు ప్రతి సంవత్సరం హిందూ ధర్మ పరిరక్షణ కోసం విశేషంగా కృషిచేసిన వారిని ఎంపిక చేసి జాతీయ స్థాయిలో ఒకరిని, రాష్ట్ర స్థాయిలో ఒకరిని సన్మానించి ప్రోత్సాహిస్తుంటారు. ఈ సంవత్సరం తెలంగాణ నుండి నర్యానాయక్‌ని ఎంపిక చేయడం విశేషం. నర్యానాయక్ నల్గొండ జిల్లా, పెద్దఊర మండలం, బాసనబాయి తాండా వాస్తవ్యులు. వారు 13సంవత్సరాలనుండి ధర్మజాగరణ విభాగంలో పనిచేస్తూ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో వందలాది తాండాలలో బంజారాలు మతం మారకుండా తమ బంజారా సంస్కృతిని కాపాడుకుంటూ అన్య మతస్తుల దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంలో విజయం సాధిస్తున్న నర్యానాయక్‌ను ఫిబ్రవరి 26న పూనాలో **'వీరసావర్కర్ మండల్'** ఘనంగా సన్మానించి లక్ష రూపాయల నగదు బహూకరించారు. ఈ కార్యక్రమంలో 1000 మంది పూనా నగరంలోని ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ నుండి ప్రభురాజ్, విశ్వనాథ్, నాగిళ్ల రమేష్ హాజరైనారు.

భాగ్యనగర్ : గోల్కొండ భాగ్‌లో మార్చి1న జరిగిన ప్రతిష్టిత వ్యక్తుల సమావేశంలో అఖిల భారతీయ ప్రచారప్రముఖ్ సునీల్ అంబేకర్ మార్గదర్శనం చేశారు. ఇందులో విభాగ్ సహసంఘచాలక్ డా. వేదప్రకాశ్, భాగ్ సంఘచాలక్ శ్రీకాంత్‌లతో పాటు 245 మంది ప్రముఖులు పాల్గొన్నారు.

కామారెడ్డి : శ్రీ సరస్వతీ విద్యామందిర్ (కామారెడ్డి)లో ఫిబ్రవరి 24న ప్రతిష్టిచ వ్యక్తుల సమావేశం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ ప్రసంగించారు. ఇందులో 200 మంది ప్రముఖులు పాల్గొన్నారు.

నంద్యాల : పట్టణంలో నిర్మించిన ఆర్ఎస్ఎస్ నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం ఫిబ్రవరి 26న జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ విభాగ్ సంఘ్‌చాలక్ నీలకంఠేశ్వరయ్య ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ విజయ ఆదిత్య, జిల్లా సంఘచాలక్ చిలుకూరి శ్రీనివాస్, విద్యాభారతి క్షేత్ర కార్యకారిణి సదస్యులు డా.జి. రామకృష్ణారెడ్డి, ప్రముఖ బిల్డర్, కార్యాలయ నిర్మాత పబ్బతి వేణుగోపాల్, స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు: గోపరాజు వెంకటసుబ్బారావు రచించిన 'ఆర్ఎస్ఎస్ నిర్మాత నవ దధీచి–మన డాక్టర్‌జీ' (గద్య నాటకం) పుస్తక ఆవిష్కరణ మార్చి 1న గుంటూరులో జరిగింది. కార్యక్రమంలో చార్టర్డ్‌అకౌంటెంట్ కె.వి.బ్రహ్మం,జూపూడి హైమవతి, విభాగ్ సంఘచాలక్ వి.రఘురామ్‌రెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ రాకాసుధాకర్ పాల్గొన్నారు.

నారాయణపేట: ఫిబ్రవరి 23న నారాయణపేటలో జరిగిన ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ మల్లికార్జున్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా సంఘచాలక్ వసంతం వెంకటేష్, ఖండ, నగర సంఘచాలక్‌లతోపాటు 366మంది పాల్గొన్నారు.

భాగ్యనగర్ : దిల్‌సుఖ్‌నగర్ భాగ్‌లో ఫిబ్రవరి 22న జరిగిన ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశంలో ఆర్.ఎస్.ఎస్ దక్షిణమధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యవాహ రఘునాథ్ తదితరులతో సహ 224 మంది పాల్గొన్నారు.

నక్క అత్యాశ!

కథ

అనగనగా ఒక దట్టమైన అడవి. ఆ అడవిలో రెండు నక్కలు ఉండేవి. బయటికి అవి ఎంతో ప్రాణస్నేహితుల్లా కలిసి తిరిగేవి కానీ, లోలోపల మాత్రం ఒకదానికి ఒకటి పడదు. నక్కలంటేనే మోసానికి, జిత్తులమారితనానికి మారుపేరు కదా! ఒకరి కంటే ఒకరు ఎక్కువ ఆహారం తినాలనే స్వార్థం వాటి మనసుల్లో ఎప్పుడూ మెదులుతూ ఉండేది.

ఒకరోజు ఆ రెండు నక్కలు వేటకు వెళ్లాయి. అడవి అంతా గాలించాయి. చెట్లు, పుట్టలు, గుట్టలు ఎక్కడా వదలకుండా తిరిగాయి. కానీ, దురదృష్టవశాత్తు వాటికి ఒక్క చిన్న జంతువు కూడా దొరకలేదు. ఆకలి దప్పులతో అలసిపోయిన ఆ నక్కలు, ఇక తమ వల్ల కాదని ఒక పెద్ద మర్రిచెట్టు నీడన చేరాయి. నీరసంతో కళ్లు మూసుకుని కునుకు తీయసాగాయి.

అంతలో.. పైనుంచి ఏదో కింద పడిన చప్పుడు! ఒక నక్క ఉలిక్కిపడి లేచింది. పక్కనే ఉన్న తన స్నేహితురాలు నిద్రలో ఉందని గమనించి, చప్పుడు వచ్చిన వైపు నెమ్మదిగా పాకింది. అక్కడ ఒక పక్షి తింటూ వదిలేసిన ఎముక ముక్క పడి ఉంది. ఆ ఎముక చుట్టూ అతుక్కుని ఉన్న మాంసాన్ని చూడగానే, ఆకలితో ఉన్న నక్కకు ప్రాణం లేచి వచ్చినట్లయింది. అది ఆ ముక్కను ఆత్రంగా నోట పట్టుకుంది. సరిగ్గా అదే సమయంలో, రెండో నక్క కూడా నిద్రలేచి అటువైపే పరుగెత్తుకుంటూ రావడం చూసింది. "అయ్యో! నా స్నేహితురాలు వస్తే ఈ ముక్కను పంచుకోవాల్సి వస్తుంది.. లేదా తనే మొత్తం తినేస్తుందేమో!" అన్న భయం, అత్యాశ ఆ నక్కను ఆవహించాయి.

రెండో నక్క తన దగ్గరకు చేరేలోపే, ఆ ఎముక ముక్కను నమలకుండానే గబుక్కున మింగేసింది. కానీ, అది మామూలు మాంసం ముక్క కాదు.. గట్టిగా ఉన్న ఎముక! అది కాస్తా గొంతులో అడ్డం పడింది. అటు లోపలికి వెళ్లక, ఇటు బయటికి రాక నక్క ఊపిరాడక విలవిలలాడింది. గిజగిజ తన్నుకుంటూ రెండో నక్క కళ్ల ముందే ప్రాణాలు విడిచింది. ★

మంచిమాట

గతం గురించి ఆలోచించి
భవిష్యత్తును పాడుచేసుకోవడం
మూర్ఖుల లక్షణం

మెదడుకు మేత

జానెడు ఇంట్లో,
మూరెడు కర్ర.
ఏమిటది?

ర్ధాన్ : ఊజ

పద్యం

ఎడ్డెమనుష్యుఁడేమెఱఁగు నెన్ని దినంబులు గూడి యుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తన లెల్లఁ బ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకరీతి రుచిపాకము నాలుక గాకెఱుంగనే?
తెడ్డది కూరలోఁగలయ ద్రిమ్మరుచుండిననైన భాస్కరా!

భావం : భాస్కరా! మూర్ఖుడు గుణవంతునితో ఎంత కాలం కలసి తిరుగుతున్నప్పటికీ ఆతని సద్గుణాలతో కూడిన నడవడిని గుర్తించలేడు. గరిటె కూరలో ఎంత సేపు తిరిగినా దాని రుచిని గుర్తించలేదు.

శ్లోకం

దుర్జనః ఖలు న సాధుతా ముపైతి బహుప్రకారైః పరిషేవ్యమాణః
అమూలసిక్తః పయసా ఘృతేన న నింబవృక్షో మధురత్వ మేతి!!

భావం : దుర్జనుడు ఎన్ని విధాలుగా మెప్పు పొందుతున్నప్పటికీ సాధువు అవుతాడని అనుకోలేం. నిమ్మచెట్టును పాలు, నెయ్యితో పెంచినా మధుర ఫలాలను ఇవ్వదు కదా!

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

కొండపల్లి	పూతరేకులు
ఆత్రేయపురం	కాజా
కాకినాడ	బొమ్మలు
బందర్	కొయ్యబొమ్మలు
నిర్మల్	లడ్డూ

ర్ధాన్ : ఊజ్ఞాఖ్ఖ-ఖ్ఖ్ఘ ; ఘ్ఘ-ఖ్ఖ్ఘ
ఖ్ఘ-ఖ్ఘ్ఘ్ఘ ; ఊఖ-ఖ్ఘ్ఘ్ఘ ; ఊఖ్ఘ్ఘ-ఖ్ఘ్ఘ్ఘ
ఊజ్ఞాఖ్ఖ-ఖ్ఘ్ఘ్ఘ్ఘ : ర్ధాన్

శాస్త్రవేత్తలు

నరీందర్ సింగ్ కపానీ

ప్రముఖ భారతీయ-అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త. ఫైబర్ ఆప్టిక్స్ రంగానికి పితామహుడిగా ప్రసిద్ధి చెందారు. 1926 అక్టోబర్ 31న పంజాబ్‌లోని మోగాలో జన్మించారు. గాజు దారాల ద్వారా కాంతిని ప్రసారం చేయవచ్చని నిరూపించి, 1950లలో ఫైబర్ ఆప్టిక్స్ ఆవిష్కరణకు బాటలు వేశారు. ఇంటర్నెట్, వైద్య రంగంలో ఎండోస్కోపీ, కమ్యూనికేషన్ టెక్నాలజీకి ఈయన చేసిన పరిశోధనలే పునాది. సైన్స్, ఇంజనీరింగ్ రంగంలో విశేష కృషికి గాను నరీందర్ సింగ్ కపానీకి భారత ప్రభుత్వం (2021) పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

జనరల్ నాలెడ్జ్

1. ఏ పండును నీళ్లలో వేస్తే మునిగిపోకుండా తేలుతుంది?
2. చదరంగం ఆటను ఏ దేశంలో కనిపెట్టారు?
3. మానవ శరీరంలో అత్యంత బలమైన కండరం ఏది?

సమాధానాలు : 1. ఆపిల్; 2. భారతదేశం; 3. దవడ కండరం

భక్తాగ్రేసరులు

సిద్ధేంద్ర యోగి

ప్రపంచ ప్రఖ్యాత కూచిపూడి నృత్యానికి మూలపురుషుడు సిద్ధేంద్ర యోగి. ఆయన అసలు పేరు సిద్ధప్ప. నారాయణతీర్థుల శిష్యుడు. యక్షగానానికి మెరుగులుదిద్ది భరతుడి నాట్యశాస్త్ర రీతులను కూచిపూడి నృత్యంలో ప్రవేశపెట్టారు. శాస్త్రీయ నృత్యరీతులను జానపద కళానృత్యాలతో మేళవించారు. వివాహమైన కొన్నాళ్లకే ఆయన సన్యసించారు. అందుకు అనేక కారణాలతో కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఒక కథనం ప్రకారం, ఉడిపిలో సంగీత, నృత్యాలలో నైపుణ్యం సాధించి స్వగ్రామం కూచిపూడి బయలుదేరారు. దారిలో శ్రీకాకుళం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానదిని దాటే క్రమంలో ప్రాణాపాయస్థితిలో శ్రీకృష్ణుడిని స్మరిస్తూ, ఆపద్ధర్మంగా సన్యసించారు. సురక్షితంగా ఒడ్డుకు చేరారు. దేవదేవుడే తనను కాపాడాడనే నమ్మకంతో శ్రీకృష్ణ సత్యభామ రుక్మిణీలు ప్రధాన పాత్రలుగా 'భామాకలాపం' రాశారు. గ్రామంలోని పురుషులతోనే ఆ స్త్రీ పాత్రలు ధరింప చేశారు.

వారఫలాలు

09-15 మార్చి 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం సంతృప్తికరం. కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. విద్యార్థుల నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. వాహనాలు, గృహయోగాలు. స్థిరాస్తులు కొనుగోలు. ఉద్యోగస్తులకు ఒక సంతోషకరమైన సమాచారం అందుతుంది. రాజకీయవేత్తలు, కళాకారులకు నూతనోత్సాహం. క్రీడాకారులు, రచయితలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 12,13 తేదీల్లో వ్యయ ప్రయాసలు. బంధువులతో విభేదాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుంది. ఇంటి నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారస్తులు పెట్టుబడులు సమకూర్చుకోవడంలో విజయం సాధిస్తారు. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు కొంత తగ్గుతాయి. రాజకీయవేత్తలు, వైద్యుల సేవలు గుర్తింపు పొందుతాయి. రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 14,15 తేదీల్లో దూరప్రయాణాలు. అనారోగ్యం. మేధా దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.



మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహ,వాహనయోగాలు. ఆస్తుల కొనుగోలు యత్నాలు సానుకూలం. కొత్త వ్యక్తుల పరిచయం. వ్యాపారస్తులు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగాలు ఆశాజనకంగా ఉంటాయి. కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. క్రీడాకారులు, వైద్యులకు అన్నింటా విజయాలే. 9,10 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్వల్ప అనారోగ్య సూచనలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కొన్ని పాతబాకీలు సైతం అంది ఆర్థికంగా బలం పుంజుకుంటారు. చేపట్టిన కార్యక్రమాలు చకచకా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులు కొత్త సంస్థలు ప్రారంభిస్తారు. ఉద్యోగులకు ఈతిబాధలు తొలగుతాయి. కళాకారులకు కొంత ఉపశమనం లభిస్తుంది. రాజకీయవేత్తలు, క్రీడాకారుల కృషి ఫలించే సమయం. 10,11 తేదీల్లో దూరప్రయాణాలు. అనారోగ్యం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొత్త వ్యక్తుల పరిచయం ఉత్సాహా న్నిస్తుంది. చిన్ననాటి విషయాలు గుర్తుకు వస్తాయి. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు సుదీర్ఘ నిరీక్షణ ఫలిస్తుంది. క్రీడాకారులకు అవకాశాలు పెరుగుతాయి. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. ఆదిత్య హృదయం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆర్థిక వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. ఆలోచనలు కలిసిరావు. ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. కుటుంబ బాధ్యతలు మరింతగా పెరుగుతాయి. వ్యాపారస్తులకు లాభ నష్టాలు సమానంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు. పారిశ్రామిక వేత్తలకు నిరుత్సాహమే. రచయితలు, పరిశోధకులకు ఒత్తిడులు పెరుగుతాయి. 10,11 తేదీల్లో శుభ వార్తలు. ఆకస్మిక ధనలాభం. గణేశాష్టకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

నిరుద్యోగులకు ఉద్యోగలాభం. పరిస్థితులు అనుకూలిస్తాయి. దూర ప్రాంతాల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగస్తులు నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. కళాకారులు, వైద్యులకు సమస్యలు తీరతాయి. క్రీడాకారులు అనుకున్నది సాధిస్తారు 14,15 తేదీల్లో దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు. బాధ్యతలు పెరుగుతాయి. శ్రీ ఆంజనేయ దండకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. వ్యాపారస్తులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగస్తుల బాధ్యతలు కొంత తగ్గుతాయి. దైవ కార్యాలలో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు. కళాకారులు, రచయితలు మరింత అనుకూల పరిస్థితుల మధ్య గడుపుతారు. 9,10 తేదీల్లో స్నేహితులతో తగాదాలు. ప్రయాణాలు. శ్రీమహావిష్ణు షోడశ నామ స్తుతి మంచిది.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం కొంత నిరాశ కలిగించినా అవసరాలకు సొమ్ము లభిస్తుంది. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగులకు కొత్త పోస్టులు దక్కుతాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు కొంత అనుకూలత . కళాకారులు, పరిశోధకులకు శ్రమానంతరం ఫలితం కనిపిస్తుంది. 12,13 తేదీలలో వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. శ్రీసుబ్రహ్మణ్య ధ్యానం మంచిది.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

స్నేహితుల నుంచి అందిన సమాచారం ఊరట కలిగిస్తుంది. పరపతి పెరుగుతుంది.రావలసిన సొమ్ము అందుతుంది.వ్యాపారస్తులకు సంతోషకరమైన సమాచారం. ఉద్యోగులకు చికాకులు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. 14,15 తేదీల్లో ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. శివాష్టకం పఠించండి.



కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆస్తి వ్యవహారాలలో అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఒక ప్రకటన నిరుద్యోగులకు ఊరట కలిగిస్తుంది. కొన్ని వివాదాలు అత్యంత చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. వ్యాపారాలు ఉత్సాహవంతంగా సాగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారుల యత్నాలు సఫలం. రచయితల ఆశలు ఫలించే సమయం. 10,11 తేదీలలో అనారోగ్యం. బంధువులతో వివాదాలు. దూరప్రయాణాలు. శ్రీకృష్ణస్తుతి మంచిది.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

సమాజంలో పరపతి పెరుగుతుంది. అనుకున్నది సాధించే వరకూ విశ్రమించరు. బంధువులు మీపై మరింత ప్రేమాభిమానాలు చూపుతారు. వ్యాపారస్తులు అనుకున్న లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు పురోభివృద్ధి కనిపిస్తుంది. కళాకారులు, పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు. క్రీడాకారులకు శుభవార్తలు. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. దత్తస్తోత్రాలు పఠించండి.

పదరసం-554



ఆధారాలు

అడ్డం

1. పేటిక, శిల (3)
3. పక్షిరాజు, గరుత్మంతుడు (4)
7. ఇది వెళ్లి మద్దెలతో మొరపెట్టుకుందట (2)
9. గడపలో పొడుగాటి కర్ర (2)
10. ఇది లేని కూరకు రుచేమిటి? (2)
11. దీనికంటే వాసి మిన్నట, కుప్ప (2)
12. వడ్లచిలుక,అన్నీ తెలిసీ తెలియనట్లు నటించే...(4)
14. అలవాటు, ఆనవాయితీ (3)
17. జరిగిపోయినది (2)
18. ధనుర్ధారి, ధన్వి (4)
20. శీతం, శీతలత (2)
23. పుడమి, భూమి (4)
25. బాట, మార్గం (2)
26. నడుస్తున్న యుగం (2)
27. కరదీపిక, కాగడా (3)
28. మాట్లాడు, భాషించు (3)
30. ప్రపంచం.. అటు నుంచి (2)
32. పుష్పం... తారుమారు (2)
33. సూకరం (2)
34. విశ్రాంతి (3)
36. విభీషణుడి కూతురు (3)
37. ఆపద, వైపరీత్యం (3)

నిలువు

1. ఇంద్రజిత్ మాతృశ్రీ (4)
2. సింహం మెడమీది కేశసంపద (2)
4. ఆకాశం (3)
5. నగ, పతాకం, పాము.... (3)
6. ఒప్పు కానిది (2)
8. చంద్రుడు (2)
10. తగినది, ఆంగ్లంలో 'ఫ్రీ' (3)
11. రాజుకు బహువచనం (3)
13. బలరాముడి ఆయుధం (3)
15. బంధుత్వం (2)
16. ఇది తొక్కనేల, కాలు కడుగనేల? (3)
19. కాపలా, పహారా (3)
20. నాలుగవ తిథి తడబడింది (3)
21. గొప్పతనం, ఘనత (3)
22. దూత, ప్రతినిధి (4)
24. మనసులో... (3)
26. మిక్కిలి, అధికం (2)
29. సత్యవంతుడి సతి (3)
30. ఒక తృణధాన్యం (2)
31. కలంలో పోసే ద్రవం (2)
33. ఫలం, సస్యం (2)
34. వంగడం, బీజం (2)
35. అమాత్యుడు (2)

పదరసం - 553 సమాధానాలు



సి ని మా

కొత్త కథలనే కాదు కొత్త దర్శకులను ప్రోత్సహించడంలోనూ శ్రీవిష్ణు ముందుంటాడు. ఈ అత్యుత్సాహం కారణంగా ఒక్కోసారి ఎదురు దెబ్బలూ తగులుతుంటాయి. అప్పుడప్పుడూ అతని జడ్జిమెంట్ కరెక్ట్ అయ్యి విజయాలూ దక్కుతుంటాయి. అయితే జయాపజయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా వీలైనంత వరకూ వైవిధ్యభరితమైన కథలను ఎంచుకునే ముందుకు సాగుతున్నాడు శ్రీవిష్ణు. అలా అతని తాజా చిత్రం 'విష్ణు విన్యాసం' ఫిబ్రవరి 27న జనం ముందుకు రాగా, మరో సినిమా 'మృత్యుంజయ్' త్వరలో విడుదల కానుంది.

ఈ యేడాది ప్రారంభంలోనే శ్రీవిష్ణు 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో అతిథి పాత్ర చేసి మెప్పించాడు. ఓ చక్కని విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. అలా కొత్త సంవత్సరానికి శుభారంభం పలికిన శ్రీవిష్ణు నటించిన తాజా చిత్రమే ఈ 'విష్ణు విన్యాసం'. దీనికి కథ విషయానికి వస్తే... విష్ణు (శ్రీవిష్ణు)కు వాస్తు అంటే పిచ్చి. ఏ పని చేయాలన్నా వాస్తునే ఫాలో అవుతుంటాడు. దానికి తోడు న్యూమరాలజీనీ నమ్ముతుంటాడు. కాలేజీలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న అతని జీవితంలోకి ఊహించని విధంగా హెచ్.ఓ.డి. రూపంలో మనీషా (నయన్ సారిక) వస్తుంది. ఆమె తనకున్న విపరీతమైన అలవాట్లతో మొదటి రోజే విష్ణుకు షాక్ ఇస్తుంది. దానికి తోడు అతనంటే ఇష్టమనీ చెప్పేస్తుంది. తామిద్దరి జాతకాలు కలవడంతో ఆమెలోని లోటుపాట్లను పక్కన పెట్టి విష్ణు కూడా ఆమెను ప్రేమించడం మొదలు పెడతాడు. ఇక పెళ్లి చేసు కోవడమే తరువాయి అనుకుంటున్న సమయంలో ఆమెకు రెండు మంగళ సూత్రాల దోషం ఉందని తెలుస్తుంది. వాస్తును, జాతకాలను విపరీతంగా నమ్మే శ్రీవిష్ణు ఈ విషయాన్ని ఎలా డైజెస్ట్ చేసుకున్నాడు? ప్రేమించిన మనీషాను వివాహం చేసుకోవడానికి అతను ఏం చేశాడు? వాళ్ల పెళ్లి తర్వాత ఏం జరిగింది? అనేది మిగతా కథ.

వాస్తు, జాతకాల పిచ్చి ఉన్న హీరోల కథలు గతంలో చాలానే వచ్చాయి. అలాంటి పాత్రలనూ మనం చాలా సినిమాల్లో చూశాం. రవితేజ 'వెంకీ', ప్రియదర్శి 'సారంగపాణి జాతకం' ఈ తరహా సినిమాలే. అయితే 'విష్ణువిన్యాసం'లో హీరోయిన్ క్యారెక్టరైజేషన్ పరమ వరెస్ట్‌గా డైరెక్టర్ యదునాథ్ మారుతీరావు రాసుకున్నాడు. హీరోయిన్‌కు జాతక రీత్యా గండం ఉండటం వరకూ ఫర్వాలేదు. కానీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసే ఆమెకు సిగరెట్, మందు అలవాటు ఉన్నట్టుగా చూపించడానికి బలమైన కారణం కనిపించదు. ఇవాళ్టి యూత్‌ను ఆకట్టుకోవడానికి, ఆ పిచ్చి చేష్టలద్వారా ఫన్ క్రియేట్ చేయడానికి ఆమె పాత్రను వాడుకున్నట్టు అనిపిస్తుంది.

నిజానికి ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర మీద ప్రేక్షకుడికి సానుభూతి కలగాలి. ఎందుకంటే... ఆమె జాతకం కారణంగా పెళ్లి చేసుకున్న వ్యక్తి ఆరు నెలల్లో మరణిస్తాడు. దాంతో ఎవరూ ఆమెను పెళ్లి చేసుకోవడానికి ముందకు రారు. హీరో అందుకు సమ్మతించి వస్తాడు. అలాంటి నష్ట జాతకురాలి పట్ల ప్రేక్షకులలో సానుభూతి కలిగించాల్సిన దర్శకుడు ఆమె పట్ల ఏహ్య భావం కలిగేలా ఆ పాత్రను మలిచాడు. ఈ సినిమాలోని అతి పెద్ద మైనస్ పాయింట్ ఇదే.

హీరోను కూడా వాస్తు పిచ్చివాడిగా చూపించారు. అది సరిపోదన్నట్టు న్యూమరాలజీ పిచ్చి ఉన్నట్టూ చూపించారు. తనలోని ఈ బలహీన తను అడ్డం పెట్టుకుని ఒకడు తనను మోసం చేస్తున్నారని తెలిసినా... హీరోలో మార్పు వచ్చిన ట్టుగా చూపించ లేదు. కథ, కథనం మాత్రమే కాదు... పాత్రల తీరుతెన్నులు సైతం ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టేవే. దీనికి తోడు క్లయిమాక్స్ లో ఊహకందని ట్విస్ట్ ఒకటి పెట్టారు. అదేమో పాత చింతకాయ పచ్చడిలాంటిది. అయితే... వీటన్నింటికీ కారణం ఈ సినిమా సగం షూటింగ్ పూర్తి కాగానే లీక్ అయ్యిందని, దాంతో ఏం చేయాలో పాలుపోక హడావుడిగా మిలిగిన షూటింగ్‌ను పూర్తి చేసి, మూవీని విడుదల చేశామని ఫిబ్రవరి 28న జరిగిన ప్రెస్ మీట్ లో నిర్మాత సుమంత్ నాయుడు ఆవేదన వెలిబుచ్చారు. థియేటర్ కు వచ్చిన ప్రేక్షకుడు సినిమా ఎలా ఉందని చూస్తాడు తప్పితే... నిర్మాత కష్టాలు, దర్శకుడి బాధలు అతనికి అనవసరం.

ఇక నటీనటుల విషయానికి వస్తే.. శ్రీవిష్ణు ఎప్పటిలానే తనదైన మార్క్ డైలాగ్ మాడ్యులేషన్‌తో మెప్పించే ప్రయత్నం చేశాడు. 'క', 'ఆయ్' చిత్రాలతో చక్కని విజయాలను అందుకున్న నయన సారిక ఇందులో కాస్తంత భిన్నమైన పాత్ర చేసింది. విచిత్రపోకడలు పోయే ఈ పాత్రను ఆమె బాగానే చేసింది. ఇక ఇతర ప్రధాన పాత్రలను సత్య, శ్రీనివాసరెడ్డి, గోపరాజు రమణ, ప్రమోదిని, బ్రహ్మాజీ, ప్రవీణ్, సత్యం రాజేశ్, మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, వడ్లమాని శ్రీనివాస్ తదితరులు పోషించారు. తెర మీద తారలు చాలామంది కనిపించినా.. వాళ్లను దర్శకుడు పెద్దంతగా ఉపయోగించుకోలేదు. దానికి ప్రధాన కారణం... కథ లేకపోవడం. గాలిని పోగేసి... ఏదేదో తీసేయడం. నిర్మాత, దర్శకులు సుమంత్ నాయుడు, యదునాథ్ మారుతీ ఏం అనుకుని, ఏంతీశారో వారికే తెలియాలి. పాటలూ చెప్పుకోదగ్గవిగా లేవు. నేపథ్య సంగీతం కొంతలో కొంత బెటర్. సినిమా ఫస్ట్ హాఫ్ కాస్తంత ఫర్వాలేదనిపించినా, సెకండ్ హాఫ్ లో మాత్రం అక్కడక్కడే తిరిగి చికాకు పుట్టిస్తుంది. ఇలాంటి కథను నమ్ముకుని శ్రీవిష్ణు లాంటి నటుడు ఎన్ని విన్యాసాలు చేసినా ఉపయోగం ఉండదు.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.80/-



వెల : ₹.135/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.135/-

వెల : ₹.800/900 : 999/1200



వెల : ₹.250/-

వెల : ₹.150/-

వెల : ₹.99/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 21